పిమ్మట గొట్టిపాటి బ్రహ్మయ్యగారిపై తేబడిన కేసునందు సాక్ష్యము తీసికొనబడెను. నిందితుడు, మంత్రిప్రాలెం, చిన్నముత్తేవి, మొవ్వ గూడూడు గ్రామములకు 11-వ తేదివెళ్లి సభలు జరిపి ప్రజలు కాంగ్రెసు సభ్యులుగ చేరవలయుననియు వాలంటీరులుగ చేరి పికెటింగు జరుపవలయుననియు ప్రోత్సహించిరని పోలీసు ఉద్యోగి సయ్యదుమీరా, మొవ్వ గ్రామమునకిపు మండల సుబ్బయ్యగారు సాక్ష్యమిచ్చిరి

కొల్లిపర సూరయ్యగారిపై తేబడిన కేసునందు చల్లపల్లి పోలీసు సబుఇన్సెక్టరు సూర్యప్రకాశరావుగారు సాక్ష్యమిచ్చిరి 18 వ నిందితుడు మొవ్వ ఘంటసాలవారు [illegible] గ్రామములందు సభలు జరిపి విదేశవస్త్ర దుకాణములయెదుట, కల్లుకాణములయెదుట పికెటింగు జరుపవలయునని ప్రజలను ప్రోత్సహించిరనియు ఈవిధమున జరుపబడిన ప్రతిసభకు తాను వెళ్లి ఆ సమావేశము అక్రమసంఘమని ప్రకటించి సంఘమును చెదరగొట్టివట్లుగను వీరు సాక్ష్యమిచ్చిరి.

(స్వకీయవిలేఖరి తంతివార్త)

శిక్షలు

మచిలీపట్టణము, జనవరి 15 :—

గొట్టిపాటి బ్రహ్మయ్యగారు 1 సం॥ కఠినశిక్షయు, 1000 రూపాయిలు జుల్మానాయున్నూ, ఆ జుల్మానా చెల్లించనియెడల ఇంకా 4 మాసములు కఠినశిక్షయున్నూ విధించిరి కొల్లిపర సూరయ్యగారుకూడా పై విధముగానే శిక్ష, జుల్మానా విధించిరి. కొడాలి ఆంజనేయులుగార్కి 2 సం॥ కఠినశిక్షయు, 500 రూపాయిలు జరిమానాయున్నూ, ఆ డబ్బు చెల్లించనియెడల 3 మాసములు కఠినశిక్షయు సబ్ డివిజనల్ మేజిస్ట్రీటుగారు విధించిరి. అందరిని (పి) క్లాసులో వేసిరి.

పామిరెడ్డి వెంకటసుబ్బారావుగారి కేసు సోమవారంనాటికి వాయిదా వేయబడినది.(స్వ వి)

నరసాపురం: శిక్షలు

నరసాపురం, జనవరి 13—

జామినుసెక్షనుక్రింద అరెస్టుచేయబడిన పోలూరు, పేరరాజు, తోటూరు వెంకట నరసింహరాజు, పై వెంకట్రామయ్య, మట్టపల్లి శేషయ్యగార్ల కేసు విచారణ జాయింటు మాజిస్ట్రీటు కోర్టులో నిన్నటి దినము జరిగినది నిందితులకు ఒక్కొక్కరికి ఒక సంవత్సరము విడిశిక్షను విధింపబడెను. మట్టపల్లి శేషయ్యగారు తన్ను పోలీసువారు లాఠీలతో కొట్టిరని మాజిస్ట్రీటుకు కంప్లెయింటు చేసికొనెను పోలీసువారి ప్రవర్తనమై నిందితుడు ప్రత్యేకముగ కంప్లెయింటును గాఖుం చేసికొనవచ్చునని మాజిస్ట్రీటుగారు చెప్పిరి

నరసాపురం తాలూకా డిప్టీటరు భూపతిరాజు లక్ష్మీనరసరాజుగారికి క్రిమినలు లా సవరణ చట్టముక్రింద 6 నెలలు విడిశిక్షను విధింపబడెను. నగరపురాయి నగరపు డిప్టీటరు తోలేటి సీతారామరాజుగారు, పాలకొల్లు [illegible] రావు, వి. రామచంద్రరావుగార్లకు 100-వ సెక్షను (జామినుసెక్షను) క్రింద అరెస్టు చేయబడి విచారణకై ఏలూరు పంపిరి నిలిపబడిరి

(స్వకీయ విలేఖరి తంతివార్త)

భీమవరం

దంతలూరి నారాయణరాజుగారికి సంవత్సరం శిక్ష

భీమవరం, జనవరి 16:—

క్రిమినలు లాసవరణచట్టము 17, 113 సెక్షనులక్రింద దంతులూరి నారాయణరాజుగారికి 1 సంవత్సరము శిక్షవిధింపబడినది వేండ్రవాస్తవ్యులగు భూపతిరాజు సుబ్బరాజుగారు భీమవరం తాలూకా డిప్టీటరుగ నియమింపబడిరి.(తంతివార్త)

పోలవరం

పోలవరం, జనవరి 16:—

పోలవరమునందలి స్వరాజ్యాశ్రమమునకు ఆశ్రమస్థాపకులగు మువ్వురు ఇతరులచే ఎన్నుకోబడిన మువ్వురు ధర్మకర్తలుగ నున్నారు ఈ ఆశ్రమమునకు సంబంధించిన చరస్థిరాస్తులు ప్రజలకు సంబంధించిన ఆస్తులనియు వ్యక్తులకుగాని సంఘములకుగాని ఈ ఆస్తితో ఎట్టిసంబంధములేదని ఆశ్రమస్థాపకులగు చేబియ్యం సోమయ్య, చేబియ్యం సోదమ్మ, పి. కోదండరామయ్యగార్లు ప్రకటించుచున్నారు.

గోదావరి ఏజన్సి జిల్లా కాంగ్రెసుసంఘము రద్దుచేయబడినది. (తంతివార్త)

ఏలూరులో అరెస్టులు శిక్షలు

(స్వకీయవిలేఖరి)

ఏలూరు, జనవరి 14:—

నిన్నసాయంత్రమునకు పోతునూరులో శ్రీయుతులు కొమ్మారెడ్డి ఆంజనేయులు, కొమ్మారెడ్డి పట్టాభి నారాయణమూర్తిగార్లను ఇరువురిని అరెస్టుగావించి యిచ్చటకు తీసికొనివచ్చిరి వీరిరువురును పన్నుల నిరాకరణమును రయితులకు ప్రబోధించుచున్నారు. గావున క్రిమినలు ప్రొసీజరుకోడ్ 107 సెక్షనుక్రింద ఏలజామీనొసగకూడదు. అను ఉత్తరువులు అందచేయబడి కేసువిచారణకై యిచ్చటికి తీసికొనిరాబడిరి డిప్యూటీకలెక్టరుగారు వీరి కేసులను విచారించిరి. ఇరువురును విచారణయందు పాల్గొనలేదు. మేజిస్ట్రీటుగారు ముద్దాయిలకు ఒక్కొక్కరికి ఆరేసినెలలువిడిశైదు విధించుచు తీర్పుచెప్పిరి. వీరిరువురిని రాజమండ్రి జైలునకు నిన్నసాయంత్రము పంపివేసిరి.

శ్రీయుత మాజేటి రామచంద్రరావుగారికి శిక్ష

నిన్న సాయంత్రము మాజేటి రామచంద్రరావుగారి పై ఇండియను పీనలుకోడ్ 143, 188 సెక్షనుక్రింద పోలీసువారిచే ఏలూరు సబుమేజిస్ట్రీటు దామెర్ల సూర్యనారాయణమూర్తిగారి యెదుట కేసుచేయబడెను మాజేటి రామచంద్రరావుగారు యిచ్చట పలుకుబడిగలవారు, గొప్పవర్తకులు బ్యాంకర్లు అయియున్నారు. వీరు ఈనెల 5 తేదీని గాంధి మహాత్ముడు మున్నగు దేశనాయకుల అరెస్టుల విషయమై అసమ్మతినిదెల్పుటకుగాను బజారునందు మరికొందరితో గూడి అక్రమసంఘముగాచేరి రుకాణములూడిపేసి హరతాళమును గావించవలెనని ప్రబోధించిరన్ని కేసుపెట్టబడెను. యూసఫ్ [illegible] ఏలూరు [illegible] విచారింపబడి రామచంద్రరావుగారు క్రాసుపరీక్ష చేయలేదు. డిఫెన్సు పెట్టుటకు అంగీకరింపలేదు కాని స్టేటుమెంటును మాత్రము చెప్పగా మేజిస్ట్రీటుగారు రికార్డుచేసిరి.

మేజిస్ట్రీటుగారు తీర్పుచెప్పుచు మొదటి సెక్షనుక్రింద ఆరునెలలు కఠినశిక్షయు రూ 200 లు జరిమానా చెల్లించనియెడ ఆరుమాసములు కఠినశిక్షయు, రెండవ సెక్షనుక్రింద ఒకనెల విడిశైదు అనగా మొత్తము ఎనిమిదిన్నర మాసముల శిక్ష విధించిరి. కోర్టునకు చాలమంది ప్రముఖులు హాజరైరి. తీర్పు చెప్పునప్పటికి రాత్రి 7 గంటలయ్యెను. రామచంద్రరావుగారిని నిన్నరాత్రి రైలులో రాజమండ్రికి పంపిరి వీరి సోదరులగు నారాయణరావుగారి రిదివరకే జైలునకు పంపబడిరి.

ఏలూరు పట్టణకాంగ్రెసుసంఘము

ఏలూరు పట్టణకాంగ్రెసు సంఘము రద్దుపరుపబడినది.

పాలకొండ

(స్వకీయవిలేఖరి)

అరెస్టు

పాలకొండ, జనవరి 13 —

10-1 32 తేది ఉదయం 8 గంటల సమయంచి శ్రీయుత కాళ్లకూరి కృష్ణమూర్తి పంతులుగారు విదేశ వస్త్రాలయముల వద్ద పికెటింగు ఆరంభించినారు. ఆ దినమునే గ్రామములో దండోరా మూలముగా యీ బసుపడ మాదిరి బూటింపు చేయించినారు. బట్టల దుకాణమువద్ద పికెటింగు చేయుచూడగు 5 గురు కూసి గుంపుగా చేరుచూడగు గొన్ని మెంటువారికి విరుద్ధముగా మాట్లాడుకొనుచూడగు అలా రెండవరైన చేసిన లాఠీలతో కొట్టవలెనని ఈ నాలుగు దినములనుంచి శ్రీ కృష్ణమూర్తి పంతులుగారు పికెటింగు చేయించుచుండగా యీ దినం 4 గంటలకు పోలీసువారు లాఠీలతోను తుపాకులతోను వచ్చి శ్రీ కృష్ణమూర్తి పంతులుగారిని అరెస్టుచేసి పోలీసు స్టేషనుకు తీసికొనివెళ్లినారు.

ధరలు

ధాన్యపు బస్తా రు [illegible] అమ్ముకమ్మటి [illegible] ప్రజలు [illegible] చెప్పి [illegible] ప్రభుత్వము [illegible] 75 సంవత్సరి [illegible]

నెల్లూరు

కాంగ్రెస్ భవనము సోదా

30 మంది ప్రముఖులకు క్రిమినల్ లా అమెండుమెంటు ఆక్టుక్రింద నోటీసులు

నెల్లూరు, జనవరి 15.—

పోలీసు ఇన్‌స్పెక్టరగు మునిలాలాగారి నాయకత్వమున కొందరు పోలీసులు కాంగ్రెస్ భవనమును సోదాచేసిరి. కాంగ్రెస్‌వారికి యే విధముగాను యిబ్బందులు సహాయము చేయరాదనియు, తమ యిండ్లను కాంగ్రెస్‌వారికి అద్దెకు యివ్వరాదనియు, యిచ్చినచో కేసు పెట్టబడు ననియు యింటి యజమానికి తెలుపబడెను. పోలీసువారి కోరిక ననుసరించి స్వదేశీ స్టోర్సు మీది త్రివర్ణ జాతీయ పతాకము తీసివేయబడెను.

30 మందికి నోటీసులు

నెల్లూరుజిల్లా మేజిస్ట్రీటు ఈక్రింది ఉత్తరువు 30 మందికి జారీచేయించెను:—

నెల్లూరుజిల్లా కాంగ్రెస్ సంఘమని తెలియబడు సంఘపక్షమున శాసనోల్లంఘనమును నడుపుటకు 'నియంత' అధికారము వహించియున్నాడు. గనుకను, కాంగ్రెస్ సంఘమును, నియంతయు అక్రమాధికారులని శాసింపబడినది గనుకను, 'సత్యాగ్రహులు, 'వాలంటీర్లు' అని పిలువబడువారు కూడ అక్రమసంఘమని శాసింపబడినది గనుకను, నీవు ఈఅక్రమసంఘములతో సంబంధము కలిగియున్నారని తెలియుటచ్చ, యీసంఘముల ఆశయములకు తోడ్పడరాదనియు, అట్లు తోడ్పడినచో అరెస్టు, శిక్ష మీకు సంప్రాప్తమగు ననియు, నెల్లూరుజిల్లా మేజిస్ట్రీటగు నేను తెలుపుచున్నాను. (ఒ వి)

పిఠాపురము

(స్వకీయవిలేఖరి)

ఇండ్ల సోదాలు

జనవరి 13:—

నేటి ఉదయము 8 గంటలకు స్థానిక పోలీసు స్కౌట్లు, సబు ఇన్సెక్టరులు 10 మంది కాన్సెబిల్సుతో వచ్చి శ్రీయుతులు కొత్త కామరాజు, పెదసూర్యనారాయణ, చినసూర్యనారాయణగారల యిండ్లను సోదాచూచిరి. గౌతమీపత్రికా గ్రహ ఆశ్రమంవారి ఖద్దరుడిపోను సాకల్యముగా సోదాచూచిరి. భగవత్సింగు, దత్తు, సుకదేవు, అల్లూరి సీతారామరాజుగారల పటములను, జాతీయపతాకమును ఖాదీపత్రిక ప్రతులను తీసుకువెళ్లిరి. కొత్త నూకరాజు అంగు సన్నవారి స్వదేశీబట్టలకొట్టుకూడా సోదాచూచి ఉత్తరమలబారుజిల్లా పాపినిసెట్రీలోనున్న నేత కర్మాగారాధికారులకు మెస్సర్స్ సి. ఏనన్ అంగు సన్నవారికి కేరళరాష్ట్రీయ కాంగ్రెసుకమిటీవారిచ్చిన సర్టిఫికెట్టు (చక్రముకట్టించినది) పట్టుకువెళ్లిరి.

అమలాపురం

అమలాపురం, జనవరి 14:—

రవణం మల్లయ్య, చాగంటి అచ్యుతలింగము డాక్టరు మల్లపరాజుగార్ల ఇండ్లు అమలాపురంలోను కళా వేంకటరావుగారిల్లు ముక్కామలలోను, శ్రీ నడింపల్లి సుబ్బరాజుగారిల్లు కోడూరు పాడులోను, నడింపల్లి సీతారామరాజుగారిల్లు పన్నెచింతలపూడిలోను 13-1-32 తేదిని పోలీసువారిచే సోదా చేయబడెను.

వేంకటరావు, అచ్యుతలింగము, మల్లపరాజు నడింపల్లి బంగారు రాజుగారిండ్లపై పతాకములను పోలీసువారు పీకుకొని పోయినారు.

చాగంటి అచ్యుతలింగము

భారతకన్యావిద్యాలయము

విరాళము

మండపముపోడు 1 నెంబరు, మద్రాసు

జనవరి 16:—

మరాగా శ్రీ కిషన్‌చంద్ చెల్లారామ్‌గారు గత డిసెంబరు 30 తేది విద్యాలయమునకు 100 రూప్యముల విరాళ మీసంగుటయేగాక నెలకు 15 రూప్యములు, 500 రూప్యములు మూలధనము నకుగాను ఏర్పాటుచేసి తమధూతచయను విశదీకరించుచూనిని వారి ఔదార్యమునకు సంతోషించుచూ, కన్యావిద్యాలయ సంఘపక్షమున అభివందనము లొనర్చుచున్నాను.

కన్యావిద్యాలయమునకు ఇదివరలో నెలకు ఏబది రూపాయిలబాదుగ ఘట్టుకొనుచున్న (2) పి పెరుమాళ్ళ పిల్లగారు ఇటుపై కన్యావిద్యాలయము నకు స్వంతభవనము ఏర్పడువరకు 50 రూపాయలు అద్దె నివ్వ నవసరములేదని కరణామయులై నాదాదాపరిరక్షించి. అట్టివారికి విద్యాలయ పక్షమున నందనము అర్పించుచున్నాను.

అధ్యాత్మికపతలను పెద్దలువరూ దేవలము [illegible] అర్పణకొరకు వేడుచున్న ఈదీనసంస్థకు [illegible] ప్యూరు గట్టు తొనుక

వ్యవస్థాపకురాలు,

యస్. యామినీపూర్ణతిలకమ్మ.

తమిళనాడు

ప్రథమకేరళ 'నియంత' అరెస్టు

న్యాయవాది-మునిసిపల్ సంఘసభ్యుడు

కాలికట్టు, జనవరి 13 —

ప్రథమకేరళ కాంగ్రెసు నియంతయగు ఎం. గోవిందమీనన్‌గారు 144 క్రిమినల్ ప్రొసీజరు కోడుక్రింద నోటీసును ఉల్లంఘించి సభలో నుపన్యసించినందులకు నేడు పాలక్కాంత్రము అరెస్టు చేయబడిరి గత శాసనోల్లంఘనోద్యమమున మెనన్‌గారు చెరసాలకు వెళ్లియుండిరి. వీరు న్యాయవాది. మునిసిపల్ సంఘసభ్యులు.

విదేశవస్త్రముల పికెటింగు

ఒక విదేశవస్త్ర దుకాణమును పికెటు చేసినందుకు యిద్దరు శాంతిసైనికులు అరెస్టు చేయబడిరి. (ఫ్రీ ప్రెస్)

కన్ననూరు జిల్లాకాంగ్రెసుకమిటీ అధ్యక్షునికి శిక్ష

కన్ననూర్, జన 13:—

కన్ననూరు పట్టణకాంగ్రెసు సంఘాధ్యక్షుడగు యం నారాయణన్‌గారను, జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షుడగు పి. సి కొరన్‌గారును 144 సెక్షను నుల్లంఘించి సభలో నుపన్యసించినందులకు 6 నెలలు శిక్ష 400 రూపాయలు జరిమానా విధింపబడిరి.

విదేశవస్త్ర దుకాణములను పికెటు చేసినందుకు యిద్దరు అరెస్టు చేయబడిరి. (ఫ్రీ ప్రెస్)

టిన్నెవల్లిలో సోదాలు

టిన్నెవల్లిలో యస్ వి గోపాలకృష్ణయ్యరుగారు, (న్యాయవాది) సుందరం (రెండవనియంత) పొన్నయ్యపిళ్లై, ముత్తుసామిపిళ్లై అక్కున్‌గారల యిండ్లను, ప్రజల ఆరుపత్రిని పోలీసులు నేడు సోదాచేసిరి. (ఫ్రీ ప్రెస్)

గురుస్వామినాయుడుగారికి సంవత్సరశిక్ష

తిరునల్వేలి, జనవరి 14:—

తిరునల్వేలి జిల్లా మొదటి డిప్టీటరు యల్. ఆర్ గురుస్వామి నాయుడుగారు నిన్నటిదినము మార్కెటునకు పోవుచుండగ పోలీసువారు ఆతనిని అరెస్టుచేసిరి. పోలీసువారు వీరిని పోలీసు స్టేషనుకు తీసికొనిపోయిరి. భగవద్గీత తిరుక్కురలు గ్రంథములను తనతో కారాగృహమునకు తీసికొనిపోవ మాజిస్ట్రీటు నాయుడుగారికి అనుమతి నొసగిరి క్రిమినలు లా సవరణ చట్టము క్రింద వీరు ఛార్జీ చేయబడుదురు.

తిరునల్వేలి, జనవరి 15.—

తిరునల్వేలి సబ్‌డివిజనలు మాజిస్ట్రీటు పి. రామదాసుగారు యల్. ఆర్. గురుస్వామినాయుడుగారిపై క్రిమినలు లా సవరణచట్టముక్రింద తేబడిన కేసు విచారణ జరిపి నిందితునకు 1 సంవత్సరము విడిశైదు విధించిరి. నాయుడుగారు విచారణయందు పెట్టికోళ్ళయు కలుగజేసికొనలేదు. వీరిని మాజిస్ట్రీటుగారు 'బి' తరగతియందు చేర్చిరి

కోయిలు మిట్టలో జరుగుచున్న సంతయందు విదేశవస్త్రములను కొనకూడదని ప్రజలను ప్రోత్సహించినందులకు కోయిలుపట్టి డిప్టీటరు వెంకటస్వామినాయుడుగారు మణ్ణుగం పిళ్లైగారు అరెస్టుచేయబడిరి.

కల్లడికురిచిలో విదేశవస్త్రముల దుకాణములు ఎదుట పికెటింగు జరిపినందులకు లసక్కయిపిళ్లై శంకరయ్యరుగార్లు అరెస్టుచేయబడిరి

తిరునల్వేలి నగరమున పికెటింగు జరిపిన కృష్ణయ్యరు సంతానంగార్లను పోలీసువారు పేము తెత్తుతో కొట్టిరి వీరు పీపిన్సు వైద్యశాలయందు చికిత్స పొందుచున్నారు నెల్లయప్పను అను కాంగ్రెసు వాలంటీరు పోలీసు కష్టడీనుండి తప్పించుకొని పారిపోయిరని తెలియుచున్నది

కాంగ్రెసు ప్రచారకుడగు ఇళాంగో అనువతడు కొన్ని మాసముల క్రింద 108 వ సెక్షను క్రింద రెండు జామీనుల నొసగిరి జామీనుల నొసగినవారు తమ జామీను పత్రములను రద్దుచేయవలయునని మాజిస్ట్రీటుకు దరఖాస్తు పెట్టుకొనుటచే ఇళాంగోగారు నిర్బంధింపబడి కారాగృహమునం దుంచబడిరి

11 వ తేదీన పోలీసువారు సింగంపట్టి పిళ్లవళలకు వెళ్లి సోదాచేసిరి, వాలంటీరులకు భోజనము పెట్టరలయునని నాయకులు ఇచ్చిన చీటీలు దొరికినవి (ఫ్రీ ప్రెస్)

మధుర - శిక్ష

మధుర, జనవరి 13 —

మధుర మూడవమేజిస్ట్రేటు ఆర్ శివరామకృష్ణయ్యరుగారు యస్ నారాయణయ్యరుగారు విదేశవస్త్రములఎదుట పికెటింగు జరిపినందులకు అరెస్టుచేయబడిరి చెరి 6 నెలలు కఠినశిక్ష 50 రూప్యములు జరిమాన విధింపబడెను జరిమాన చెల్లించనిచో మరికొందురువారములు శిక్షనుభవించవలయునని మాజిస్ట్రీటుగారు ఉత్తరువు నొసగి ఇరువురను 'బి' తరగతియందు చేర్చిరి వాలంటీరులు మరల విదేశవస్త్రముల దుకాణములఎదుట పికెటింగు జరుపుచున్నారు (ఫ్రీ ప్రెస్)

కానమూరు - అరెస్టు

కానమూరు, జనవరి 13.—

141 వ సెక్షను ఉల్లంఘించుచు కాంగ్రెసువారు సభలు జరిపినందులకు పోలీసువారు లాఠీచార్జీ చేసిరి. [illegible] తగిలిందని [illegible] వైద్యశాలకు [illegible] తమ జామీను పత్రములను [illegible] మాజిస్ట్రేటుకు [illegible] పోలీసువారు అరెస్టు చేసిరి. (ఫ్రీ ప్రెస్)

ఉదరబాధలు

భుజించగనే కడుపు త్రిప్పట



ఉదరబాధలను, భోజనానంతరము కడుపు త్రిప్పటను, కొంచెము "Bisurated" Magnesia బైసురేటెడ్ మగ్‌నీషియాను భోజనమైనమ్మటగాని లేక బాధకలిగినపుడు గాని సేవించి ఆపుచేసికొనవచ్చును. ప్రపంచమంతటను వైద్యులును, ఆసుపత్రులును, "Bisurated" Magnesia బైసురేటెడ్ మగ్‌నీషియా నుపయోగించుచున్నారు. ఏలన, బాధకుగల కారణమును అది వెంటనే తొలగించును నేడే ఒక సీసాను కొని మీజిహ్వ కింపగు పదార్థమును ఏమాత్రము భేదములేక అనుభవింపుడు.

కెమిస్టు లందరియొద్దను బజారులలోను చూర్ణముగాను, బిళ్లలుగాను విక్రయింపబడుచున్నది.

శాస్త్రీయమైన పద్ధతులు

"రోజుకు ఒక్కఅణా పద్ధతి"

కాంగ్రెసువారి సలహాప్రకారమున్ను, భీమా వ్యాపారమందు యెక్కువ అనుభవము కలిగిన ప్రముఖులున్ను, శాస్త్రవేత్తలు తెలిపిన అత్యంతోపయుక్తమైన నవీన పద్ధతులు. మా పద్ధతులలోకెల్ల "రోజుకు ఒక్కఅణా పద్ధతి" అనేకవిధముల ఉపయోగకరమనిన్ని, తనకూ తనమీద ఆధారపడియుండువారికి ఉభయులకు ఒకే పాలసివలన లాభము చేకూరగలదనని తెలియునపను ప్రవేశరుసుము రూ 2-0-0 మాత్రమే

"ఉచిత భీమా" అనే పద్ధతిని వ్యవహరించుచు చనిపోయిన పాలసిదార్ల వారసులకు వెయ్యేలేక కొన్ని వేలో, యిచ్చినామని తాత్కాలికముగా వ్యాపారము వృద్ధిచేయుటకుగాను ప్రకటించు ప్రకటనలకు ఆశచెంది, వేలు రాగలవను అభిప్రాయముతోచేరు పాలసిదారులైనవారసేకులు తరుపరి చింతిల్లవలసివచ్చును ఇదివరలో సదరు అభిప్రాయముతో చేరిన వారు చాలమంది యిప్పటికే నిజస్థితి తెలుసుకొనగలిగిరి. కావున అట్లు వేలు యిచ్చుటకు అవకాశములేదనిన్ని, అనభవములేనివారు పూర్తి విషయములు తెలియగలవనిన్ని, ఏకంపెనీలో నైనను ఏపద్ధతిలో నైనను పాలసీ తీసికొనదలచినపుడు, సదరు కంపెనీ పద్ధతిని గురించి పూర్తిగా ఆలోచనచేసి, భీమా వ్యాపారమందు అనుభవముగలిగినవారి సలహాసుపొంద తీసికొనినయెడల నష్టము ఎప్పటికి రానేరదని తెలిసికొనవలయును ముఖ్యముగా కంపెని పద్ధతులు, లాభనష్టములను తెలుపు సంవత్సర లెక్కలు, అందుబాటులో వుండు హైదాఖీరు వగైరాలవల్ల కంపెని పరిస్థితులు పూర్తిగా తెలుసుకొనవచ్చును

భీమావలన కలుగు లాభము [illegible] పొందవలసినవారు వీరవారును, సామాన్యమైన ఆదాయము గలవారు [illegible] కి ఉపయోగపడు శాస్త్రీయమైన పద్ధతులు మా కంపెనీవారిచే ఏర్పాటుచేయబడినవి

పాలసిదారులసంఖ్య — ,, 18,000

చనిపోయినవారి వారసుల కిచ్చినది రూ 1,00,000

గవర్నమెంటు సెక్యూరిటీలు రూ 65,000

బ్రాంచీలు.— బొంబాయి, రంగూన్, గుంటూరు, రాజమండ్రి, కర్నూలు, తిరునల్‌వేలి, కలకత్తా, బెజవాడ, కాకినాడ, నంద్యాల, కంజీవరం, లాహోరు, హనుమకొండ, నెల్లూరు, విజయనగరం, కాళహస్తి, తిరుచినాపల్లి, సిలోన్, సికింద్రాబాదు, ఏలూరు, బళ్లారి, పాండిచ్చేరి, తంజావూరు, తెనాలి, తాడిపత్రి, క్విలన్, వగయిరా.

బిళ్లలకు ఒక్కఅణా 3 పైసలు బిళ్లను పంపివలయును

పూర్తి వివరములకు, ఏజెన్సీ పద్ధతులకు:—

ది స్టార్ ఆఫ్ ఇండియా ఇండస్ట్రియల్ అండ్ జనరల్ అష్యూరెన్సు కంపెనీ. లిమిటెడ్,

23. సెకండులైన్ బీచ్, మద్రాసు.

ఈస్టు అండు వెస్టు ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్;

స్థాపితము 1913.

గౌరవనీయులగు పెద్దమనుష్యులవద్దనుండి ఏజెన్సీలకు దరఖాస్తులు ఆహ్వానింపబడుచున్నవి. ఈ గొప్పవిలాసమునకు

వ్రాయుడు.

జె. సదాశివరెడ్డిగారు

సెక్రటరీ,

బ్రాంచి ఆఫీసు,

118, ఆర్మీనియన్ వీధి,

డి టి., మద్రాసు.

హెడ్‌ఆఫీసు, బొంబాయి.

నూతనమును, నవీనమును అయిన పద్ధతి.

ఇప్పుడు రు 4 మాత్రమే చెల్లింపుకు సూజీవితమ వెయ్యి రూపాయలకు భీమాచేయబడును. ధనికులకు, దీనులకు, అందుబాటులో వుండునట్లు ఏర్పాటు కాబడిన గొప్ప భీమా. తెలుగుజిల్లాలలో ఈ పద్ధతిని ప్రచారపెట్టి పనిచేయుటకు సామర్థ్యము గలవారు కావలెను. నెలకు రు 30 మొదలు రు 300 వరకు సంపాదించగలుగుదురు పూర్వానుభవ మవసరములేదు. వివరములకు వ్రాయుడు —మిస్టర్. పి. పి రెడ్డి, జి. డి ఏ, సెక్రిటరీ, ప్రావిడెంట్ బిల్ బ్యాంకు, లిమిటెడ్, బెజవాడ

ఈస్టు అండు వెస్టు ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్

వారికి తెలుగుజిల్లాలకు సోల్ ఏజెంట్లు.

ఆంగీరసనామ సంవత్సర సిద్ధాంత పంచాంగము

శ్రీ [illegible] శాస్త్రి [illegible] గణితము [illegible]

ఆంధ్రదేశమందలి [illegible] ప్రకారము [illegible] ఉపయోగపడు [illegible] సిద్ధపరచబడినది.

[illegible] 1-[illegible] 10. 100-85-0-0.

[illegible]

ఆంధ్రపత్రికా కార్యాలయము, నం, 7, [illegible] బెట్టివీధి, మద్రాసు.

బొంబాయిరాష్ట్రము

బొంబాయిలో పండిత మదనమోహన మాలవ్యాగారి ప్రకటన

మాలవ్యాగారికి ఘనమగు స్వాగత మియ్యబడుట

బొంబాయి, జనవరి 14:—

పండిత మాలవ్యాగారు నేడు అక్వాలియా స్టీమరులో బొంబాయికి వచ్చిరి. ఖద్దరు బట్టలను కట్టుకొని చాలమంది పౌరులు రేవు వంతెన కడకు రెండు గంటలు ముందుగానే వెళ్లి మాలవ్యాగారికి ఘనమగు స్వాగత మొసగిరి.

"ప్రస్తుతము మన దేశమునందలి స్థితిగతులు నాకు చాల సంతాపమును కలిగించుచున్నవి" గాంధిగారికిని యిండియా దొరతనమువారికిని యిపుడు వివాదాస్పదములుగా నేర్పడిన విషయముల పరిధానమువలన పరిష్కారము కాదగినవే గాన గాంధిగారితో సంప్రదించుటకు రాజప్రతినిధి గాంధిగారి నాహ్వానింపవలెను. గాంధిగారితో సంభాషించుటకు రాజప్రతినిధి నిరాకరించినచో గాంధిగారు మరల సత్యాగ్రహమును ప్రారంభింపవలసి వచ్చునుగాన అటుల చేయగూడదు" అని నేను నడిసముద్రమునుమీద స్టీమరులో ప్రయాణము చేయుచున్నపుడే ప్రధానమంత్రికిని యిండియా మంత్రికిని రాజప్రతినిధికిని గూడ వార్తల నంపియుంటిని. దొరతనమువారు నా సలహాను తిరస్కరించినందులకు నేను చింతిలుచున్నాను. దొరతనమువారు గాంధిగారిని కాంగ్రెసునాయకుల నందరిని గూడ అరెస్టు చేసి దేశమునందంతటను తీవ్రవిధానమును అమలు జరుపుచున్నారు. రాత్రి ముగిసినవెంటనే పగలువచ్చుట సహజముగా నటు దొరతనమువారు యీపద్ధతిని మరల వదలివేయవలసియే యుండును. ప్రస్తుతము నే నింతకంటె నేమియును చెప్పజాలను. అని మాలవ్యాగారు నుడివిరి. (అ. ప్రె.)

సేఠ్ జమనులాలు బజాజుగారు

పండిత మాళవ్యగారి ఆహ్వానముపై బొంబాయికి ప్రయాణమగుట

వార్ధా, జనవరి 14:—

పండిత మాళవ్యగారు బొంబాయి చేరగనే, బొంబాయికి తక్షణమే రావలయునని కోరుచు సేఠ్ జమనులాలు బజాజుగారికి తంతివార్త పంపిరి. నేటిదినము నాగపూరు ఎక్స్‌ప్రెస్సులో బజాజుగారు బొంబాయికి ప్రయాణమై వెళ్లిరి.

బొంబాయి

బ్రెల్వీగారిని విడుదలచేసి నోటీసునందచేయుట

బొంబాయి, జనవరి 15:—

నేడు మధ్యాహ్నము బొంబాయి క్రానికలు పత్రికాసంపాదకుడగు బ్రెల్వీగారిని విడుదలచేసిరి. "ప్రతిదినమును పోలీసువారికి రిపోర్టు చేయుచుండవలెను. సత్యాగ్రహమున పాల్గొనకూడదు. అని కమీషనరు పంపిన నోటీసును వెంటనే అందకేసిరి.

బొంబాయిలో పికెటింగుచేసినందులకు గూడుపలను అరెస్టుచేయుట

నేడు ఉదయమున షేకుమీరను స్ట్రీటులో మూల్జీజితామార్కెటులో పదిమంది దేశసేవికలు పికెటింగుచేయుచుండగా ప్రిన్సెసుస్ట్రీటు పోలీసువారు వారిని అరెస్టుచేసిరి. ఈవార్త తెలియగానే చాలమంది ప్రజలు ఆమార్కెటుయెదుట గుమిగూడి కేకలువేసిరి అంతట ఆమార్కెటు మూసివేయబడెను. పిమ్మట ప్రజలు మంగళదాసు మార్కెటుకువెళ్లిరి ఆమార్కెటుగూడ వెంటనే మూయబడెను.

మెహతా అనువర్తకుడు పోలీసువారిని పిలువనంపగా వారు వచ్చి దేశసేవికలను అరెస్టుచేసిరను వదంతి వ్యాపించుటచే ప్రజలు అతని గృహమువద్ద చేరిరి. ఆవర్తకుడు తన యింటిలో దాగియుండెను. అంతట ఆగ్రరు దేశసేవికలు అచటికి వెళ్లి బ్రతిమాలి ప్రజలను పంపివేసిరి.

దేశసేవికలను వలంటీరులను మీనను మహల్లా, చక్లా మండ్వీ, మూల్తానీ బజారులలోను చాల చోట్లను పికెటింగుచేసిరి. వైటువే కంపెనీవద్ద పీపిల్సు టెలీలియను వలంటీరులను నలుగురిని అరెస్టుచేసిరి.

ఈదేశసేవికలను పదిమందిని విడుదలచేసి ఎసు జైన్సీ ఆర్డినెన్సుక్రింద వారికి నోటీసులు పంపబడును. వారు మరల పికెటింగు చేయుటకు మున్నగునపనులలో కలుగజేసికొనునెడల వారికి రెండేండ్లు కఠినశిక్ష వేయబడును శాంతియుతముగా పికెటింగుచేయుచూడ పోరమేయుచును. పోలీసు కమీషనరును యితర వుద్యోగులను ఆలోచించి యీపద్ధతిని నిర్ణయించిరి.

అయిదవ సంఘమువారికి శిక్షలు

అయిదవ సత్యాగ్రహ సంఘాధ్యక్షుడగు హకీం మహమ్మదుగారిని సంఘసభ్యులగు మరి యిద్దరు మహమ్మదీయులను నిన్న అరెస్టు చేసిరి వీరు ఊరేగింపు జరిపినందులకు అరెస్టుచేయబడిరి. వీరికి క్రి. లా 17-1-2 సెక్షనులక్రింద రెండేండ్లు కఠినశిక్షయును 50 రూపాయలు జుల్మానాయును లేక మూడునెలలు శిక్షయును, 6 నెలలు కఠినశిక్షయును విధింపబడెను. ఈశిక్షలను యేక [illegible] పెట్టలేదని చెప్పు[illegible]

సోలిసిటరు మోతీచందు కపాడియాగారికి శిక్ష

ఇతనిని 13-వ తేదీని వదలివేసి నేడు మరల అరెస్టుచేసిరి. ఇతనికి రెండేండ్లు కఠినశిక్ష వేయబడెను. కపాడియాగారు ప్రతిదినమును పోలీసువారికి రిపోర్టుచేయవలెనని కమీషనరు ఆజ్ఞాపించెను. అతడటుల రిపోర్టుచేయనందున 21 వ క్లాజుక్రింద రెండేండ్లు శిక్ష వేయబడెను

36 మందికి అనేక కారణముల క్రింద శిక్షలు వేయుట

నేడు చాలమందికి శిక్షలు వేయబడెను. తమకి ఆర్డినెన్సుల సంగతి తెలియదని కొందరనిరి. గాని వారికిగూడ శిక్షవేయబడెను. పటాకీలు కాల్చినందులకు కొందరికిని నేలమీద ప్రకటనలను వ్రాసినందులకు కొందరికిని శిక్ష వేయబడెను. సభలలో పాల్గొనినందులకు కొందరికిని శిక్షవేయబడెను సభలలో పాల్గొనినందులకు ఊరేగింపులను జరిపినందుకును చాలమందికి శిక్షలు వేయబడెను. 36 మందికి చేరి 6 నెలలును 4 గురికి చెరి 6 నెలలును 25 రూపాయిలు జుల్మానాయును లేక 4 వారములు శిక్షయును విధింపబడెను.

యూనియను జాకును తీసివేయు ప్రయత్నమున కాలుజారిపడుట

బొబూడహూ అనునతడు కాంగ్రెసు భవనముపై నున్న యూనియనుజాకు తీసివేసి అచట మరల జాతీయ పతాకము నెలకొల్పుట కు అర్ధరాత్రివేళ నొక జాతీయపతాకమును పట్టుకొని అచటికి వెళ్లెను. ఎటులనో పోలీసువారికి కనబడకుండ నతడు నీటిగోట్టనుమీదుగా పైడాబామీదికెక్కెను. అతడు యూనియను జాకునుదింపజాతీయపతాకమును ఎత్తబోవుచుండగా నాధ్వని వినిపోలీసువారు లేచిరి. అందువలన నతనికధికమగు భయము కలిగినందున నాకంగారులో నతడు 40 అడుగుల యెత్తుపైనుండి క్రిందపడెను. అతనికి చాలప్రమాదకరముగు దెబ్బలు తగిలినవి. అతడిపుడు వైద్యశాలలో నున్నాడు. చాలదెబ్బలు తగిలినవి తొడయెముక విరిగినది. ఇతడు కార్మికుడని తెలియుచున్నది. పోలీసువారేమియు తెలుపలేదు. (అ. ప్రె)

విఠలభాయి పటేలుగారు నాసిక్ జెయిలుకు మార్పబడుట

ఆరోగ్యము సరిగా లేకపోవుట

బొంబాయి జనవరి 16—

ఇతరులతోగూడ బైకుల్లా హౌస్ ఆఫ్ కరెక్షనునం దుంచబడిన శ్రీయుత విఠలభాయి పటేలు గారు, ఆరోగ్యకారణములకుగాను నాసిక్ చెరసాలకు మార్పబడిరి. విఠలభాయిగారి స్వంత వైద్యుడువచ్చి ఆయననుచూడవీలు లేదని చెరసాల యధికారులు చెప్పియుండిరని పౌరులకుజ్ఞాపకముండును. ప్రభుత్వమువారు అంగీకరించినదప్పటెలుపల వైద్యసహాయి మెవ్వరికినిచేయబడ రాదని చెరసాల నిబంధనలో కలదని చెరసాలయధికారులు చెప్పుచున్నారు. (ఫ్రీ ప్రె)

మాలవ్యా మితవాద నాయకుల సంప్రతింపులు

మహాత్మునితోను రాజప్రతినిధితోను సంభాషించుసంకల్పము. ప్రస్తుతస్థితిలో రాయబారములు నీలుకావు

బొంబాయి, జనవరి 16:—

సర్ కాస్జీ జహాంగీర్, సర్ ఫిరోజ్ సేత్నా, సర్ చున్నీలాల్ మెహతా మున్నగు విఖ్యాత మితవాద నాయకులు బిర్లా హౌసులో నిన్న పండిత మదనమోహన మాలవ్యాగారితో చాల కాలము మంతనాలు జరిపిరి. దేశమునందలి స్థితిగతులను తెల్పుటకు రావలసినది జమ్నాలాల్ బజాజ్‌గారిని గూడ మాలవ్యాగారు కోరిరి. కాన వారుగూడ ఆదివారమున వచ్చుటకు నుండిరి. గాంధి మహాత్ముడు చెరసాలలో నుండగాను, ఆర్డినెన్సులు తీవ్రముగా నమలుపరుపబడుచుండగాను రాయబారములు నీలుకావని అందరును ఏకగ్రీవముగా తలచినట్లు తెలియుచున్నది. మొదట చెరసాలలో మహాత్మునితో సంప్రతించి తరువాత వారు రాజప్రతినిధితో మంతనింపబోయెదరని తెలియుచున్నది. (ఫ్రీ ప్రెస్)

పండ్లపొడి

[illegible]

[illegible]

మేఘదూత
(రసవత్పద్యానువాదము)
ఆంధ్రగ్రంథమాల పదునాఱవ కుసుమము
కర్త దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు
క్రాసు పుటలు 80, వెల రు 0-12-0.
ఆంధ్రగ్రంథ[illegible]
తపాలు పెట్టె [illegible]

శ్రీమతి కస్తూరీబాయి గారికి శిక్షవేయుట

ఆరు వారములు విడిఖైదు ఏ. క్లాసు

సూరతు, జనవరి 15:—

శ్రీమతి కస్తూరిబాయిగాంధి, మణిబెనుపటేలు మితుబెను పెటిటు బార్డోలీ డిక్టేటరు యీశ్వరలాలు అమీనుగార్లపైనను మరి నలుగురిపైనను క్రి. లా. 17 (1) సెక్షను క్రింద లేబడిన కేసులో శ్రీమతి కస్తూరిబాయిగారికి ఆరు వారములు విడిఖైదు వేయబడెను ఏ క్లాసు యియ్యబడెను. మణిబెనుగారికిని మితుబెనుగారికిని మరి యిద్దరు స్త్రీలకును చెరి 3½ నెలలు కఠినశిక్ష 100 రూపాయలు జుల్మానా లేక 15 రోజులు శిక్ష వేయబడెను. వారెవ్వరును గూడ వాదించలేదు.

"నేను బార్డోలీ ఆశ్రమమును వశపరుచుకొనినపుడు నాకచట నొక లేఖ కనబడినది. అది 8 వ తేదీగలలేఖ బార్డోలీతాలూకాలో జరుగవలసిన కార్యక్రమము దానిలో వివరింపబడెను శ్రీమతి కస్తూరిబాయి, మణిబెను, మితుబెనుగార్లు బార్డోలీకి వచ్చెదరనిగూడ దానిలో వ్రాయబడెను వీరు ముగ్గురును 10 వ తేదీకి బార్డోలీకి వచ్చెదరని తెలిసినందున వారి వెంటనుండుటకు వేక కనిస్టేబులును నేను నియమించితిని తరువాత వారు పూరేగింపు జరిపిరనియును సియాదిగూ గ్రామమున సభ చేసిరనియు ఆసభలో వీరందరును ఉపన్యసించిరనియును నాకు తెలిసినది. అటుపైని వీరిని అరెస్టుచేసితిని." అని పోలీసు సూపరింటెండెంటు ఖానుబహదరు యీశ్వరలాలు దేశాయిగారు మడివిరి.

"నాకుమాత్రము తక్కువశిక్ష యేలవేసితివి?" అని కస్తూరిబాయిగారడిగిరి.

"నే నశక్తుడను" అని మేజిస్ట్రేటుగారు తెలిపెను.

75000 రూపాయలను వశపరుచుకొనుట

సూరతులో నొకడాక్టరు చేర 75 వేలరూపాయలు బాంకిలో నుండెను. ఈమొత్తము కాంగ్రెసుకు చేరెనని పోలీసువా రభిప్రాయపడి లెక్కల పుస్తకములను పరీక్షించుచున్నారు.

బుల్సారులో పతాకములను తీసివేయనందులకు శిక్ష

ఇండ్లమీద నున్న జాతీయపతాకములను తీసివేయలేనని పోలీసువా రాజ్ఞాపించిరి. ఇద్దరు తీసివేయనందున చెరి 6 నెలలు కఠినశిక్షయును 250 రూపాయలు జుల్మానాయును విధింపబడెను చాలమంది పతాకములను నోటీసుబోర్డులను తీసివేసిరి. మ్యునిసిపలు భవనముపైనున్న పతాకమును అధ్యక్షుడు తీసివేసెను.

అహమదాబాదులో పికెటింగుచేసినందుకు కేసులు

అహమదాబాదులో నిన్న 14 తేదీని పికెటింగు చేసినందులకు 16 మందిని అరెస్టుచేసిరి. వారిలో 13 మందిని వదలివేసిరి. శ్రీమతి లీలమతీదేవి (పికెటింగు మండలి కార్యదర్శి)గారి పైనను మరి యిద్దరి పైనను కేసు చేయబడును.

అహమదాబాదులో నిదివరకు ఎమర్జెన్సీ ఆర్డినెన్సు క్రింద అరెస్టు చేయబడిన 33 మంది స్త్రీలలోను 25 మందిని యిదివరకే వదలివేసిరి. తక్కిన 8 మందిని వారిటుపైని ఉద్యమములో పాల్గొనకుండుటకు పూచీపడునెడల వదలివేయవలె నని మేజిస్ట్రేటు ఆజ్ఞాపించెను.

కరాచీలో నోటీసులు

కరాచీ మ్యునిసిపలుసభ్యులలో కొందరికిని యితరులకును మొత్తము 40 మందికి నోటీసులు పంపబడెను.

కరాచీలో స్వదేశీ (బై-యిండియను) లీగు

కరాచీలో "బై-యిండియను లీగు" అను పేరుతో నొక స్వదేశీసంఘ మేర్పరుపబడెను. దీనిలో 12 మంది ప్రముఖులు చేరిరి. 200 మందికి ఆహ్వానములు పంపబడెను. స్వదేశీ సరుకులను ప్రజలు కొనవలెనని బోధించుటకు వీరు సభలను ఊరేగింపులను జరుపదలచిరి

కరాచీలో పికెటింగువలన దుకాణములను మూయుట

కరాచీలో గోవర్ధనదాసు మార్కెటులో కాంగ్రెసు వలంటీరులు సీమగుడ్డల బండ్లను నిరోధించుచున్నారని తెలిసినందున 50 మంది పోలీసువారు బెత్తములను లాటీలను పట్టుకొని అచటికి వెళ్లి వలంటీరుల ప్రక్కను నిలిచిరి. చాలమంది ప్రజలు చేరిరి. వెంటనే దుకాణదారులు దుకాణములను మూసివేసిరి పోలీసువారు వెడలిపోయిరి (అ ప్రె)

ప్రమాదమగు కుట్ర వ్యర్థమగుట

బిల్సారో, జన 15.—

సైనికులను బారకీచులను మట్టడించుటకు సిలిలు సైనికుల పై బడుటకును అతివాదులు కుట్ర ఇన్నిరి. పీరందరును అరస్టుచేయబడిరి చెరసాలలను మట్టడించి బందీలను విడుదల చేయదలంచిరి కాని వీరు లేకుండ వీరి ప్రయత్నములు భగ్నమాయెను (రూటరు ప్రత్యేక తంతి కాపీరైటు)

ఉపయుక్తములగు పుస్తకములు

కమలాక్షి, రాజేశ్వరి, చిత్రకథామంజరి 1-2 భాగములు, ఇంగ్లీషువారి సంసారపద్ధతులు, వ్యాసావళి 1-2 భాగములు, శ్రీ వీరేశలింగ సంస్మృతి. ఒక్కొకపుస్తకము వెల 8 అణాలు. గ్రంథకర్తయగు రాయసం వెంకటశివుడుగారికి గుంటూరు, బ్రాడీపేట, వ్రాసికొనవలెను.

బంగాళము "నాయక్" పత్రికాధిపులకు శిక్ష

కలకత్తా, జనవరి 15:—

"నాయక్" అను బంగాళీ దైనికపత్రిక సంపాదకుడు ప్రతాపచంద్ర గుహారాయిగారికి ముద్రాపకుడు యామినీకాంత నాగ్‌గారికి హిజ్లీ కాల్పుల సంబంధమైన వ్యాసము నొకదానిని ప్రకటించినందులకు 124 (ఎ) సెక్షనుక్రింద చెరి 6 ఆరునెలలు విడిఖైదు విధింపబడెను (అ. ప్రె)

30 మంది విద్యార్థులఅరెస్టు

కలకత్తా, జనవరి 15 —

పోలీసు కమీషనరు ఉత్తరవు నుల్లంఘించి ఊరేగింపుగా బయలుదేరినందులకు ముప్పదిమంది కాలేజీవిద్యార్థులు అరెస్టు గావింపబడిరి వీరి నాయకురాలు కుమారి అమితేంద త్తగారును అరెస్టయిరి. విద్యార్థులు కాంగ్రెసుధ్వజములు నలుపుచు, కళాశాల లన్నింటిముందును సంచరించిపోయిరి. బుర్రాబజారులో ఆర్డినెన్సులక్రింద 7 గురు అరెస్టు చేయబడిరి. (అ. ప్రె)

144 వ సెక్షన్ ఉల్లంఘనము అరెస్టులు

కలకత్తా, జనవరి 15:—

బంగాళ విభాగములందును 144 వ సెక్షను ఉత్తరవులు ప్రయోగింపబడినవి. ఇవి ఉల్లంఘింపబడినచోట్ల నెల్ల అరెస్టులు, శిక్షలు నిత్యమును జరుగుచున్నవి రాజబారిలో 7 గురు అరెస్టయిరి జల్పయిగురిలో ఇరువురు అరెస్టయిరి. ఇచట మరి ముగ్గురికి 6 నెలలు కఠినఖైదు విధింపబడెను, డక్కాలో 8 మంది అరెస్టయిరి. అందులో ముగ్గురు స్త్రీలు. ఫరిద్పూరులో పదిమంది అరెస్టయిరి భాగల్పూరులో 15 మంది అరెస్టయిరి. భాగల్పూరు అరెస్టులలో మాల్వీ జవార్ హానేస్ పశ్చిమిగారోకరు నెట్రొఖానాలో నల్గురు, తులూక్‌లో ఇద్దరు అరెస్టయిరి. ముఖ్‌పిరంజిలో పికెటింగు ఆర్డినెన్సుక్రింద 6 గురు యువకులు ఆరేనెలల కఠినఖైదు విధింపబడిరి. (అ. ప్రె)

డక్కా కాంగ్రెసుసంఘనాయకురాలు సరోజ బాలాగుప్తగారును మరి ఐదుగురు యువకులను ఊరేగింపు జరిపినందులకు ఒక్కొక్క నెల విడిఖైదు విధింపబడిరి (అ ప్రె)

పికెటింగుశిక్షలు

కలకత్తా, జనవరి 15:—

పికెటింగు మున్నగాగల రాజకీయనేరములకు 20 మంది హౌరా, కలకత్తా పురములందు అరేసి నెలలు కఠిన ఖైదు విధింపబడిరి. బుర్రాబజారు యూనజన నాయకుడు శ్రీ నారాయణఝాగారికి అక్రమసంఘం ఆర్డినెన్సుక్రింద ఒకయేడాది కఠిన శిక్ష విధింపబడెను. (అ. ప్రె)

రాజపాహి శిక్షలు

రాజపాహి జనవరి 15—

బిర్‌కుట్సాలో పన్నుల నిరాకరణప్రచారమున పాల్గొని రని ముప్పురు కాంగ్రెసువారులు చెరి రు 50 జరిమానా చెల్లింపవలసిన దనియు రు500 జామీనుచూపించవలసినదనియుకోరబడిరి. నిందితులు జరిమానా చెల్లించుటకుగాని, జామీను చూపించుటకుగాని నిరాకరించిరి. (అ. ప్రె.)

న్యాయవాదికి 'సి' తరగతి

కొమిల్లా, జనవరి 15:—

ఆర్డినెన్సులక్రింద నిబరణఘోష అను న్యాయవాదికి రెండు సంవత్సరముల కఠినశిక్ష విధించి (సి) తరగతి నిచ్చిరి. (అ. ప్రె)

జిల్లా మేజిస్ట్రేటు ఖాన్ బహదూరు అబ్దుల్ గాఫర్ గారు విద్యార్థులసంరక్షకుల నందరిని సహకేశపరచి రాజకీయ పరిస్థితులకు నిశదపరచుచు, పిల్లవాండ్రను ఉద్యమములో తగుల్కొనకుండ వారింపదగునని హెచ్చరించిరి. (అ. ప్రె.)

రషియాప్రత్తి 50 వేల బేళ్లు లివర్పూలు ప్రత్తిసంఘమునకు విక్రయింపబడెను. 50,00000 పౌనులు వచ్చెను.అమెరికను ప్రత్తివలెనే రషియా ప్రత్తిహడ చాల బాగున్నదట.

జర్మనీ తీర్చవలసిన అప్పులనుగూర్చి విదేశ బ్యాంకర్లు ఆలోచించుచున్నారు.

ప్రత్యేకసౌకర్యము. త్వరపడుడు.
1931 డిశంబరునుండి 1932 మార్చివఱకు
ఈ దినపపత్రికలు తగ్గింపులకు దొరకును

		ఆదివెల.	తగ్గింపు వెల.
(1) జనపదములు	ప్రతి 1 కి	0-4-0	0-1-0
(2) మాతృదేశసంకీర్తనము	,,	0-4-0	0-1-0
(3) కలరుతము	,,	0-4-0	0-1-0
(4) జంటలు	,,	1-0-0	0-8-0
(5) కోనేరు	,,	0-4-0	0-2-0
(6) ఆగడపలు	,,	0-8-0	0-4-0
(7) చిట్టికైత	,,	0-5-0	0-3-0
(8) చదువుల దుత్త	,,	0-4-0	0-1-0
	మొత్తము	3-2-0	1-5-0

ఎనిమిదిపుస్తకములు కలిపి తీసికొన్న రు 1-0-0 రూపాయ మనుమం దుత్తరవుతో పంపిన వారికి వేఱుతపాలఖర్చు లుండవు.
వటపినపో కృతికర్తలను
కవికొండల వేంకటరావుగారు,
నరసాపురము పశ్చిమ-గోదావరి.
అని వ్రాసిన బడయగలరు.

మీరు ఈగలు, దోమలవలన బాధపడు సమయమున



కీటింగ్స్ పొడిని నిప్పుపై చల్లి గదియంతయు పొగ పారునట్లు చేయుడు అప్పుడు వెంటనే యీపురుగులన్నియు నశించును. ఇట్టి కీటకముల జంపుటలో కీటింగ్ పొడి యద్భుతముగ పనిచేయగలదు కాబట్టి సర్వకాలములందు ఇట్టిదానిని ఇంటియం దుంచుకొనవలెను.

KEATING'S

పొడి డబ్బాలలో అమ్మబడును నల్లులు, దోమలు, ఈగలు మొదలైన వాటిని తొలగించును.

ఇండియా ఏజెంట్లు —
టి. యస్ ఆర్. గిల్లెట్
స్ట్రానాచ్ హౌస్
గ్రహామ్‌రోడ్డు
బొంబాయి.

V.A. 13



శుభ్రము, ఆరోగ్యము, సౌఖ్యము.

రైట్సుకోల్ తార్ సబ్బునుపయోగించినవారి వర్చస్సు కళాకాంతులతో ప్రకాశమానమై యొప్పారుచుండును.

రైట్సుకోల్ తార్ సబ్బు మార్పుచెందని శుద్ధత్వమును గలిగి, మృదువుగా నుండును. మంట పుట్టింపదు. క్రుళ్లకుండ [illegible] శిశువుల కద్వితీయోపయోగముగ నుండును. [illegible] మశకముగా నున్నది. ఎంత కోమలశరీరమున కైనను హానియే చేయదు.

రైట్సుకోల్ తార్ సబ్బును క్రమముగా నుపయోగించిన, ప్రాగ్దేశంబుల విరివిగా వ్యాపించియున్న చర్మవ్యాధు లంట నేరవు. దురద మున్నగువాటి నమోఘముగా కుదుర్చును.

WRIGHT'S
COAL TAR
SOAP

ఉచితము: రైట్సుకోల్ తార్ సబ్బు బిళ్లకు పైన చుట్టబడి ముద్రింపబడియుండు 12 రేపర్లను పంపిన, ఒక రైట్సు షేవింగ్ స్టిక్ లేక ఒకటిన్ను గ్రాస్సీ రోజెస్ టాల్కం పౌడరు పంపబడును. 20 రేపర్లకు ఒకపెట్టె షాంపూ పౌడరు, రేపర్లను ఒకఅణా స్టాంపుతో టి. యస్. ఆర్. గిల్లెట్, తపాలాపెట్టె నెం. 760 రు, బొంబాయి అను విలాసమున కంపవలెను. ఇంకను, ఇతర బహుమతుల వివరముల దెలుపు పుస్తకమునకు ఒక అణా స్టాంపు నంపుము.

బంగారువన్నెగల సబ్బు

ఇండియా, బర్మా, సిలోన్ దేశములకు, ముఖ్యప్రతినిధి టి. యస్. ఆర్. గిల్లెట్, 17 ఏ, ఆర్మీనియన్ పేఠ, మద్రాసు.



264

ఇంద్రయంత్రం

భయము లేదు! ఇక చలిజ్వరమువల్ల భయము లేదు!
క్వైనాలో పనిలేదు! ఇంజెక్షనులతో అవసరము లేదు.

మహామహిమ గల మా మలేరియా మాత్రలు మన్యజ్వరము లనే చలిజ్వరమునకు మంత్రించినట్లు పనిచేయును క్వైనా కలియలేదు. పాషాణములు చేరలేదు. ఒక్కమాత్రతోనే జ్వరమునిల్చును. మూడు మాత్రలంకంటె వాడ నక్కరలేదు. ఎంతకాలమునుండి జీర్ణించిన చలిజ్వరమైనను తప్పక కుదురును. వెల 30 మాత్రలు రు 0-0-0

దగ్గుమాత్రలు

ఒక్కమాత్రక్షణము. ఒక్కక్షణములోనే సుఖము. అన్ని దగ్గుయందును శిశువులకును గర్భవతులకును సహా అందరికిని వాడవచ్చును. వెల 100 మాత్రలు రు 0-0-0 2

ఆయుర్వేదకుటీరము, తణుకు, పశ్చిమగోదావరిజిల్లా.

స్థానికవార్తలు

చెన్నపురియందు దీపములు వెలిగించువేళ

రేపు 17 వ తేదీని సాయం 6-32 గం.
18 వ తేదీని సాయం 6-33 గం.

మద్రాసు కార్పొరేషను రేడియో సంగీత కార్యక్రమము

రేపు 17 వ తేదీని శ్రీ టి. రామరావుగారు దక్షిణదేశపు సంగీతము (జలతరంగము.)

18 వ తేదీని షేక్స్పియరుగారిలియు నాటకమునుండి కొన్నిరంగములను, ప్రొ పి. సుబ్రహ్మణ్యంగారు ప్రదర్శనము గావించెదరు.

అపూర్వ హిందూస్థాని సంగీతప్రదర్శనము:—సంగీత విశారద పండిత దిలీప చంద్రవేది (లాహోరు) గాత్రగాన ప్రదర్శనము నేటిరాత్రి 8 గం. వై యం. సి. ఏ. హాలునందు జరుగును.

ఎగ్మూరు జగన్నాథ భక్తసభ:—పైఖియాజమాన్యమున రేపు సాయం 4-15 గం. ఎగ్మూరు హైరోడ్డుయందలి వేదవిలాసునందు తిరువట్టీశ్వరంపేట సోదరీమణుల సంగీత ప్రదర్శనము జరుగును.

శ్రీ గౌడీయ మఠము:—శ్రీ స్వామి బి యస్. గిరి మహారాజ్ గారు, శ్రీమద్భగవద్గీత గూర్చి ఉపన్యాసమును రేపుసాయంకాలము 6-30 గం ఉత్తర గోపాలపురమునందు మఠము భవనమున నొసగెదరు ఉపన్యాసాంతమున సంకీర్తనము జరుగును.

సి. ఆర్. పట్టాభిరామన్ గారు:—శ్రీ. సి. రామస్వామి అయ్యరుగారి కుమారుడు శ్రీ సి. ఆర్. పట్టాభిరామన్ గారు బార్ ఎట్ లా పరీక్షయందు కృతార్థులై వారి న్యాయవాది పట్టాను ఇంగ్లాండునందు జనవరి 26-వ తేదీని గైకొనెదరు. (అ. ప్రె)

శ్రీ. యం. భక్తవత్సలంగారి ఇల్లు సోదాచూడబడుట:—ఇదివరలో తమిళనాడు కాంగ్రెసు సంఘ కార్యదర్శులుగానున్న శ్రీ. యం భక్తవత్సలంగారియిల్లు నిన్నటి సాయంకాలము పోలీసువారిచే సోదా చూడబడెను.

రాకపోకలు:—గౌ॥ కె॥ బి॥ ఫర్ యం. కృష్ణన్ నాయరుగారు నిన్నరాత్రి ఉదకమండలమునకు వెళ్లిరి

గౌ॥ బి॥ బి॥ ఎస్. కుమారస్వామిరెడ్డియార్ గారు నిన్నరాత్రి మెంగ్లూరునకు వెళ్లిరి

వి రామకృష్ణన్ ఐ. సి యస్. గారు నిన్నరాత్రి మెంగ్లూరునకు వెళ్లిరి.

కె॥ బి॥ టి రాఘవయ్యగారు నిన్నరాత్రి ఎర్నాకులమునకు వెళ్లిరి.

శ్రీ మదనగోపాలనాయుడు యం. యల్. సి గారు నిన్నరాత్రి మెంగ్లూరునకు వెళ్లిరి.

విజయనగరం మహారాజ్ కుమార్ గారు నేటి ఉదయమున ఢిల్లీకి వెళ్లిరి.

సుబ్బరాయన్ పతిగారు నిన్నరాత్రి మెంగ్లూరునకు వెళ్లిరి.

డా॥ వేటనుగారు

నిన్నమధ్యాహ్నము చెన్నాబజారులో చెబ్బలు తగిలిన యూరోపియను డా॥ వేటనుగారు నేడు ఉదయము వేపేరీలో డా॥ తంబుగారింట అతిథిగ నుండగ 8-30 గం॥ బయటకుదాగానే యిరువురు సార్జెంటులు మోటారుబసుతోగూడ ఏధిలో వేచియుండి పోలీసుకమిషనరు పిలువుచున్నారని, కమిషనరు కార్యాలయమునకు గొంపోయిరి

కమిషనరుఆఫీసు సత్యాగ్రహుల నివాసమగుట

స్త్రీలవలంటియరులు కమిషనరు ఆఫీసునందు అన్నము వండుకొనుట

శ్రీమతులు అంగచ్చి అమ్మాళ్, కామాక్షి అమ్మ, కమలాదేవి ఆర్యా అను మువ్వురు స్త్రీ సత్యాగ్రహులును, మరొక స్త్రీయు నేటి మధ్యాహ్నము ఎగ్మూరు పోలీసుకమిషనరు ఆఫీసున కెదగ కమిషనరు ఆఫీసుఆవరణములోపలనే పొయి పెట్టి వంట జేసి కొనుచున్నారు. వారి నీ విషయమై అడుగగా తాము ఎచ్చటనుండుటకు వీలుకాకుండగా పోలీసువారు నిరాధారులగ చేసిరనియు, అందుచే పోలీసు కమిషనరుఆఫీసునే తాము నివాసముగా జేసికొనుచున్నామనియు చెప్పిరి ఇంటివారకు పోలీసువారేమియు దోక్కము కలుగజేసినట్లు లేదు

అరెస్టు: విడుదల

బందరు, జన 16 —

రామిరెడ్డి కన్నబిరెడ్డి, పేటి వీరారెడ్డి, రంగ పెద్దిగార్లను కొందరిని అరెస్టు చేయబడిన పిమ్మట కోర్టుసమీపమున పోలీసు స్టేషనులో నుంచినపిమ్మట రాత్రి 9 గంటలకు విడిచిపెట్టిరి. వారు రంగరు పోలీసు సర్కిలుగారి దగ్గరకు కొట్టబడినట్లు తెలుపుచున్నారు. [illegible] తెలపకుండా లాఠీ దెబ్బ అగుపడుచున్నవి. [illegible] భోజనము పెట్టలేదని [illegible] పని నిమిత్తములో [illegible] (అ. ప్రె)

[illegible] గించి ఈక్రింది శిక్షను తెల్పి

అక్రమసంఘముల ప్రకటన

కొన్నిస్థలములను నిషేధించుట

గజెట్టుప్రకటన

మదరాసు, జనవరి 15 —

నేడు వెలువడిన ప్రత్యేక గజెట్టుప్రకటనయందు యీదిగువసంఘములు అక్రమ సంఘములుగ ప్రకటింపబడినవి —

(1) విశాఖపట్నం జిల్లాలో చీపురుపల్లి తాలూకా కాంగ్రెసు సంఘము

(2) అమ్మగుప్పను కాంగ్రెసు సంఘము (తంజావూరుజిల్లా).

(3) బొబ్బిలి తాలూకా కాంగ్రెసు సంఘము

(4) కైకలూరు తాలూకా కాంగ్రెసు సంఘము (కృష్ణజిల్లా).

(5) విజయనగరం నగరకాంగ్రెసు సంఘము.

(6) అంబూరు కాంగ్రెసు సంఘము (ఉత్తర ఆర్కాటు).

(7) అగరమాంగుడి గ్రామ కాంగ్రెసుసంఘము (తంజావూరు జిల్లా)

(8) చంగల్పటు జిల్లాకాంగ్రెసు సంఘము

(9) సైదాపేట తాలూకా కాంగ్రెసు సంఘము

(10) కంజీవరం తాలూకా కాంగ్రెసు సంఘము.

(11) దేశబంధు వల్లభసంఘము (కోయంబతూరుజిల్లా),

ఈ దిగువ స్థలములు అక్రమసంఘముల ఆర్డినెన్సుల ప్రకారము "నోటిఫై" చేయబడినవి (అనగా ఈ స్థలములను పోలీసువారు ఆక్రమింతురు).

(1) నామక్కల్లు కాంగ్రెసు కార్యాలయము.

(2) తంజావూరుజిల్లాలో పాపనాశనమునందు బజారువీథిలో నెహ్రూ పాఠశాలయందు కాంగ్రెసు కార్యాలయము.

(3) పడమటిగోదావరిజిల్లా కాంగ్రెసుసంఘము అక్రమసంఘముగ ప్రకటింపబడినందున సదరు సంఘమువారు ఈ దిగువస్థలములను తమపనులకు ఉపయోగించుచున్నారని తోచినందున అక్రమ సంఘముల ఆర్డినెన్సు ప్రకారము ఈ స్థలములు "నోటిఫై" చేయబడినవి

(1) గాంధి జాతీయ పాఠశాల, శిబిరము, ఏలూరు.

(2) ఏలూరు పగరుపేటలో లక్ష్మమ్మగారి కాఫీహోటలు భవనముపై మిద్దె.

(4) కోయంబుత్తూరులో పెద్దబజారునందున్న "కాంగ్రెసు" ఆఫీసు.

పెద్దాపురం తాలూకాబోర్డు

అధ్యక్షుని ఉత్తరువును తూర్పుగోదావరిజిల్లా జడ్జి త్రోసివేయుట

పెద్దాపురం తాలూకాబోర్డు సభ్యులను తోట సూర్యరావుగారు కరుసగ మూడు సభలకు రాలేదను కారణమున సభ్యత్వము అంతరించెను. గాన మూడు సభలకు తాలూకాబోర్డు సభలో పాల్గొనరాదని తాలూకాబోర్డు అధ్యక్షులు ఉత్తరువుచేయ సూర్యారావుగారు జిల్లాకోర్టులో అపీలుచేసిరి. తాలూకాబోర్డు అధ్యక్షుని ఉత్తరువు అశాస్త్రీయమైనదనియు మార్చి, జూలై మాసముల మధ్య జరిగిన తాలూకాబోర్డు సమావేశము ఒక్కటే గాన సూర్యారావుగారు ఒక్కసభకే రాజాలకుండెను గాన మూడు సభలకు హాజరు కాలేదని చెప్పి వీలులేదనుచు అధ్యక్షుని ఉత్తరువును త్రోసిపుచ్చి సూర్యారావుగారి సభ్యత్వమును స్థిరపరచిరి.

(మెయిలు)

కాంగ్రెసునాయకుల పటములు

అంగళ్లనుండి, కాఫీహోటలులనుండి తీసివేయబడుట

గాంధిగారియొక్కయు, శాసనోల్లంఘనోద్యమమునందు చేరిన ఇతర కాంగ్రెసునాయకుల యొక్కయు పటములను అంగళ్లనుండియు కాఫీహోటలులనుండియు పోలీసువారు తీసివేయుచున్నారు. ఎప్పనేడు చైనాబజారురోడ్డు యందున్న అంగళ్లలోనున్న కాంగ్రెసునాయకుల పటములను తీసివేయవలయునని పోలీసువారు అంగడియజమానులను కోరిరి కాని అంగడియజమానులకు వ్రాతపూర్వకముగ ఎట్టి ఉత్తరువు ఇవ్వబడలేదు చైనాబజారురోడులోనాయకులచిత్రపటములు నమ్ముకున్న ఒక బాలునివద్దనున్నవనిటని పోలీసువారు తీసికొనిరని తెలియుచున్నది తిరువళిక్కేణియందుకూడ అంగళ్ల, కాఫీహోటలులలో నున్న నాయకుల చిత్రపటములు పోలీసువారిహెచ్చరికలపై తీసివేయబడెను.

విశాఖపట్నం మునిసిపల్ అధ్యక్షులు

భానోజిరావుగారు ఎన్నుకొనబడిరి

విశాఖపట్నం, జన 15 —

ఎ. వి. భానోజిరావుగారు ఎం ఎల్ సి, మునిసిపలు సంఘాధ్యక్షులుగ ఎన్నుకొనబడిరి వీరికి 22 ఓట్లు, ప్రతిస్పర్ధియగు టి. విశ్వనాథంగారికి 8 వోట్లు వచ్చినవి (అ. ప్రె)

శ్రీకృష్ణ భక్తానంద సభ

24 నారాయణ మొదలివీధి, మదరాసు

ఈ సభలో యిటీవల 5, 6 మాసములనుండి శ్రీ మద్రామాయణ కాలక్షేపములు బెంగళూరి నుండి క్రొత్తగా వచ్చియుండు బ్రహ్మశ్రీ హెబ్బణి కృష్ణభాగవతులుగారివల్ల బహుచక్కగా ఆంధ్రభాషయందు నవరసయుక్తముగా నిరూపింపబడుచున్నవి. వీరు మైసూరుమహారాజుగారి సముఖంలో హరికథలు చేసి బహుమతులు పొందియున్నారు. ఈ మదరాసులో తెలుగు భాషలో హరికథలుచెప్పి శ్రోతల మెప్పించుట బహుకష్టతరము. ఎందువల్ల నగగా ఇచ్చట నుండు ఆంధ్రులుగాని ద్రావిడులుగాని వీరికి కొద్దియో గొప్పయో ఉభయభాషలలో పరిచయము ఉండును 1883 సంవత్సరం మొట్టమొదట తంజావూరు కృష్ణభాగవతులు ఈ మదరాసుకు వచ్చి వారికథలు చేయుటకు ఆరంభించిరి. అదిమొదలు, ఈ నగరమందు అచ్చటచ్చట పేటలలో సభలు ఏర్పడినవి గాని తత్పూర్వము ఈ మదరాసులో హరికథా అనగా కలగా నుండినది. యీ కలియుగమందు జనులు సంగ్రహప్రియులు గనుక పరిపక్వమగుటకు భారత భాగవత రామాయణాది గొప్పపురాణములయందు ఉండు అనేక నీతి మత వేదాంత సారమును అమృతతుల్యముగా వినుటకు అవకాశము కలిగినది. ఇంతేగాక స్కూలులలో చదువుబాలురు బాలికలకు గూడ యీ హరికథలు యిటువంటి భాగవతులవల్లనే అప్పుడప్పుడు వినుటవల్ల 'రిలిజియస్ ఎడ్యుకేషన్' యొక్క ఫలం పొందుదురుగాని యిక వేరుమార్గము కనబడలేదు. ఈ కాలక్షేపములు వినుటవల్ల సనాతనధర్మములను పునరుద్ధరణముచేసినవారగుదురు. ప్రతిస్కూలునందు శనివారం ఆదివారం నాడుగాని యితర సెలవుదినములలోగాని హరికథలు బాలురు బాలికలు వినునట్లు చేసిన నిండా బాగుగా నుండును. "రంగేశుని సమ్దేహము, గంగకు సమమైన నదియు గణుతింపంగా, బంగాదువంటి లోహము, సంగీతముసాటివిద్య జగతింగలదా" అన్నట్టు సంగీతము తాళము మృదంగము వ్రతి ఫిడేలు వగైరాలతో హరికథలలో త్యాగయ్యగారి కృతులు శ్లోకములు పద్యములు మిక్కిలి రసవంతముగా చెప్పునపుడు బాలురుగాని సంగీతము నభ్యసించిన బాలికలు గాని హరికథామృతమును గ్రోలకమానరు వినువారి మనస్సులను ఆకర్షించి ఆనందబాష్పములను ఉప్పొంగునట్లు యీ హెబ్బణి కృష్ణభాగవతులవారు కథలు తెలుగు భాషలో చెప్పుచున్నారు. సంగీత సాహిత్య ఉపన్యాసధోరణి యీమూడును హరికథలకు అవశ్యముగా నుండును. ఇవి యీ భాగవతులయందు పొసగియుండునట్లు శ్రీరాములవారు అనుగ్రహించి యున్నారు "హరి - స్తవము పశుఘ్నుడు దక్కను, చెవులకు దనివయ్యె నసెడి చెవటియు గలడే" అన్నట్లు ఆహారముచే తత్కాలములో తృప్తి అగునట్టి యీ శరీరమునకుగూడా నీరువట్టు నాకలియును దూరమయ్యె ననిన్ని యింతేగాక చెవులకుగూడ తృప్తి లేదనిన్ని బమ్మెర పోతరాజుగారు కూడ భాగవతములో వ్రాసియున్నారు కనుక మనము యింతటితో తృప్తిచెందక యింకెవరిచేత భాగవతము భగవద్గీత మొదలగు గొప్పగ్రంథముల సారాంశములను హరికథారూపములుగా విని భగవంతుని కృపకు పాత్రులమగుదుమని కోరుచున్నాను

మల్లవరపు వెంకటకృష్ణరావు,
మదరాసు.

కడలూరు వలవానూరులో 144 సెక్షను

కడలూరు, జనవరి 15 —

వలవానూరు కాంగ్రెస్‌కమిటీ రద్దుచేయబడినది జాతీయపతాకలను పోలీసులు లాగుకొనిరి. బాలసుబ్రహ్మణ్యచెట్టియారు, దొరస్వామిఫార్ చక్రవర్తి ఆచారి, సారంగపాణిపిళ్లై మున్నగువారిపై 144 సెక్షను ప్రయోగింపబడెను. (ఫ్రీ ప్రె)

పెద్దాపురంతాలూకా

144 శెక్షను

శ్రీయుత చల్లా సుబ్బారాయుడుగారు (పెద్దాపురం)

శ్రీయుత సాగిరాజు సత్యనారాయణరాజుగారు (రాయవరం)

ఉభయులకు ఈదినం పెద్దాపురంలో ఇండియన్ పీనల్ కోడ్డు సెక్షను 144 ప్రకారము నోటీసులు జారీచేసినారు (జ. వి.)

యం. యన్. రాయిగారి శిక్ష తగ్గింపవలెననుట

కార్మికజనతీర్మానము

నాగపూరు, జనవరి 15:—

యం యన్. రాయిగారికి అతికఠినమైన శిక్ష విధింపబడినందులకై ఆక్షేపించుచు నాగపూరు బట్టు నేత మిల్లుల కార్మికులు బహిరంగసభ చేసిరి. ఆర్. యస్ మాయికరుగారు సభాధ్యక్షత వహించిరి కార్మికసంఘ నాయకుల నిర్బంధించుచున్నందులకై కార్మికసంఘములు గట్టిగా ప్రతిఘటించి ఆందోళన చేయవలయునని యీ ఫిబ్రవరి 4 తేదీన అఖిలభారత కార్మికసంఘదినమును జరుపవలయునని అయ్యరుగారు చెప్పెను (అ. ప్రె)

వ్యాయామక్రీడలు

రాజధాని పోటీ డ్రాయగుట

పాలయ్య, గోపాలన్‌గార్ల అద్భుతప్రదర్శనము

పాలయ్యగారు 143 పరుగులుచేయుట

మద్రాసు, జనవరి 16 —

చెన్నరాజధాని క్రికెటుపోటీయందు నిన్నటి హరాసంతరము పాలయ్య, గోపాలన్‌గార్లు అత్యద్భుతముగా తమ సమర్థతకొలది ఆడి పరుగులు గావించుచు ప్రేక్షకులలో ఉత్సాహమును పురికొల్పుచుండిరి పాలియ్యగారు తన జాగ్రత్తతో ఆడుచుండిరి. గోపాలన్‌గారు త్వర త్వరలో బౌండరీలను కొట్టుచుండిరి సాయం 4 గంటలకు భారతీయులు 5 గురికి 281 పరుగులు గావించియుండిరి. పాలయ్యగారు స్వయముగా వంద పరుగులకు మించిరి తరువార వీరు యిటు అటు బౌండరీలను కొట్టి ఎదిరిజట్టువారు విభిన్న బౌలరులను గావించిరి టీకాలమునకు భారతీయులు 5 గురికి 317 పరుగులు గావించియుండిరి. భారతీయులు 5 గం. తమ ఇన్నింగను 331 పరుగులతో ముగించిరి.

వీరి ఇన్నింగు ముగియగనే యూరోపియనులు విజయము గాంచుటకు 127 పరుగులు చేయవలసియుండి తమ 2వ ఇన్నింగును 5 గంటలయిన కొద్దినిమిషములకు ప్రారంభించిరి సాయం 5-30 గం పోటీ ముగియుకాలమునకు యూరోపియనులు ఒకరు అవుట్ అయి 37 పరుగులుచేసియుండిరి. అంతట పోటీ డ్రాతో ముగింపునకు వచ్చెను పోటీని డ్రాయగునటుల చేసిన పాలయ్య, గోపాలన్‌గార్లు మిక్కిలి ప్రశంసకు పాత్రులు.

పరుగుల వివరము

యూరోపియనులు 1 వ ఇన్నింగు 425 పరుగులు.
భారతీయులు 1 వ ఇన్నింగు 218 పరుగులు.

భారతీయులు 2 వ ఇన్నింగు

శివశంకరన్ (సి బి) విమర్చండు	7
మహారాజకుమార్ (సి బి) సైలరు	3
సి. కే నాయుడు (యల్. బి డబ్ల్యు) సైలరు	56
కృష్ణస్వామి సి. విబెల్. బి. సైలరు	6
ఆర్. కే రావు బి జాన్‌స్టన్	13
పాలియ్య (యల్ బి. డబ్ల్యు) బి. కిల్లిక్	143
గోపాలన్ బి. జాన్‌స్టన్	80
రామ్సింగు సి. సైలరు బి. కిల్లిక్	4
మురారి (యల్ బి. డబ్ల్యు) బి కిల్లిక్	0
జగన్నాథరావు (అవుటుకాలేదు)	1
ఎక్‌స్ట్రాలు	21
9 గురికి మొత్తము	334
యూరోపియనుల 2 వ ఇన్నింగు	
బ్రూయిన్ బి పాలియ్య	6
సైలరు (అవుటుకాలేదు)	14
వార్డు (అవుటుకాలేదు)	14
ఎక్‌స్ట్రాలు	3
ఒకరికి మొత్తము	37

* * *

పాటియాలాలో జరుగు అఖిలభారత పరీక్షపోటీలు

బొంబాయి క్రికెటు యోధులు ఆహ్వానము నిరాకరించుట

రాజకీయ పరిస్థితులబట్టి యీ తీర్మానము

బొంబాయి, జనవరి 14 —

బొంబాయియొక్క ప్రముఖ క్రికెటు యోధులు, శ్రీయుతులు, యల్. పి. జై, యల్. రాంజి, యస్ ఆర్. గోడాంచే, సి మెహతా, యస్. యస్. జోషి, గారు, ఇంగ్లాండునకు వెళ్లు భారతీయ క్రికెటు జట్టును ఏర్పరుచుటకుగాను పాటియాలాయందును, లాహోరునందును జరుపబడు క్రికెటు పోటీలందు పాల్గొనుటకు నిరాకరించిరి. భారతదేశపు ప్రస్తుత రాజకీయపరిస్థితులబట్టి వారినిర్ణయమునకు వచ్చినటుల ఊహింపబడుచున్నది.

(అ. ప్రె.)

* * *

రాష్ట్రీయపోటీలు

మద్రాసు జట్టు ఏర్పరుపబడుట

భారత కళ వివిధరాష్ట్రీయులవారికి డిల్లీలో జరుగు టెన్నిసు పదేమలందు పోటీచేయుటకు మద్రాసు తరఫున శ్రీయుతులు సి రామస్వామి, టి. బి బాలగోపాలన్, యస్. కృష్ణస్వామిగార్లు, యస్ వెంకట్రావుగారు రిర్వుగాను ఏర్పరుపబడిరని తెలియుచున్నది

తామరతైలము

డబ్బీ 1-కి 0-6-0. 2-కి 3-8-0.

తామర ఒకవిధమైన పురుగులవలన చర్మముమీదగాని, వెంట్రుకలలోగాని, లోచర్మములోగాని, గోళ్లలోగాని పుట్టవచ్చును పురుగులలోని భేదములబట్టి తామరలోను రెండు మూడుభేదములు గలవు

అమృతాంజనము డిపో,
బొంబాయి - - - మద్రాసు.

జామ్-బక్ నురుద్దుడు

జలుబు, నొప్పులు- రొమ్ము- శరీరము, అవయవములందు గల శీతలము వగైరాలనుండి త్వరలో శమనము గలుగుటకు జామ్-బక్ నురుద్దుడు

నరుకులు, బెణుకులు, కాల్పులు, వేడినీటిచే గలుగు కాల్పులు, గాయములు వగైరాలకు రుద్దకమే జామ్-బక్ నుపయోగించుడు.

దురద, చర్మమును కుహూపము చేయునట్టి వ్యాధులు వగైరాలకు నుపయోగింపుడు.

ఓషధులచే తయారుచేయబడిన ఈ జామ్-బక్ పెట్టె ప్రతి గృహమునందును నుండవలెను ఇదేప్రకారముగా నుండు వాటిని చూచి మోసపోకుడు. జామ్‌బక్ నీలుచేయబడిన పెట్టెలలోఅమ్మబడుచున్నది.

ధర రు. 1, 2-4-0.

జంతువులకొవ్వు ఇందులో దేరుటలేదని పూచీ ఇయ్యబడును.

జంబక్ Zam-Buk

శతకమంజరి (భక్తిసంపుటము)

ఆంధ్రగ్రంథమాలలో మొదటి పుస్తకము

ప్రకాశకులు కాశీనాథుని నాగేశ్వరరావుగారు

ఈపుస్తకంలో వృషాధిపశతకము, సర్వేశ్వరశతకము, దేవకీనందన శతకము, ఒంటిమిట్ట రఘుపతిశతకము, నారాయణశతకము, కాళహస్తీశ్వర శతకము, దాశరథిశతకము, రంగశాయిశతకము, రామతారకశతకము, రామచంద్రశతకము అనే పదిశతకాలు ఉన్నవి. ఒక్కొకశతకానికి దానిని విమర్శిస్తూ ప్రకాశకులు వ్రాసిన మంచిపీఠిక ఉంది. చాలా వ్రాతప్రతులతో సరిచూచి వాటిల్లోనుంచి తీసిన పాఠాంతరాలున్ను ఎక్కింపబడినవి. డిమ్మీసైజు ౨౫౯ పుటలు, మంచికాగితాలు, మేలుబైండు. వెల రు. ౧-౮-౦ అంచెకూలి కొనువారిదే. శతకములు విడిగాదొరకగలవు.

మేనేజరు,
ఆంధ్రగ్రంథమాల, 6-7, తంబుశెట్టివీధి, జార్జిటౌన్, చెన్నపురి.

ధమ్మపదము (వచనము)

గ్రంథకర్త: శ్రీ కిళాంబి రంగాచార్యులుగారు, యం. ఏ., యల్. టి.

ఈ పుస్తకం ఆంధ్రగ్రంథమాలలో ఏడవది. బౌద్ధధర్మమతసారమైన ధమ్మపదం అనే పుస్తకానికి అనువాదం ఇది. 'అహింస' ముఖ్యధర్మం అన్న విషయం ఈ పుస్తకంలో చక్కగా వివరింపబడింది. మఱిన్ని కొన్ని గొప్ప ధర్మాలు విశ్వకల్యాణమున కుపకరించునవి—ఇందు ప్రతిపాదింపబడినవి. ధర్మజిజ్ఞాసువులు తప్పక చదువవలసిన పుస్తకం ఇది. ప్రతులు కొలదిగనే ఉన్నవి. క్రౌనుసైజు పుటలు ౧౫౦, వెల రు. ౦-౧౦-౦.

మేనేజరు—ఆంధ్రగ్రంథమాల, నెం. 7, తంబుశెట్టివీథి, మద్రాసు.

డబ్బీ 1-కి 0-6-0. తామరతైలము 12-కి 3-8-0.

తామర ఒకవిధమైన పురుగులవలన చర్మము మీదగాని, వెంట్రుకలలోగాని, లోచర్మములోగాని, గోళ్లలోగాని పుట్టవచ్చును పురుగులలోని భేదములబట్టి తామరలోను రెండు మూడుభేదములు గలవు

గుర్తులు —చురద, ఉంగరములవంటి చుట్లు, పొక్కులు, రసి కాఱుట, వెంట్రుకలు ఊడిపోవుట మొదలగునవి, కొంచెముగా లేచి శరీరమం దంతట వ్యాపించి నిద్రపట్టని జలదేర్పడును. ఒకసారి పరిశీలించిన నిజము తెలియగలదు

మోహినీతైలము

5 తు॥ నూనె గల సీసా 1-కి రూ. 0-12-0

స్త్రీపురుషులు వాడుటకు యోగ్యమైనది

ఇది మనఃపరిశ్రమము జేయు విద్యార్థులు, స్టెడెర్లు, ఉద్యోగస్థులు మొదలగువారికి సుఖనిద్ర, విశ్రాంతి నిచ్చును. ఈ తైలమునందు గల కమనీయమగు సువాసన చెప్పనలవిగాదు. తలలో చుండును పుట్టనియ్యదు దీనియందు మనోహరమగు సువాసనద్రవ్యములను చేర్చి తయారుచేయించి చేలకొలది సీసాల నిక్రయించిరి. నిజము చేయోల, ఒకసారి పరిశీలించిన, నిజము తెలియగలదు.

డబ్బీ 1-కి వెల రు. 0-2-0 దంతచూర్ణము 2-కి రు. 1-4-0

ఈ దంతచూర్ణముతో పండ్లు తోముకొనిన [illegible] పండ్లు గట్టిపడును చిగుళ్లు [illegible] కాలకుండును. నోట దుర్గంధము లేక యుండు [illegible] పండ్లు ముత్యములవలె [illegible] సర్వసాధారణముగ వాడుటకు దగియున్నది

బొంబాయి, అమృతాంజన్ డిపో, మద్రాసు.

వార్తావళి

దేశీయవార్తలు

నాగేశ్వరరావు పంతులుగారికి $7\frac{1}{2}$ నెలలు విడిపైదు విధింపబడెను 9
బొంబాయిలో త్రెల్వెగారిని మరికొందరిని కొన్నిమరణములపై విడుదల చేసిరి 6
గోదావరి జిల్లాబోర్డు అధ్యక్షులు అరెస్టు చేయబడిరి 5
కాశ్మీరమునందు జమ్మూలో తుపాకుల కాల్పులు 10
కస్తూరీబాయి గాంధిగారికి $1\frac{1}{2}$ నెలలు శిక్ష విధించబడెను. 6

విదేశవార్తలు

మంచూరియా నాక్రమించుటకు రాజ్య కాంక్ష లేదని జపాను ప్రకటన. 9
ఫ్రాన్సువార్తలు 8
యూరోపియనునకు లారీ దెబ్బలు 12
ఆర్గురు స్త్రీలు అరెస్టు చేయబడిరి. 9



ఆంధ్రపత్రిక

1932 సం॥ జనవరినెల 16-వ తేది

శనివారము

సందేహము

విల్లింగుడను ప్రభువుగారు ధైర్యమును నిశ్చయమును జూపుచు, యువకుల కన్నను ఎక్కువదార్ఢ్యము గనుబఱచి ప్రభుత్వప్రతిష్ఠను ద్విగుణీకరించినందుకు, మార్నింగుపోస్టుపత్రిక మిగుల సంతసించుచున్నది. ఇతర కన్సర్వేటీవుపత్రికల వలె ఈపత్రికయు నిర్బంధప్రయోగమును శ్లాఘించుచున్నది. కాని, యిరుతటితో నీపత్రికకు సంతృప్తి కలుగలేదు. ఒక వంక కాంగ్రెసు నడచివైచుచు, వేరొక వంక, బాధ్యతను ప్రవేశపెట్టుట ఏమి న్యాయమని ఈపత్రిక బయలుదేరుచున్నది. ఈపత్రికకు సంపూర్ణనిర్బంధము మాత్రమే గావలయును గాని, దానితో సంస్కరణములను జతజేర్చుట ఏమాత్రము పనికిరాదు. ఇండియామంత్రిగారు మాత్రము నిర్బంధములను ప్రయోగించుచున్నను, సంస్కరణములను ప్రవేశపెట్టదలచుటలో అసంగత మెద్దియు లేదని, చాటిరి. మార్నింగుపోస్టుపత్రిక కీవిషయమై నమ్మక మేర్పడకున్నది. హిందూదేశము నందెల్ల బలమగు కాంగ్రెసునుండి మంత్రులను నియమింపవలసివచ్చు ననియు, ఇట్టిచర్య రాజభక్తికరులకు చాల నిరుత్సాహము గలిగించుననియు, మార్నింగు పోస్టు విచారించుచున్నది. నిర్బంధప్రయోగమునందు ఎట్టిశక్తి యుండగూడ దని, ఈపత్రిక కోరుచున్నది. భారతదేశనాయకులు నిర్బంధములను విడనాడి, పూర్తి సమాధానమార్గము నవలంబింపవలయు నని, గోరుచుండ, మార్నింగు పోస్టు పత్రిక పూర్తినిర్బంధమార్గము నవలంబింప గోరుచున్నది.

మార్నింగుపోస్టువాదము ఎంత తీవ్రముగనున్నను, దీనియందు సత్యము లేకపోలేదు. ఏలన, నిర్బంధములను సమాధానమును పరస్పర అసంగతములు. నిర్బంధ వాతావరణములో విశాల సంస్కరణములు పెరుగుదజాలవు. అవలంబింపదలచిన, ఈరెంటిలో నేదియో యొక్కమార్గముగే అవలంబించుట మేలుగాని, రెండు జరపుచ్చుట, నిరుపయోగము. అందును మార్నింగుపోస్టు భీతిజెంద నక్కరలేదు. రాజోపాయ సంస్కరణము లొనరించు బాధ్యత నిస్సారముగ నుండుటగాని, దీనిని ప్రసాదించుటవలన హిందూదేశమునకు కలుగిబోవు మేలంతగ నుండదు. మినహాయింపులు, రక్షణలమధ్య బాధ్యత నామమాత్రమగును. కాని, ఇంగ్లండునందును ఇతరదేశములందును కూడ, నిర్బంధ ప్రయోగము గూర్చి విముఖత ప్రబలుచున్నటులు యూహింప నవకాశము గలదు. ఇండియా మంత్రిగారు గావించిన ప్రసంగము గూడ, యిట్టి విమర్శకులను తృప్తిపరుచు నిమిత్తమే కావింపబడెనని ఎంచవచ్చును. ప్రభుత్వమువారు నిర్బంధముల విషయమున తొందరపడలేదని తెలుపుటకు, వీరు చాల తంటాలుపడిరి. కాని, వీరి వాదము విమర్శకుల కేమాత్రము తృప్తి నొసగునని తోపదు. సుప్రసిద్ధకవియు, తత్త్వవేత్తయు నగురోమెయిర్‌రోలెండు గారు, మహాత్ముని నిర్బంధపుపట్ల ప్రపంచమంతయు అసమ్మతి జూపవలయు నని, కోరియుండిరి. మొత్తము మీద నాగరికప్రపంచ మంతయు, హిందూదేశసమస్యగూర్చి యోచించుచున్నదనియు, పరిస్థితులను జాగరూకతతో పరిశీలించుచున్నదనియు, తలంప నవకాశము గలదు. మహాత్ముని ప్రవాస మంపవలయు ననియు, వారికి మరణదండనను గూడ విధింపవలయు ననియు కొందరు చేసినసూచనలు, వెంటు పుట్టించుట వింత గాదు.

ప్రస్తుతసమయమున మార్నింగు పోస్టు సూచించిన పూర్ణనిర్బంధములు గాని, ఇండియామంత్రిగారు సూచించిన సమాధాన నిర్బంధపద్ధతుల కలగలుపు గాని, పరిస్థితులను చక్కబఱచుటకు మారుగ, వానిని మరింత సంక్లిష్టము గావించుటకు మాత్రమే తోడ్పడు నని, విదితమగుచున్నది. జస్టిసుపక్షాభిప్రాయములను వెల్లడిజేసెడి జస్టిసుపత్రిక గావించినహితవు జూచిన, సంపూర్ణసహకారవాదులకు గూడ నిర్బంధవిధాన మెంతటి రోత బుట్టించుచున్నదో గ్రహింప వీలగును. జస్టిసుపక్షనాయకులగు డా॥ బి. ఎ. రామస్వామి మొదలిగారును, సర్ పాత్రోగారును, కాండుకేబిలు కమిటీలలో సభ్యులుగ గూడ నియమింపబడిరి. అయినను ప్రస్తుతనిర్బంధముల మధ్య, కమిటీల కార్యక్రమము తిన్నగ నెరవేరునా యను సందేహమును జస్టిసుపత్రిక వెలిబుచ్చెను. కాండుకేబిలు కమిటీలకు తోడ్పడవలయు నని, ఈపత్రిక ప్రజల నొకవంక గోరుచు, వేరొకవంక, పాలకుల కీకిందిహితవు నొసగుచున్నది.

"పోలీసువారు ప్రయోగించెడి ప్రతి లారీప్రహారము ప్రభుత్వమువారిని బలపరచుచున్న అనేకులకు వారి సదుద్దేశ్యము అపట్ల అవిశ్వాసమును గలిగించును ప్రభుత్వమునకు తోడ్పడదలచువారికి కష్టదశ ఏర్పడును. దేశమునందలి అనేకభాగములనుండి పోలీసువారు అధికబలప్రయోగమును ప్రదర్శించుచున్నటుల వార్తలు దెలుపుచున్నవి. కొన్నిప్రదేశములలో వాలంటీరులు హతులయిరి. పలువురు వికలాంగులయిరి. నియమరహితమగు బలప్రయోగ నిదర్శనములు ప్రజల మనములలో శాశ్వతపరితాపమును మిగుల్చును. కాలము గడచిన పిమ్మటగూడ వీనిని మరచిపోవ వీలుండదు. ఇన్నిసంవత్సరములు గడచినను, జలియన్‌వాలాసంఘటనమువలన గలిగిన మనస్తాపము తొలగలేదు. ప్రజలు న్యాయముగ నిర్వహింపదగు స్వదేశీ ప్రదర్శనముతోగూడ జోక్యము కలుగజేసికొనుటవలన, పాడులకు తీరని యిబ్బంది గలుగుచున్నది. ఈ విషయముగూర్చి ప్రభుత్వమువారి రీతటి పట్టుదల జూపుటకు కారణ మేమియో, శాసన బద్ధులగు ప్రజలు గ్రహింపజాలకున్నారు. ప్రజల సహాయము నిందు మూలమున బడయవచ్చునని తలంచుటకు వీలు లేదు. బలప్రయోగ ప్రదర్శనముమూలమున "లా" యొక్క గౌరవమును రక్షింప వీలులేదు. ప్రస్తుత సందర్భములలో ఆర్డినెన్సులొసగిన అధికారమును ఉపయోగించుటలో మంగుల జాగరూకతతో మెలగవలయు నని, ప్రభుత్వమువారిని కోరుచున్నాము"

కమిటీల నియామకము గూర్చి వ్రాయుచు, "స్థానికాధికారులు వివిధ ఆర్డినెన్సులను పాలించు పద్ధతి, ప్రభుత్వమునకు ప్రజలసహకారమును చేకూర్చుటకు ఏమాత్రము తోడ్పడదు," అని జస్టిసుపత్రిక సూచించెను. ప్రభుత్వమునకు పూర్తిగ సహాయము సలుప నుద్యక్తులైన మితవాదు లేమి, జస్టిసుపక్షమువారేమి, సంస్కరణములనివారణను సాగించుటకు అనుకూలవాతావరణము లేదనియు, నిర్బంధప్రయోగ మిందుల కేమాత్రము తోడ్పడ దనియు, చాటుచుండ, పాలకులు వీరిహితవును నిరాకరించుటవలన, ఎట్టిలాభము చేకూరజాలదు. హిందూదేశమును సమాధానపరుప దలచిన, నిర్బంధప్రయోగమును విరమించి, పూర్తిసమాధానమార్గమును అనుసరించుట మేలుగాని, ఒకవంక నిర్బంధములను, వేరొకవంక సంస్కరణములను జతజేర్చుట నిరుపయోగము. ఇట్టిహితవు సహకారాభిలాషులే యొసగుటచే, దీనిని తృణీకరింప వీలు లేదు. అయినను ప్రస్తుత విషమసమయమున, మితవాదుల హితవాక్యములు కూడ పాలకులకు రుచించునని తలంప వీలు లేదు. నిర్బంధప్రయోగముకు తామే సంపూర్ణ బాధ్యులమని, పాలకులు దెలుపుచు, అనుకూలమగు సహాయము వారు నిరాకరించుట సంభవించుచున్నది.

పత్రికలు: వార్తానిరోధము

వివిధరాష్ట్రములలో పత్రికలపై నిరోధపు టుత్తరువులు విధింపబడుచున్నవి. చెన్నరాజధానిలో స్పష్టమగు నుత్తరు వింతవరకు ప్రకటింపబడలేదు. ఏవార్తలను ప్రకటింపవచ్చునో, ఏవార్తలను ప్రకటింపగూడదో ఖండితముగ దెలిపెడి యుత్తరువులు ప్రకటింపబడలేదు. ఈకారణముచే, పత్రికలు సందిగ్ధావస్థయందు మునిగియున్నవి. బొంబాయిలోను, బెంగాలు రాష్ట్రములోను, పత్రికలు ప్రచురింపదగిన సమాచారమును, ప్రచురింపగూడని సమాచారమును, ప్రభుత్వమువారు విపులముగ దెలిపిరి. ఇందువలన ప్రభుత్వహృదయమును గ్రహించుటకు కొంతవరకు వీలగును. అలహాబాదుజిల్లా మేజిస్ట్రిటుగా రీవిషయమై ప్రచురించిన యుత్తరువులో బొంబాయి ప్రభుత్వమువారి యుత్తరువుల ననుసరింపవలయునని గోరిరి. కాని, వీరు కొంచెము భేదాభిప్రాయము మాత్రము దెలుపుచున్నారు. బొంబాయిప్రభుత్వమువారును, బెంగాలు ప్రభుత్వమువారును సత్యాగ్రహములో పాల్గొనువారి పటములను ప్రచురింపగూడదని, ఖండితముగ దెలిపిరి. కాని, అలహాబాదుజిల్లా మేజిస్ట్రిటుగారి యుత్తరువు గూడ పటముల ప్రకటనమును నిషేధించుచున్నదనియే చెప్పవచ్చును. లారీ ప్రయోగపుపటములను ప్రకటింపగూడదని, వీరి యుద్దేశ్యము. లారీప్రయోగమువలన దెబ్బలు తగిలెడివారి పేర్లను ప్రచురింపవచ్చునుగాని, వానిసత్యతను రూఢికరనుగొనిన పిమ్మటనే అటుల చేయవలయు నని, మేజిస్ట్రిటుగారు దెలిపిరి. సత్యమును కనుగొనుటకు మార్గమేమి? దెబ్బలు తగిలినవారు వైద్యాలయముల లోకి గొంపోబడుచో, అక్కడివారు వెలుపలకు సమాచారము దెలుప వీలు లేకుండ నిషేధింపబడుచున్నది దెబ్బలు తగిలెడి చోటులకు వెడలి కనుగొనుటకు వీలుండదు. అటుల వెడలువారు అక్రమ సంఘసభ్యులుగ నెంచబడుదురు. ప్రభుత్వమువారు వివరములన్నిటిని వెంటనే ప్రకటించుచో, గ్రహింప వీలగును. కాని ఇంతవరకు వారిందులకు బూనుకొనలేదు. ఇతరులు దెలిపెడివార్తలు అసత్యములని అధికారులనుచుందురు. కోర్టులలో కేసుకు సంబంధించిన ముద్దాయిల స్టేటుమెంటులను ప్రచురింప వీలులేదని సూచింపబడెను. కోర్టులలో దాఖలయిన స్టేటుమెంటులను ప్రచురించుట కింతవరకు వీలుండెను. ఇకముందు అట్టి సౌకర్యము గూడ తీసివేయబడును. వివిధరాష్ట్రములలో పత్రికలగూర్చి పంపుచున్న ఉత్తరువులలో స్వల్పభేదములు గనుపించుచున్నవి. చెన్నరాజధానిలో సందిగ్ధముగ ఉత్తరువు గావింపబడుటచే, పత్రికల కేసంగతియు తిన్నగ దెలియకున్నది. ఇంతకన్నను ఇండియాప్రభుత్వమువారే, ప్రకటనయోగ్యము లగు వార్తలను, నిషిద్ధవార్తలను వివరముగ దెలిపి ప్రకటనగావించుట, యవసరమని తోచును. విచారణ లేకుండ పత్రికలు శిక్షింపబడునపుడు, స్పష్టత యధికముగ నుండవలయును. మరియొకసంగతి గూడ గలదు తంతివార్తలద్వారా పంపబడువార్తలు సామాన్యముగ ప్రభుత్వమువారిచే పరిశీలింపబడుచుండును. అయినను ఇట్టి వార్తలను ప్రచురించునపుడు గూడ పత్రికలపైననే బాధ్యత మోపబడుచున్నది పరిశీలనాధికారము గల అధికారులే, ప్రచురింపదగినవార్తలను నిర్ణయింపవచ్చును. ప్రస్తుతసమయమున తంతివార్తాప్రచురణమువిషయమునగూడ సందేహములు దొలగుట లేదు. ఈకారణముచే, ఆర్డినెన్సులను, వీనిక్రింద వెలువడుచున్న ప్రభుత్వపు టుత్తరువులను అనుసరింప నెంచినవారికి గూడ, ఏసంగతియు దెలియకున్నది. ఇట్టి వార్తానిరోధము అపూర్వమై యొప్పుచున్నది. ఇందువలన ప్రజలలో వదంతు లనేకములు ప్రబలి, ఉద్రేక మతిశయింప గలదు. వార్తాప్రకటనము స్వేచ్ఛగ జరుగుట కవకాశముండుట, పాలకులకుగూడ లాభకరమగును. పత్రికాస్వాతంత్ర్యముపైననే, ఏదేశము నందయినను పరిపాలనాసౌస్థవ మాధారపడియుండును. హిందూదేశమునందు మాత్రము ఈసూత్రము గౌరవింపబడకున్నది.

మంచూరియా: నూతనరాజ్యాంగము

కూటరువార్తల ప్రకారము, ఫిబ్రవరి పదకొండవ తేదిని, మంచూరియాయును, మంగోలియనులో కొంతభాగమును కలసి ప్రత్యేకరాజ్యముగ ప్రకటింపబడు నని, తెలియుచున్నది. దీనికి అధ్యక్షులును, కార్యనిర్వాహకోద్యోగియు ఏర్పడెదరు. నూతనమంచూరియారాజ్యము జపాను రక్షణక్రింద నుండునని సూచింపబడెను. ఇట్టిరాజ్యమును స్వతంత్రరాజ్య మనుటకు వీలులేదు. మంచూరియాను జపాను కలుపుకొనుట కిది యొకమార్గ మగును. మంచూరియా పరిపాలనము సౌస్థవముగ నేర్పడునటకు, జపాను యాజమాన్య ముండుటయు, ఆపిమ్మట నదతొలగుటయు చ్చవచ్చును. కాని, ఇట్టి యూహ కాధారము గరుపింపదు. ఇంపీరియల్ జాతు లేదయో యొక మిషపై ఆక్రమించెడి ప్రదేశములకు పిమ్మట స్వేచ్ఛవిచ్చుట సామాన్యముగ జరుగదు. జపానుచే ఆక్రమింపబడిన మంచూరియాకు స్వాతంత్ర్యవాగ్దాన మొసగబడినను, అది త్వరలో చెల్లింపబడు నని తోపదు. చీనా-జపాను పోరాటమునకు ఫలిత మేమయ్యెను? జపాను మంచూరియాను శాశ్వతముగ వశపరచికొనుట సంభవించెను. కొరియాను ఇంతవరకు విడువని జపాను, మంచూరియానుత్వరలో విడుచునని భావించుటకు వీలు గనుపింపదు. ఇంగ్లండులోని జపాను రాయబారి మాత్రము, మంచూరియా నాక్రమించు నుద్దేశ్యము జపానుకు లేదనియు, తొమ్మిదిజాతుల ఒడంబడికయొక్క సూత్రములను, బహిరంగప్రవేశపు వాక్కును జపాను కాపాడ దలచెననియు, జెప్పిరట. మొత్తముమీద మంచూరియా చీనానుండి విడిపోయె నని చెప్పవచ్చును. ఆపిమ్మట మంచూరియా స్థితి ఎటులుండునో ఇప్పుడప్పుడే ఊహింప వీలులేదు. మంచూరియాలో వివిధదేశములవారును ప్రత్యేకపుహక్కులను లాభములను బడసెదరనియు, జపాను మాత్రము జయించిన కారణముచే ఎక్కువ లాభమును బడయుననియు, నమ్మట కవకాశము గలదు. మంచూరియా ప్రత్యేక రాజ్యముగ నేర్పడిన పిమ్మట, త్వరలో స్వాతంత్ర్యము బడయుటమాత్రము జరుగబోదు. జపాను పరిపాలనము క్రింద, మంచూరియా పరాధీన దేశముగ నిలిచియుండును, ప్రస్తుత వైఖరి తెలుపకయే తెలుపుచున్నది. మంగోలియాకూడ ఇటులనే పరాధీనభాగమై, చీనానుండి తొలగింపబడును మరికొంతకాలమునకు చీనాగూడ పరాధీనదేశముగ మారునో వింత యుండదు. ప్రస్తుతస్థితి బట్టి వార్తకయినను విషాదము గలిగింపకమానదు చీనా-జపాను పోరాటము నాపజాలని నానారాష్ట్రసంఘపు నిస్సహాయస్థితి బయల్పడెను. ఇట్టిపరిస్థితులలో, ఆయుధ విసర్జనసమావేశ విజయముగూర్చి గాని, ప్రపంచశాంతిరక్షణగూర్చిగాని, ఆశపడుటకేమి అవకాశముండును? నానారాష్ట్రసంఘమును విషమపరీక్ష ఎదుర్కొనెను. ఈపరీక్షలో నానారాష్ట్రసంఘము తీరని యపజయముగాంచెను. ప్రపంచమునందింకను బలహీనజాతులకు స్థానము లేదనియు, బలముగల జాతుల ఇచ్ఛను నిరోధించుట కెట్టినాధనము లేదనియు, విదితమగుచున్నది. బెల్జియముపైకి జర్మనీ విజృంభించినపుడు, యూరపుఖండము తల్లడిల్లెను. బలహీనజాతుల సంరక్షణ నిమిత్తము ఘోర సంగ్రామము వెనుక జరుపబడెను. కాని, చీనా-జపాను పోరాటపు ఫలితముజూచిన, పూర్వోపద్రవ మింకను నిలిచియేయున్నదని తేలుచున్నది. జర్మనీ బెల్జియము నాక్రమింపకుండ, వినుకవివిధజాతులవారును గలసి నివారింపగలిగిరి. కాని, జపాను మంచూరియా నాక్రమింపకుండ, ఏజాతియు ఆటంకపరుప లేకపోయెను. అందుచే, ప్రపంచమునందు మరింత నిరాశ ఏర్పడక మానదు.

లాసానీసమావేశము

లాసానీ సమావేశములో పరిష్కారమునకు వచ్చుసమస్యల గూర్చి అధికారులును అనధికారులునుగూడ యోచించుచున్నారు. ఈసమావేశము జరుగువరకు, బ్రిటీషుప్రభుత్వమువారు తమయుద్దేశ్యమును దెలుపజాలరని, మాక్డనాల్డుగారు దెలిపిరి. అనధికారులు మాత్రము తమ యభిప్రాయములను దెలుపుచున్నారు. లేటనుగారు, నష్టపరిహారములను పూర్తిగ దొలగింప వీలులేదని తెలిపిరి. మెయినార్డు కీన్సుగారు న్యూస్టేట్సుమెను పత్రికకు వ్రాయుచు, లాసానీ సమావేశము ముఖ్యసూత్రములను మాత్రము నిర్ణయించి ఆరుమాసములో వివరములను పూర్తిజేయవలయు ననియు, ఈమూలమున సఖ్య మేర్పడు ననియు, దెలిపిరి. ఇటలీదేశపు ఆర్థికవేత్తలు లండనుకు వచ్చి, బ్రిటీషువారితో ఈ విషయమును గూర్చి చర్చించిరి. ఫ్రాన్సులో ఆర్థికమంత్రితో గలసి వీ రీవిషయమును చర్చించినటుల దెలియుచున్నది. 25 వ తేదిని లాసానీ సమావేశము జరుగునని యూహించుచుండగ, ఫ్రెంచివారు మరల వాయిదా గోరెదరని తెలియుచున్నది. సమావేశ మెప్పుడు జరిగినను, జర్మనీనష్టపరిహారములనసలే దొలగింప గోరుచున్నపుడు, బేసిల్ బ్యాంకరుల సమావేశము వారు జర్మనీ యికమీద వీనిని చెల్లింప జాలదని ఖండితముగ తెలుపుచున్నపుడు, చెల్లించి తీరవలయు నని పట్టుబట్టుటవలన లాభముండునా యని, వివిధజాతుల వారును యోచింపవలయును. జర్మనీ అడుగున బడిపోవుచో, దానితో పాటు ఇతర పాశ్చాత్యదేశములుగూడ అడుగుకు పోవు నను భీతిగలుగకమానదు.

చెన్నపురి కాంగ్రెసు ద్వితీయసర్వాధికారికి శిక్ష

శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారికి 6 మాసములు విడిపైదు రు 250 జుర్మానా

(ఎగ్మూరు కోర్టులో విచారణ జరిగెను)

చెన్నపురి కాంగ్రెసుసంఘముల ద్వితీయ సర్వాధికారియును, ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు నేటిదినము ఎగ్మూరు పోలీసుకోర్టునందు శ్రీ కాస్టిలినోగారిచే 1932 సం॥ 5 వ ఆర్డినెన్సు క్రింద విచారింపబడి మొత్తము $7\frac{1}{2}$ మాసముల విడిపైదు విధింపబడిరి శ్రీ పంతులుగారు నిన్నటి దినము గిడ్డంగివీధియందు విదేశవస్త్ర బహిష్కరణాది కాంగ్రెసు ఆదేశముగల కరపత్రములను పంచిపెట్టుచుండగా పోలీసువారు అరెస్టుచేసి నిన్నటిదినము నేలరోపణ గావించి నేటివరకును రిమాండులో నుంచిరి నేటి ఉదయము 11-30 గంటలకు ఎగ్మూరుకోర్టులో శ్రీ కాస్టిలినోగారి సమక్షమున విచారణ ప్రారంభమయ్యెను.

నేరారోపణపత్రము

కోర్టు భవనములోనికి ముఖ్యులగువారిని తప్ప మిగిలినవారిని రానీకుండ పోలీసు బందోబస్తు గావించిరి.

వచ్చినవారిలో శ్రీమతి ఆదంబ రుక్మిణమ్మ శ్రీ గద్దె రంగయ్యనాయుడు, బొబ్బిలి సన్నాధజాను, పి వెంకటరంగంనాయుడు, పి భక్తవత్సలం, విన్నస్వామి అయ్యంగార్లు ప్రభృతులు కలరు. 11-30 గంటలకాగానే మేజస్ట్రీటుకోర్టు హాలునందొక ప్రక్కబల్లపై ఆసీనులైయున్న శ్రీ నాగేశ్వరరావుపంతులుగారిని పిలిచి తమ కెదురుగా శోక కుర్చీపై కూర్చుండజేసిరి. శ్రీ నాగేశ్వరరావుపంతులుగారు శుద్ధఖాదీ శుద్ధరువస్త్రములను, ఖద్దరుటోపిని ధరించి, యుండిరి.

మేజస్ట్రీటు — మీపై గావింపబడిన నేరమిదిగో మీకు చదివి వినిపింతును మీరు లేచి నిలువబడెదరా?

శ్రీ పంతులుగారు — అలాగే (అని లేచి నిలువబడిరి) పిదప మేజస్ట్రీటుగారిట్లు చదివిరి. "7-1-32 తేదీ సోర్టు సెంటు జార్జిగడటునందు అశాస్త్రీయ సంఘములుగ ప్రకటింపబడిన మద్రాసు ఆంధ్ర జిల్లా కాంగ్రెసుసంఘము, నగర బహిష్కరణ కాంగ్రెసుసంఘము, చెన్నపురి తెలుగువాడు కాంగ్రెసు సంఘములకభ్యులుగా నున్నట్లు కె. నాగేశ్వరరావు పంతులు అనుమాపై నేర మారోపణగావింపబడినది. సదరుసంఘముల సహాయార్థముగాని, వాని ఉద్దేశములు నెరవేర్చుటకుగాని మీ రేమియు మాటాడరాదు ఏపనిని చేయరాదు అనుచు పోలీసు కమిషనరుగారు మీకు నోటీసు నిచ్చి యుండినను, 8-1-32 తేదీన పత్రికలో, కరపత్రములు జారీచేయబడినవి [illegible] మ్నము [illegible]

బజారురోడ్డులందు విదేశవస్త్రము లమ్ముడుకాణములందు తావుల వీధిలో తిరుగుచు, దుకాణములలోనికి ప్రవేశించుచుండు ప్రజలను నిరుత్సాహపరచుచు, శాసనాతిక్రమణముగా వింపవలెననియు, విదేశవస్త్రములను బ్రిటిషువస్తువులను బహిష్కరించి మద్యపుకాణములవద్ద పికెటింగు జరుపవలసినదనియు, శాసనోల్లంఘనోద్యమ కార్యక్రమమును తొలసాగింపవలసినదనుచు విజ్ఞప్తిగల కరపత్రములను పంచిపెట్టుచు ప్రజలను నిరుత్సాహపరచినందులకై 1932పం॥పు 5 వ ఆర్డినెన్సు 3-బి సెక్షను క్రింద నేరమును గావించి, 4వ సెక్షను ననుసరించి శిక్షార్హులై యున్నారు"

"ఆర్డినెన్సులను అతిక్రమించితిని"

మేజస్ట్రేటు:—పైనేరమును మీ రంగీకరించుచున్నారా?

శ్రీ కా. నా. రావు పంతులుగారు:—ఆర్డినెన్సులను ఉల్లంఘించితిని.

మేజ:—ఔను. మీరు నేరము నంగీకరించి దోషి నని వాదించుచున్నారా లేక నిర్దోషి ననుచున్నారా?

శ్రీ పంతులుగారు:—ఆర్డినెన్సు నుల్లంఘించితిని నే నంగీకరించుచున్నాను.

మేజ:—మీ రీనేరము నంగీకరించుచున్నారని నే నూహింపవచ్చునా?

శ్రీ పంతులుగారు:— కాంగ్రెసు ఉద్దేశ్యాసారము నేను కరపత్రములను పంచిపెట్టినది యథార్థము నే నెవరికిని ప్రబోధము గావింపలేదు. ఎవరిని కాని నిరుత్సాహపరుపలేదు.

మేజ:— ఆర్డినెన్సులను ఉల్లంఘించితి ననియే మీ వాదము.

శ్రీ పంతులుగారు:—అవును.

మేజ:—దోషి నని గాని నిర్దోషి నని గాని ఏవిధముగను చెప్పుటకు మీరు సంసిద్ధులై యుండలేదు?

శ్రీ పంతులుగారు:—లేదు.

మేజస్ట్రేటుగారంతట శ్రీ నాగేశ్వరరావు పంతులుగారిని కూర్చుండ నియోగించి ప్రాసిక్యూషను తరఫు సాక్షులను విచారించిరి.

ప్రాసిక్యూషను సాక్షులు

సబ్ ఇన్‌స్పెక్టరు సయ్యదు (ఫ్లవర్ బజారు పోలీసు స్టేషను) గారు సాక్ష్య మొసంగుచు 15-1-32 తేది మధ్యాహ్నము 1-55 నిముషములకు ముద్దాయి వైనాబజారు రోడ్డునందు విదేశవస్త్రదుకాణములకెదురుగా చనుచుండగా తాను చూచితి ననియు, వారివంట నొకచిన్న ప్రజల గుంపుండె ననియు, బ్రిటిషు వస్తు బహిష్కరణము, శాసనోల్లంఘనము మొదలగువాని నాచరింపవలసినదిగ విజ్ఞప్తిగల తమిళ కరపత్రములను పంచిపెట్టుచుండి రనియు, తాము ముద్దాయిని సమీపించి ఆర్డినెన్సుక్రింద వారు నేరము గావించుచున్నారనియు, అట్లొనర్చినచో అరెస్టుచేసెదమని చెప్పితిమనియు, అందులకువారు అరెస్టుచేయబడుటకు సిద్ధముగానే యున్నామని రనియు అందుపై వారిని అరెస్టుచేసితి మనియు చెప్పిరి.

అపరాధశాఖ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ కస్తూరి అయ్యంగారు సాక్ష్య మొసంగుచు 8-1-32 తేది కమిషనరుగారి ఉత్తరువును తాము శ్రీ నాగేశ్వరరావు పంతులుగారిపై జారీచేసితి మని పల్కిరి. శ్రీ పంతులుగారు సాక్షులను తా మేమి ప్రశ్నల నడుగదలంప లేదనిరి.

రెండవ సాక్షి తన సాక్ష్యమును ముగించిన వెనుక ప్రాసిక్యూటింగు ఇన్‌స్పెక్టరు తిరిగి వారిని మరల ప్రమాణముచేయించి మరొక ప్రశ్న నడిగెను:—

ప్రా. ఇన్‌స్పెక్టరు—శ్రీ. సత్యమూర్తిగారి యనంతరము చెన్నపురమునకు కాంగ్రెసు సర్వాధికారి ఎవరు?

సాక్షి:—శ్రీ కా. నాగేశ్వరరావుగారు.

ప్రా. ఇన్‌స్పెక్టరు:—ఆ విషయము 9-1-32 తేది "స్వరాజ్య" పత్రికయందు ప్రచురింపబడినదా కదా?

సాక్షి:— అవును.

మేజ:— (శ్రీ నా. రావుపంతులుగారి నుద్దేశించి) శ్రీ సత్యమూర్తిగారి విముక్తి మీరు కాంగ్రెసు సర్వాధికారి యనుట నిక్కువమేనా?

శ్రీ పంతులుగారు—అవును.

మేజ—మీరేదైన వాఙ్మూలము గావింతురా?

శ్రీ పంతులుగారి వాఙ్మూలము

శ్రీ నాగేశ్వరరావు పంతులుగారు— కొలది కాలము మాత్రము చెప్పదలచితిని. నేను ఆర్డినెన్సుల నుల్లంఘించితిని స్వదేశ పరిశ్రమలను ప్రోత్సహించుటయు, విదేశవస్తువులను పరిత్యజించుటయును సమస్తజనులకునుగల ప్రధానమును ప్రాథమికమునగు హక్కుయున్నది. గాంధి-ఇర్విను ఒడంబడిక ప్రజలకుగల ఈ హక్కును గనుంచి విదేశవస్త్రముల దుకాణములకడ పికెటింగు చేయుటకు అనుమతి నొసంగిరి. అందుచేత స్వదేశవస్తువులను స్వీకరించి విదేశపరిశ్రమలను పరిత్యజింపవలసినదిగా నేను ప్రజలను విన్నవించితిని. నే నెవరినిగాని నిరోధించి యుండలేదు. నే నేమియు బోధించలేదు. అని పల్కిరి.

మేజ:—మీ రేమైన ప్రతివాదమును గావింతురా?

శ్రీ పంతులుగారు :—లేదు.

మేజ:—మీ వయస్సు ఎంతో దయచేసి తెలిపెదరా.

శ్రీ పంతులుగారు:—63.

మేజ:—నమస్కారములు.

తీర్పు—6 మాసములు శిక్ష, రు 250

[illegible]

[illegible] పది నిముషములలో [illegible] గించి ఈక్రింది శిక్షను తెలిపి[illegible]. 1932 సం॥ 5 వ ఆర్డినెన్సు 4 వ సెక్షను ననుసరించి మిమ్మును దోషిగా నిర్ణయించి మీపై ఆరు మాసముల విడిక్షైగు [illegible] విధించుచు[illegible] చెల్లి[illegible] మరి 1½ మాసములు [illegible] లేమ అనిరి.

శ్రీ పంతులుగారు [illegible] ప్రజలు సంజ్ఞలొనిచెప్పి రనియు [illegible] మతి నొసంగ వలసినదిగ శ్రీ బి జగన్నాథదాసుగారు మేజస్ట్రేటుగారిని కోరిరి.

మేజస్ట్రేటుగారందులకంగీకరించిరి.

శ్రీ నాగేశ్వరరావు పంతులుగారిని తాత్కాలికముగా (ఏ) తరగతి యందు ఉంచుటకు మేజస్ట్రేటుగారు తుత్తరువుచేసిరి.

పిదప శ్రీ నాగేశ్వరరావు పంతులుగారికి మిత్రులనేకులు సందనము లాచరించిరి. శ్రీ పంతులుగారు మాదకోపవచనములో మిత్రులందరివద్దను సెలవు గైకొని కరకభటపరివేష్టితులై బస్సులో జైలుకు గొంపోబడిరి.

లండనులో ఇండియా రివ్యూ అను క్రొత్త పత్రిక

గాంధిగారి అరెస్టునుగూర్చి అన్ని దేశములవారును గూడ అసమ్మతిని తెలుపవలె నని రోమియను రోలెండుగారు గోరుట

లండను, జనవరి 15:—

ఇదివరకు ఇండియను న్యూసు అను పేరుతో ప్రకటింపబడుచున్న పత్రిక నాధారము చేసికొని యిపుడు ఇండియను రివ్యూ అను పేరిట క్రొత్తగా నొక పక్షపత్రిక యిచట నేర్పరుపబడెను.

గాంధి, బెర్ట్రాండ్ సెలు, సర్ జానుమెయినార్డు లాచెస్టర్ హిపాస్ మెను, ఎలెనువిల్కిన్సను కన్యగార్లు నున్నవారు రీపత్రికకు వ్యాసములను వ్రాసిరి. "గాంధిగారి అరెస్టునుగూర్చి చాలమంది ప్రముఖుల అభిప్రాయము లీ పత్రికలో ప్రకటింపబడెను. గాంధిగారి అరెస్టునుగూర్చి ప్రపంచమునందన్ని దేశములవారును గూడ అసమ్మతిని తెలుపుటకు ఏర్పాటుచేయవలెను" అని రోమియను రోలెండుగారు వ్రాసిరి. (రాయిటరు)

అఖిలప్రపంచపు అసమ్మతి

గాంధిగారి అరెస్టునుగూర్చి అసమ్మతిని తెలుపుటకు అమెరికాలో అఖిల ప్రపంచ గాంధి సోదర సంఘము (ఆల్ బరర్డు గాంధి ఫెల్లోషిపు) అను పేరుతో నొక సంఘ మేర్పడినదని న్యూయార్కు నిజీఖరి మాంచెస్టరుగార్డియను పత్రికకు తంతివార్త నంపెను. (టీమ సర్వీసు)

భారతదేశమునందు ప్రభుత్వవిధానము

మార్నింగుపోస్టు పత్రిక అభినందించుట బాధ్యతను ప్రవేశపెట్టగూడదనుట

లండను, జనవరి 15—

ఏనిమయమున యుద్ధకులు విఫలు లైరో ఆ నిమయమున విల్లింగ్డనుగారు చాల ధైర్యముతోను దృఢసంకల్పముతోను పనిచేయుచున్నారు. దొరతనమువారిపక్షమను మరల నిలవబెట్టుట పనిచేయుచున్నారు. కాని ఈరీతిగా నొకవంక కాంగ్రెసు సంఘముల నడచివేయుటకును మరియొక వంక బాధ్యతాయుత ప్రభుత్వమును నెలకొల్పుటకు విల్లింగ్డనుగా రెటుల సామరస్యమును కలిగింపగలరు గదురో మే మెంతమాత్రమును ఊహింపజాలకుండనున్నాము. ఇండియాలో శాఖోపశాఖలను కట్టుబాటులను కలిగియున్న సంఘము కాంగ్రెసుపార్టి యొక్కటే. అందువలన కాంగ్రెసుపార్టి వారిలో గూడ కొందరిని బాధ్యతగల మంత్రులనుగా నియమింపవలసియుండును. అటుల చేసినచో ప్రభుత్వముపట్ల భక్తిగలిగియున్న యితరపార్టీలవారికి అంత ఉత్సాహకరముగా నుండజాలదు" అని మార్నింగుపోస్టు పత్రిక ప్రధాన వ్యాసమునందు వ్రాసెను.

డెయిలీటెలిగ్రాఫు

"దొరతనమువారి కిష్టములేకపోయినను దొరతనమువా రిపుడు విధి లేక కఠినవిధానము నమలుజరుపవలసివచ్చినది. దొరతనమువారు ప్రభుత్వమును సాగించుటకు దీక్షబూనిరని బాహాటముగా ప్రకటింపబడెను గాన దీనిని గుర్తించుటచే రౌండు టేబిలుసభ ప్రతినిధుల కెట్టి యాశ్చర్యమును కలుగజాలదు" అని డెయిలీ టెలిగ్రాఫు పత్రిక వ్రాసినది. (రాయిటరు)

50 దినములు నిరశన వ్రతము

మరణము

కెయిరో, జనవరి 15:—

ఈజిప్టు ప్రధానామాత్యుడగు సిద్కీపాషా గారికి ఒంప షట్రబన్నె నని హుసేనులా అను నాతడు శిక్షకు డారోపించు, దగ్గర గంద్రగొడ్డలిని దుస్తులలో దాచుకొనియుండగా అరస్టుచేయబడెను. ప్రధానామాత్యుడు బయలుదేరిన ప్రత్యేకపు రైలబండిలోనే ఇతడు పొవుచుండెను. ఇతడు 50 దినములు నిరశనవ్రతము నవలంబించినపోయెను.

(రూటరు ప్రత్యేకతంతి కాపీరైటు)

మంచూరియా విభాగము

స్వతంత్ర రాజ్యము

హార్బిన్, జనవరి 15:—

ఫిబ్రవరి 11 తేదీ మంచూరియా మంగోలియా ప్రదేశములయందు నూతన పరిపాలనాధికారము ఏర్పాటు చేయబడును. స్వతంత్ర రాజ్యముగ ఏర్పడ నున్నదని రు. ఇందుమీదుగా జపానురక్షణములో నుండునట ప్రభుతత్వాధ్యక్షుడే ప్రధాన కార్యనిర్వాహక సభ్యుడుగ నుండునట. మంచూరియా అంతయు క్రమేణా జీహాల్, మంగోరియాలో ఇతరభాగములు ఇందులో చేర్చబడును. (రూటరు).

"మంచూరియాలో రాజ్యకాంక్ష లేదు"

జపాను ప్రకటనము

లండను, జనవరి 15:—

బ్రిటిషు ప్రభుత్వమువారు కోరినటుల జపాను ప్రత్యుత్తరమునిడుచు మంచూరియాలో తమ కెట్టి రాజ్యకాంక్షయు లేదని అభయమిచ్చెను. 9 గురు ప్రభుత్వములు చేసికొన్న ఒడంబడికను మన్నించెదమనియు అందరును మంచూరియాలో వర్తకము చేసికొనవచ్చుననియు నిర్ధారణగ జపాను తెలియచేసెను. (రూటరు)

హెడజాజి పారిపద్ధ్యధికారులు సమ్మెట్టి రన్నమాట అక్కడనుండి మెక్కా తీర్థయాత్రి యథాప్రకారము జరుగుననియు హెడజాజి అధికారులు ప్రకటించిరి.

"ధరలను తగ్గించవలెను"

బ్రిటిషు ప్రభుత్వప్రకటనము

ప్రపంచధరలు పడిపోవుటచే విదేశీయులకు రావలసిన బాకీలు అపారముగ నిలిచిపోయినవనియు, ధరలను మరల యథాప్రకారము ఏర్పాటు చేయుటకు విస్తారముగ బంగారమును నిలవచేసిన ప్రభుత్వమువారే పూనికొనిన బిలగునవిధం బ్రిటిషుప్రభుత్వమువారు ప్రకటించిరి. (రూటరు)

సమ్మరుసెట్టు మైరునౌకలో 'ఇన్‌ఫ్లుయెంజా'

బొంబాయినుండి పవుతాప్టనులో ప్రవేశించిన 'సొమ్మరు సెమైరు' నౌకలో ఇన్‌ఫ్లుయెంజా జ్వరముతోకెను. అందున్న 1500 సైనికులలో 800 మంది రోగపీడితు లైరి. నౌకావైద్యాలయమున చేర్చబడిరి. ఎల్కిన్సుగారు ఉపికితిత్తులు చెడుటచే చనిపోయిరి.

రూటరు ప్రత్యేకతంతికాపీరైటు

లాసేను సభ

లండన్, జనవరి 15.—

నష్ట పరిహారములను గూర్చి లాసేను సభలో ఆలోచించు విషయములను గూర్చి కోశాగారమున చర్చించిరి. ఇటలీ ఆర్థిక మంత్రి లండనులో నేవిల్ల చాంబర్లేనుగారితో చర్చించిరి. సర్ ఫ్రెడరిక్ కాయిసురాస్ గారు కూడ ఈ సమయమున వీరితోనే యుండెను. (రూటరు ప్రత్యేక తంతి కాపీరైటు)

సలహాలు

జర్మనీకి సహాయముచేసి స్నేహముతో ప్రవర్తించి జర్మనీ ఆర్థికపరిస్థితులను పరిశీలించుచు జర్మనీకి డిశంబరు 15 తేదీవరకు మరలగడువీయవలె నని మేనార్డు కేన్సుగారు వ్రాయుచున్నారు.

జర్మనీ ఆర్థికపరిస్థితులందు విశ్వాసమును కలుగజేయజాలని ఏర్పాటు లేవియు వ్యాపారులకు నచ్చ వని సైమ్సు పత్రిక వ్రాయుచున్నది. ఇతర దేశముల ఆర్థిక పరిస్థితులందు కూడ నమ్మకము కలుగవలెననుచున్నది. నష్టపరిహారములతో సుంకములు ఆయుధ విసర్జనమును గూడ ఆలోచించవలెనని సర్ జోషియా స్టాంపుగారనుచున్నారు. ఇటలీ ఆర్థిక నిపుణులు ఫ్రెంచి ఆర్థికమంత్రి హర్టమతో సూట్లాడిరి.

లాసేను సభను ప్రెంచి పార్లమెంటు ఎన్నికలు, జర్మను ప్రభుత్వాధ్యక్షుని ఎన్నికలు జరుగు వరకు ఆపుచేయవలెనన్నను అటుల గాక 25 తేదీని జరుగునను రీతిని బ్రిటిషు ప్రభుత్వమువారు వ్యవహారమును సాగించుచున్నారు. (రూటరు)

శకటముల లైసెన్సు రుసుములు

రోడ్లమీదపోవు శకటముల లైసెన్సు రుసుముల రూపముగ 1931 నవంబరు 30 తేదీతో అంత్యమగు 12 మాసములకు £8000000 పౌనులకు పైగా వచ్చెను. నిరుడీ సమయమునకు వచ్చిన మొత్తము కంటె 300000 పౌనులు వచ్చెను. (వైర్లెస్)

ఫ్రాంకు సైమియుగారు పడమటి హిమవత్పర్వతమందున్న ఉన్నత శిఖరము నధిరోహించుటకు అనజ్ఞనుబడయుచో ప్రయత్నించెదరట. ఈ శిఖరము పేరు "నాంగాపరమతేమ" 26629 అడుగుల ఎత్తుగలదట

జెరూసలంలో హోయిరి పూర్తియగు కోరానుగాదు. సగుభాగము మాత్రమే పోయెనట. దీని ఖరీదు 200 పౌనులకు మించదట.

బ్రిటిషు నావికుల వేతనములను తగ్గించు ప్రయత్నములు జరుగుచున్నవి కాని అటుల తగ్గించకూడదని ఆక్షేపణలు జరుగుచున్నవి.

బర్మా రౌండుటేబిలు ప్రతినిధులు

ప్రధాన మంత్రి ప్రకటన అసంతృప్తికరము

లండను, జనవరి 13.—

బర్మా రౌండుటేబిలు ప్రతినిధులకు ప్రధాన మంత్రిగారి ప్రకటన యసంతృప్తికరముగా నున్నదట. కాని, బర్మా రౌండుటేబిలు ప్రతినిధులు తమ అభ్యనిర్ణయాభిప్రాయమును భారతదేశమునకునిచ్చిన పిమ్మట గాని తెలియజేయరట.

బర్మాదేశమును భారతదేశమునుండి విడదీయు విషయమై గవర్నమెంటువారు తమ నిర్ణయమును ఇప్పుడు తెలియజేయక నాయిదాపేసి నిలిపియుంచుట శుభకరమని కవాస్జీగారు భావించుచున్నారు. బర్మాదేశ విభజనావశ్యకతనుగూర్చి హవార్డునిక్సను నివేదికనుగూర్చి ఇండియా గవర్నమెంటు తమ ప్రకటనను ప్రచురించిన పిమ్మట బర్మాశాస్త్రి విభజనవల్ల బర్మాదేశమునకు లాభకరమనియే విభజనగుచెడల అట్టి విభజనకు తానుకూడ అంగీకరించెదనని కవాస్జీగారు చెప్పిరి.

ఫాన్‌సంస్థానమును బర్మాతో సంబంధము లేకుండ విడిగా నుంచుటవల్ల ఫాన్‌సంస్థానములు కోరిన కోరికలు యీడేరనవని సాబాగారు చెప్పిరి.

బర్మా ప్రతినిధులు చెట్టెరు స్టీమరు మీద కొలంబో చేరెదరు. అచట కండి నగరమందు బుద్ధుని దంక మొకటి బౌద్ధులకు పూజనీయమైయున్నది. అచట బర్మా రౌండుటేబిలు ప్రతినిధులు దగి బుద్ధ దేవుని దంకము గల ఆలయమున పూజాదికములను జరుపుటకు అవకాశ మొసంగుటకు సింహళ ద్వీపపు గవర్నరుగారు ఏర్పాట్లు చేసిరని సదరు ప్రతినిధులకు తెలియజేయబడెను. (రూటరు తంతి)

గవర్నమెంటువారి ఋణతీర్మానము

5½ వడ్డీ ఋణ పత్రముల చెల్లు

ఆంగ్లపత్రికల యభిప్రాయములు

లండను, జనవరి 14:—

లండను టైమ్సు పత్రిక యిట్లు వ్రాయుచున్నది:—

నూటికి 5½ వడ్డీరేటుగల గవర్నమెంటు ఋణపత్రముల మొత్తములను గవర్నమెంటువారిష్టపడు చెల్లు యిచ్చుటవల్ల యీ రాజకీయ పరిస్థితుల సందర్భములో భారతీయులకు గవర్నమెంటు వారియందు తిరిగి నమ్మక మేర్పడి ఇండియా గవర్నమెంటు ఋణపత్రముల రూపమున భారతీయులు తమ ధనమును దాచియుంచుకొనుటకు బలవత్తరమైన అవకాశ మేర్పడుచున్నది.

డెయిలీ టెలిగ్రాఫు పత్రిక యిట్లు వ్రాయుచున్నది:—ఇండియా కార్యదర్శి యీ విచారుగారును, గవర్నరు జనరలు వెల్లింగుడెను గారును బ్రిటిష్ ప్రభుత్వసయోక్క అధికార ప్రతిష్ఠను కాపాడి బ్రిటిష్ పరిపాలనమున చేకూరగల యమూల్య మహోపకారములలో నొకదానిని ప్రజలకు చూపించిరి.

ఫైనాన్షియలు టైమ్సు పత్రిక యిట్లువ్రాయుచున్నది:—

5½ వడ్డీ ఋణపత్రములను గవర్నమెంటువారు చెల్లించివేయుట చాల సంతృప్తికరముగానున్నది. బంగారు ప్రమాణమును ఇండియాలోను, ఇంగ్లాండులోను తీసివేయుటవల్ల యీ ఋణతీర్మానము జరిగినది.

ఋణతీర్మానము చేయుటవల్ల ఇకముందు భారత దేశార్థికాభివృద్ధిదాయకమైన పనుల బ్రిటిష్‌వారు చేయగలరనెడి నమ్మకము ఏర్పడుచున్నది.

లండను టైమ్సు పత్రిక సంపాదకీయ వ్యాసములో నిట్లు వ్రాయుచున్నది:—భారత దేశములో బ్రిటిష్‌వారి ప్రభుత్వ పద్ధతి అవకతవకలు లేకుండా సాహస ధైర్యములతో ఉదారభావముతో మొదటినుంచియు జరుగుచున్నదో అట్టి పరిపాలనా విధానము ఫలవంతము కాగలదని సూచనలు కన్పించుచున్నవి.

శాసనాతిక్రమణ జేసెడివారిని కఠినముగా శిక్షించుటయును, సక్రమముగా రాజకీయాభివృద్ధికొరకై చేసిన వాగ్దానములను నెరవేర్చుచూనుటయును, అవినాభావముగా జరుగవలసిన రెండుకార్యక్రమాలుపములైయున్నవి.

కాంగ్రెసునాయకు లందరును చెరసాలయందుంచబడుటలో అసంబద్ధమేమియు లేదు.

భారతదేశములో రౌండుటేబిలుసభ వ్యవహార పర్యవసానము జరగవలసియున్న యీతరుణములో కాంగ్రెసునాయకులు అరెస్టుచేయబడుట అసంగతముకాదు. (రూటరు తంతి.)

ఆర్డినెన్సు అమలు

నాగపూరు, జన 16:—

బహిష్కరణపు ఆర్డినెన్సు (1932 సం॥పు 5 వ ది) 15 వ తేదీనుండి బుల్దానా బిలాసపూరు జిల్లాలలో అమలు జరుగు నని ప్రకటింపబడెను. (అ. ప్రె.)

గురుగోవిందజయంతి

లాహోరు, జనవరి 15:—

సిక్కుమతస్థుడు వైన గురుగోవిందసింగుగారి జన్మదినోత్సవం పంజాబులోట్రియం దంతటను జరుపబడెను. (ఫ్రీ ప్రె.)

సం॥ రా॥ కాంగ్రెసు సంఘములన్నిటిని నిషేధించుట

లక్నో, జనవరి 15:—

సంయుక్త పరగణాలలో నున్న కాంగ్రెసు సంఘముల తత్సంబంధము లన్నియుం గూడ ప్రభుత్వమువారిచే నిషేధింపబడినవని అసాధారణపు గజెటు ప్రకటన వెలువడినది. బృందావనంలోని ప్రేమమహావిద్యాలయము గూడ నిషేధింపబడినది. (అ. ప్రె.)

అలహాబాదు పత్రికలకు ప్రభుత్వపు "హితవు"

ఏమేమి ప్రచురింప రాదు?

అలహాబాదు, జనవరి 15!—

పత్రికలలో కాంగ్రెసు వార్త లెట్టి వానిని ప్రచురపరుపరాదో అలహాబాదు జిల్లామేజిస్ట్రేటు తెలియజేయుచు ఉత్తరువులు గావించినాడు. బొంబాయి ప్రభుత్వము గావించిన ఉత్తరువులే యీ సందర్భమున అనుసంధించుకొనవలె నని వారిహితవు. శాసనోల్లంఘనచ్ఛాయాచిత్రములు స్వతః నిషేధ పాత్రములు గావనియు పురజనులలో ఆందోళన పుట్టించునట్టి చిత్రములను మాత్రము ప్రచారపరుపరాదనియు వీరు తెలుపుచున్నారు. లారీ ప్రయోగముల చిత్రముల ప్రచురింపరాదు. ఇంతియుండికి దెబ్బలు తగిలినవని ప్రచురించుట అధిక్షేపణీయము గాదు. కాని ఆవార్తలసత్యమును ధృవముగా నెఱింగియే ప్రకటింపవలెను. నిందితులు విచారణసమయములందు విచారణ నిమిత్తము లేని ప్రకటనలు గావించినచో వాటిని ప్రచురింపరాదు. (అ. ప్రె.)

తుపాకీసుండుకంపెనీలకు నోటీసు

అలహాబాదు, జనవరి 15:—

తుపాకీసుండు సుందు వ్యాపారము సాగించు రెండు భారతీయవర్తకశాలలవారిని తమ సామగ్రి యావత్తు పోలీసు లైసులలో ఉంచివేయవలె నని నోటీసులు జారీ చేయబడినవి. (అ. ప్రె.)

అలహాబాదు శిక్షలు

అలహాబాదు, జనవరి 15:—

అక్రమప్రోత్సాహపు ఆర్డినెన్సుక్రింద 17 మంది విచారింపబడిరి. నలుగురు క్షమాపణ చెప్పుకొని విముక్తు లైరి. 12 మందికి 6 నెలల కఠిన ఖైదు విధింపబడెను. ఒక్కనికి రూ. 15 జరిమానా విధింపబడెను.

కృష్ణకాంత మాలవ్యాగారికేసు

"అభ్యుదయి"పత్రికలో రాజద్రోహకరమైన వనబహుగుణముల ప్రచురించినందులకు అరెస్టు చేయబడిన కృష్ణకాంత మాలవ్యాగారికేసు విచారణ నేడు ప్రారంభమయినది. రేపటికి వాయిదా బడెను.

నాయకు కు "ఎ" తరగతి

పండిత జవాహర్లాలు నెహ్రూ, మౌల్వీ అన్సారీ, కృష్ణకాంతమాలవ్యాగార్లను "ఎ" తరగతిలోనుంచుటకు రాష్ట్రప్రభుత్వ మంగీకరించినదట. (అ. ప్రె.)

ఉమానెహ్రూగారి కేసు

శ్రీమతి ఉమానెహ్రూగారు 144 వ సెక్షన్ ఉల్లంఘనకును, ఆర్డినెన్సుక్రిందనుగూడ విచారింపబడుదురు.

మోహన్‌లాల్ నెహ్రూ అరెస్టు

ఆనందభవనం చేరువనున్న జవహర్‌తోట లోనికి కాంగ్రెసుఊరేగింపు పోవుచుండగా పోలీసులు అడ్డిరి గురిని అరెస్టుచేసిరి. అందులో నొకరు కాంగ్రెసు ఆసుపత్రి కార్యదర్శి పండితమోహన్‌లాల్ నెహ్రూగారు. (అ. ప్రె)

లక్నోలో 144 శెక్షన్ ఉల్లంఘన

10 అరెస్టులు

లక్నో, జనవరి 15:—

ఈ దినంమధ్యాహ్నము 144-వ సెక్షను ఉత్తరువు నుల్లంఘించినందులకు 10 మంది వలంటీర్లు అరెస్టుచేయబడిరి. ముఖ్యముగా విద్యార్థులు ఊరేగింపులో నుండిరి. పోలీసులు లాఠీతో పైబడి వారిని తలుపుగా బలింపిక్ ఆటలాడుచున్న మైదానములోనికి విద్యార్థులు పాటిపోవలసివచ్చెను. ముగ్గురికి దెబ్బలు తగిలెను.

నిన్నటిదినము అరెస్టులమొత్తము 53.

కాంగ్రెసు కార్యాలయము సహిష్ణాశ్రమము, వలంటీరు శిబిరము, రాష్ట్రీయ మహిళా సభ యివన్నియు గూడ పోలీసు స్వాధీనమై పోయినవి. బండ్లవాండ్రైవ్వరుగూడ కాంగ్రెసు మనుష్యుల నెక్కించుకోరాదని, ఎక్కించుకొనినట్లయిన అర్డినెన్సుక్రింద శిక్షింపబడుదురని లెటీయజేయబడినది. ఆమీనాబుల్లా పార్కులో కాంగ్రెసుపతాక లాగివేయబడినది.

స్వదేశీ భీమాకంపెనీకి నోటీసు

స్వదేశీ భీమాకంపెనీకి డిప్టీ కమీషనరు ఒక నోటీసు పంపినాడు. దీని సారాంశము కాంగ్రెసు ప్రచారములకు సభ కిచ్చిగాని, మరేవిధముగా గాని కంపెనీయావరణమును కాంగ్రెసుఉద్యమాభివృద్ధికి అనుకూలపరచరూడదని. (అ. ప్రె.)

అంగచ్చమ్మాళు మరి 5 గురి స్త్రీలఅరెస్టు

మదరాసు, జనవరి 16:—

అంగచ్చమ్మాళు, నీలవేణి, కమల అర్య, రుక్మిణి అమ్మాళు, మరి యిరువురు స్త్రీలు నేడు ఎస్ప్లనేడు వీధిలో బయలుదేరి చీనాబజారు మీదుగ, రటనుబజారు మొదలుననయున్న కృష్ణచందు చల్లారాము దుకాణమువద్ద 3-15 గం. నిలచిరి. వెంటనే దుకాణము మూసబడెను. పిదప వారు రటనుబజారులో బోవుచుండగ నీటిమోటారును, సబు ఇనస్పెక్టరుసయ్యదు రజకుగారు 30 మంది జమానులతో గూడ, వారిని వెంబడించిరి. స్త్రీలు పోవుచుండగ దారి పొడుగున విదేశబట్టలదుకాణములు అన్నియుమూసబడుచుండెను. వారా వీధిచివరనుండి వెనుదిరిగి వచ్చుచుండగ పి. జమాలు బ్రదర్సు దుకాణము వద్ద తిరుగుచుండగ పోలీసువారు వారిచే నిలపి. నీటి మోటారు నుండి నీరు వారిపై గొట్టిరి. అంతకముందే వారివెంటనున్న గుంపుపై నీరు కొట్టిరి. నీరు ఎరుపుగనుండెను. వారు పూర్తిగ తడిసిపోయిన పిదప సయ్యదుగారు వారిని అరెస్టుచేసి, ఇరువైపుల సయ్యదుగారు వారిని అరెస్టుచేసి, ఇరువైపుల మోటారుబస్సులో ఎక్కించుటలో కమిషనరు కార్యాలమునకు గొంపోయిరి. అంతట గుంపులో కొందరు గాంధికి జేయని అరచిరి. పోలీసువారు వారిని వెంటాడగ ప్రజలు నలుదిక్కులకు పారిపోయిరి.

స్త్రీలలో రుక్మిణమ్మగారివెంట నెలల శిశువు గలదు.

మదరాసులో పికెటింగు

స్త్రీలు కమిషనరుని సందర్శించుట

లాఠీలతో కొట్టరాదని ఉత్తరువుచేయుట

మద్రాసు, జనవరి 16:—

డా॥ ముత్తులక్ష్మిరెడ్డి, జీవరాజుబాసా పతి, శ్రీమతి అమ్ము స్వామినాథన్, హీల్డాపుడ్, జి. విశాలాక్షిఅమ్మాళ్ గార్లు 15 వ తేదీన పోలీసు కమిషనరుగారిని చూచి చికిత్సచేయబోవుచున్న స్త్రీలకు కల్గిన అవమానముగూర్చి విన్నవించిరి. వీరితో కమిషనరుగారు ప్రసంగించినపుడు డిప్యుటీ కమిషనరు మలాలిగారినికూడా వచటికి పిలిచిరి. వాలంటీరు దెబ్బలుతగిలి తెలివితప్పి క్రింద పడిపోయినపుడు వారిని లేవదీసి చికిత్సచేయుటకు యత్నించుచుండిన స్త్రీలు స్వస్తికచిహ్నము ధరించియున్నను కూడా పోలీసువారు అవమానపరచి వారిపై రంగునీరుచల్లి వారివస్త్రములు చిసుకునట్లుచేసిరనియు, వాలంటీర్లకు సహాయము చేయకుండా వారింపబడిరనియు తెలిపిరి. మరియు వాలంటీర్లను పోలీసువారు తరుచుగా తలపైని, కొమ్ముపైని కడుపుమీదను లాఠీలతో కొట్టుచున్నట్లు కమిషనరునకు తెలియచేసిరి. అనక్షరమగు దౌర్జన్యమునకు పోలీసువారు గడంగకుండునట్లును, గాయపడిన వాలంటీర్లను తీసుకొనిపోవుటకు స్త్రీలకవకాశి మొసంగవలసినదగను వారు కోరిరి.

కమిషనరు బదులుచెప్పునా పోలీసువారు తలపైలాఠీలతో కొట్టరాదని ఉత్తరవు చేయుదున్నానని జరుపుట తమ ఉద్దేశ్యముకానియు, తలపై కొట్టరాదని పోలీసువారికి ఉత్తరవు చేయుచున్నామనియు, తిరిగి కమిషనరుగారును, డిప్యూటీకమిషనరుగారును అభిప్రాయము తెలిపిరి.

అయినను పైనదెలిపిన స్త్రీలు సాయంకాలము పై. యం. సి. ఏ భవనములో డా॥ జె. పాటనుగారినిమాడగా వారితలపై దెబ్బతగిలినట్లు చితికిపోయినవారి టోపీలను తెలుకొనవలిరి. అంతకు ముందే తలపైకొట్టయు, స్త్రీలుఅల్లరి అణగినపిదప పోలీసుస్టేషనుకువచ్చి గాయపడిన వాలంటీర్లను గొంపోవువచ్చునని యూహించిరి. వాలంటీర్లు పడిపోయినపిదప కాళ్లుపట్టుకొని యీడ్చి ప్రజల ఆసుపత్రివద్ద బయటవిడుచుచున్నారని డా॥ ముత్తులక్ష్మి రెడ్డిగారు తెలిపిరి. ఆర్డినెన్సులు అమలుజరుపుటయందు అనవసరమైన కాఠిన్యమును చూపరాదని కమిషనరు ఉత్తరువు పంపినట్లు తెలిపియున్నను సాయంకాల మిట్లు జరిగెను.

(ఒక స్త్రీ విలేఖరి.)

రామచంద్రపురము

ఇండ్లసోదాలు

ఈనెల 18 వ తేదీని రామచంద్రపురములో బిక్కని వెంకటరత్నంగారి యిల్లు పోలీసువారు ఉదయం 11 గంటల లగాయతు 3 గంటల వరకు సోదాచేసిరి. ఇంటికి నాల్గువైపులను కాపలాయుంచి సోదాచేసిరి. కొన్ని జాతీయవాదుల పుస్తకములు, ఎంగయిండియా పత్రికలు, ఖద్దరు బట్టలు మహాత్ముని ఫోటోలు, ఇంకా కొన్ని కాగితములు తీసుకొని వెళ్లిరట్లును వారి లిస్టును వెంకటరత్నంగారికి యిచ్చినట్లును తెలియుచున్నది.

తాలూకాబోర్డు వైసుప్రెసిడెంటు మల్లిడి సత్తి రెడ్డిగారి ప్రెస్సునకును ఇంటికన్నీ తాళము వేసినట్లు తెలియుచున్నది. ప్లీడరు బాలాంత్రపు వెంకటకృష్ణారావుగారి యిల్లుకూడా సోదాగావింపబడినట్లు తెలియుచున్నది. (ఒ. వి.)

నాగపూరులో అరెస్టులు

నాగపూరు, జనవరి 15:—

ఈదినం పికెటింగు సందర్భమున 6 అరెస్టులు చేయబడినవి.

అక్రమసంఘముల ఆర్డినెన్సు వార్తమండలము నకు గూడ విస్తరింపబడినది. హింగన్‌ఘాట్, అర్వి, వార్ధా మండల కాంగ్రెసు సంఘములు నిషేధింపబడినవి.

నాగపూరులోని అసహాయ యోగాశ్రమము ఆర్డినెన్సు క్రింద స్వాధీనము చేసికోబడునని తెలియజేయబడినది.

అట్లే స్వాధీనము చేసికోబడిన తిలక్ విద్యాలయము పోలీసు శిబిరముగా నుపయోగపడుచున్నది.

ఈదినం వానరసేన ఒక ఊరేగింపు జరిపెను. పోలీసులు వారిని చెదరగొట్టివేసిరి. వానరసేన నాయకుడు సఖర్‌దండేగారును మరి ముగ్గురును అరెస్టు చేయబడిరి. (ఆ. ప్రె.)

హిందీకరపత్రనిషేధము

లాహోరు, జనవరి 15:—

పంజాబు ప్రభుత్వమువారు యీక్రింది హిందీ కరపత్రములను నిషేధించినారు:—

1. విశ్వకిభీషణ కరాంతియన్ (ప్రపంచము లోని భీషణవిప్లవములు) ప్రచురణకర్త హెచ్. యల్. బిందు ఢిల్లీ.

2. అజద్ కి తరంగు (స్వాతంత్ర్య తరంగములు) ప్రచురణకర్త సరళహింది పుస్తకాలయ, సోనిపేట.

అమృతసరం మేజిస్ట్రేటుకు ప్రత్యేకాధికారము

అవసరాధికారముల ఆర్డినెన్సు క్రింద రాష్ట్ర ప్రభుత్వమువారు అమృతసరం జిల్లామేజిస్ట్రేటునకు రాష్ట్ర ప్రభుత్వాధికారము నొసగినట్లు అసాధారణపు గజెటు ప్రకటన యొకటి యీదినం సాయంత్రము వెలువడినది. (అ. ప్రె)

తపాల్ వాయుమానము చేరుట

కరాచీ, జనవరి 15:—

హిందూదేశమునకు తపాల్‌గొనివచ్చు వాయువిమానము యీ నాడు సాయంత్రము 3 గంటలకు యిచ్చటికిచేరెను. అ. ప్రె.)

పత్రికల పోస్టరును బహిరంగ పరుపకూడదు

తిరుపతి, జనవరి 14:—

నిన్నటిదినము సాయం. 6 గం. యిచ్చటనుండు పోలీసు యిన్‌స్పెక్టరు వారున్ను, సబ్‌యిన్‌స్పెక్టరువారున్ను ఒక కాన్‌స్టేబిల్‌యున్ను చేరి పత్రికల పోస్టర్లు అతికించి బహిరంగపరచకూడదని పత్రికలు విక్రయించుచుండిన ఒక వ్యాపారస్తునికి ఆజ్ఞాపించినారు. కాన ఆతను యీ దినమునుండి పత్రికల బోర్డులను బయటపుంచి లేరు. (ఆ. ని.)

వాతావరణస్థితి

1932 సం॥ జనవరినెల 16-వ తేది శనివారము ఉదయము 8 గంటలు

పట్టణములు	అతిశీతోష్ణము	అల్పోష్ణము	గత 24 గంటలలో వర్షము	నారంభము 1-వ తేదీనుండి వర్షపాతము	మామూలు వర్షపాతానికి తేడా
పెషావర్	82	67	—	0.8	— 4.1
రావల్పిండి	81	67	—	15.8	+ 10.6
లాహోరు	81	65	—	8.1	+ 1.7
అమృతసరం	83	64	—	10.3	+ 3.7
సిమ్లా	85	53	—	1.8	+ 0.3
ఢిల్లీ	84	62	—	1.6	— 0.8
మథురా					
కరాచి	85	64	—	1.4	— 3.4
బొంబాయి	84	65	—	15.5	+ 1.1
మద్రాసు					
కలకత్తా	81	68	—	55.5	+ 32.2
విశాఖపట్నం	83	61	—	19.5	+ 8.9
కటక్	85	66	—	14.2	+ 9.4
పాండిచ్చేరి	83	65	—	7.0	+ 2.2
కడప	84	74	—	17.7	+ 9.1
నెల్లూరు	82	76	—	49.5	+ 19.2
మసులిపట్టణము	86	71	—	16.8	+ 9.8
కోకనాడ	83	75	—	47.[illegible]	+ 26.[illegible]
పాలకొల్లు			—	[illegible]	+ 9.0
తణుకు	83	74	—	[illegible]	+ 5.0
రాజమండ్రి	87	72	—	[illegible]	— 2.9
కాకినాడ					
పిఠాపురం					
కాకినాడ	90	69	—	5.0	+ 1.7
[illegible]					
[illegible]					
మంగళూరు	71	65	—	3.4	+ 0.4
[illegible]					
[illegible]					

[illegible] ఉత్తమమైన వాతావరణ [illegible] నున్నది. [illegible] మేఘములు గలవు.

జాములో తుపాకులు కాల్చుట

ఒకరు చనిపోయిరి 6 గురు గాయపడిరి

జాము, జనవరి 15:—

గవర్నరు, వజీరువాజరతుగార్లు యిరువురు మహమ్మదీయులు పోలీసు ఇనస్పెక్టరు జనరలుతోసహా 128 మంది కాల్బలము, 5 గురు రౌతులు 45 గురు పోలీసు జమానులతోగూడ భూమిశిస్తులు వసూలుచేసికొని వచ్చుచుండగ తరచు లారీలు గొడ్డళ్లు గల ప్రజలచే హింసింపబడుచుండిరి. మూడుసార్లు లారీఛార్జీలుచేసి, రౌతులు ప్రజలను చెదరగొట్టవలసివచ్చెను. ఒకసారి ప్రజలు రాళ్లతో కొట్టుటచే నల్గురు జమానులకు, యిద్దరు రౌతులకు గుర్రములకు దెబ్బలు తగిలెను. చాల ప్రమాదావస్థ తటస్థించుటచే నాల్గుచుట్లు తుపాకులను పోలీసువారు లాసనుగారి ఉత్తరువు ప్రకారము కాల్చిరి. మిలిటరీవారు తుపాకులు కాల్చ నవసరము లేకుండెను. ఒకడు చనిపోయినట్లు ముగ్గురు గాయపడినట్లు, అర్గురికి దెబ్బలు తగిలినట్లు తెలియజేయబడెను. కానిపిరును అస్పత్రికి పోలేదు. వైద్యసహాయము యిచ్చినను నిరాకరించిరి. (అ. ప్రె.)

ప్రథమ మద్రాసుయువకుల సమావేశము:— పై సమావేశము రేపు ఉదయం 8 గం॥ తిరువల్లిక్కేణి హైరోడ్డుయందలి సినిమాపాపులరు హాలునందు జరుగును లైట్‌రెవరెండు బిషప్పు డా॥ జి. యస్. అరండేలుగారు అధ్యక్షత వహించెదరు.

స్వాగత, అధ్యక్షోపన్యాసములు ఉదయం 8 గం॥ నుండి 11 గం॥ వరకు తీర్మానములు విషోదప్రదర్శనము మధ్యాహ్నము 1 గంటనుండి 3 గం॥ వరకు.

తమిళనాడు కాంగ్రెసుకమిటీకి చెందిన రికార్డుల జప్తు:—

అక్రమసంఘముగా నిషేధింపబడిన తమిళనాడు కాంగ్రెసుసంఘమునకు చెందిన రికార్డులుకల 8 పెట్టెలను నిన్నరాత్రి చెరంబూరు జాంక్షన్‌రోడులో నొకగృహమందు పోలీసువారు పట్టుకొనిరి. ఈ రికార్డులు పోలీసు కమిషనరుఆఫీసులో పరీక్షచేయబడుచున్నట్లు తెలియుచున్నది. (అ. ప్రె)

చెరుకుమళ్లు తగులబడుట

నెల్లికుప్పం, జనవరి 15:—

నెల్లికుప్పం ఫ్యాక్టరీకి చేరవగా నున్న 8 ఎకరముల చెరుకుమళ్లు తగులబడెను. సమీపమున నున్న ఇంజనులో నుంచి నిప్పురవ్వ చెరుకుమడిలో పడగానే ఆకులు మున్నగునవి మండి, 8 ఎకరముల చెరుకుమళ్లు తగులబడెను. (ఫ్రీ ప్రె.)

నరసరావుపేట

(స్వకీయవిలేఖిరి)

బాలురకేసు

జనవరి 15:—

ఇచట సబ్ డివిజనలు మేజిస్ట్రేటుగారిచే ప్రచురింపబడిన 144 వ సెక్షను ఉత్తరువు నుల్లంఘించిన ముప్పురు బాలురును 13 వ తేదీని తాలూకా మేజిస్ట్రేటుగారిచే విచారింపబడిరి. ముద్దాయిలు తాముచేసినది తప్పని ఒప్పుకొని క్షమాపణకోరుట చేత మేజిస్ట్రేటుగారు వారిని మందలించి వదలివేసిరి.

సవరణ

ఈబాలురు హైస్కూలులో చదువు విద్యార్థులు గారని తెలియుటచే సవరింపగోరెదము.

క్రొత్త సబ్ డివిజనలు మేజిస్ట్రేటుగారు

ఇచటవరలో సబ్ డివిజనలు మేజిస్ట్రేటుగా నున్న యస్. వి. జేమ్సుగారిని మరల తహశీల్దారుగా నియమించుటచేత వారి స్థానే నియమింపబడిన జనాబ్ మహబూబుఖాన్ బహదూరుగారు యిచటికి వచ్చి 12-వ తేదీని చార్జీపుచ్చుకొనిరి.

రయిల్వే కేసు

ఫిర్యాది ముద్దయిల తరఫున వాదప్రతివాదములకై యీరోజు వాయిదా అయియుండగా మరల 30-వ తేదీకి వాయిదా వేయబడినది.

కిందులు

ఇదివరలో డిప్టీకలెక్టరుగనున్న యస్. వి. జేమ్సుగారు యిచటనుండి వెడలుటకుముందు అఫీషియల్ క్లబ్బువారును రెవిన్యూఉద్యోగులును 12 వ తేదీఉదయం వెడలువారికి వీడ్కోలును నూత్నముగవచ్చిన జనాబ్ మహబూబు ఖాన్ బహదూర్‌గారికి స్వాగతమునిచ్చుచు అల్పాహారముల విందు గావించిరి.

ఇదేవిధముగ సాయంత్రము ఫస్టుగ్రేడుమున్సీఫుడగు యస్. వెంకటరామయ్యచౌదరిగారు మరియొక విందుగావించిరి.

డాక్టరు పి. కృష్ణదాసుగారు రాజా మద్రాజు వెంకట నరసింహారావు బహదూరు జమీందారుగారు చైర్మెను పదవి నధిష్ఠించవందులకు 12 వ తేదీని తమ యింటనొక అల్పాహారముల విందు గావించిరి.

నరసాపురం

దండు నారాయణరాజుగారి కేసు

జనవరి 14:—

శ్రీయుత దండు నారాయణరాజుగారున్ను మరికొందరున్ను ఏలూరులో పీపిల్సుపార్టీవారి మీటింగు వై. ఎమ్. హెచ్. ఎ. హాలులో జరుగుచుండగా అల్లరిచేసినారనే కేసు యీ నెల 29 వ తేదీకి వాయిదా వేయబడెను. (స్వ. వి.)

శ్రీ॥ ఆరవ ఆదినారాయణ మూర్తిగారికి

రెండు వందల రూపాయలు జరిమానా

(స్వకీయవిలేఖిరి)

రాజమండ్రి, జనవరి 15:—

రాజమండ్రి తాలూకా ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు బెహరాగారు నేటి ఉదయము అరవ ఆదినారాయణమూర్తిగారికి 183 ఐ. పి. సి. క్రింద సమన్లు పంపిరి. శ్రీయుత ఆదినారాయణ మూర్తిగారి కేసు నేటి మధ్యాహ్నము 12 గంటలకు బెహరాగారి యెదుట విచారణ వచ్చెను. ప్రాసిక్యూషను పక్షమున పార్టు హాండు రిపోర్టరు కొ, వి. రంగారావు స్పెషల్ బ్రాంచి సబ్ ఇన్‌స్పెక్టరు యస్. సత్యనారాయణ, హెడ్ కనిస్టేబులు అప్పల స్వామిగార్లును మరియిద్దరును సాక్ష్యమిచ్చిరి. నాల్గవ తేదీ మన శ్రద్ధానంద గాటులో జరిగిన బహిరంగ సభలో గాంధి వల్లభాయిగార్ల గౌరవార్థము ది 5-1-32 తారీకున హరితాళము చేయమని ప్రజలను ముద్దాయి హెచ్చరించెననియు, ది 5-1-32 తారీకుని ముద్దాయికమ కొట్టును కట్టివేసెననియు ముద్దాయి చేష్టలు 144 సెక్షను ధిక్కారమను మూపుచున్నవనియు ప్రాసిక్యూషన్ పక్షమున చెప్పబడెను.

మ. రా. రా. అరవ ఆదినారాయణమూర్తిగారు ప్రాసిక్యూషన్ సాక్షులను క్రాసుపరీక్షచేయలేదు. ఉత్తరసాక్షులను పిలువలేదు. ప్లీడరును పెట్టి వాదించలేదు.

ముద్దాయి దోషియని మేజిస్ట్రేటుగారు అభిప్రాయపడి మ॥ రా॥ రా అరవ ఆదినారాయణ మూర్తిగార్కి 200 వందల రూపాయల జరిమానాను విధించిరి. జరిమానాయిచ్చనిచో నారము రోజులు కఠినఖైదుగనువిధించిరి. ఆదినారాయణ మూర్తిగారు జరిమానాను యిచ్చుటకు నిరాకరించిరి.

తెనాలి

సోదాలు

తెనాలి, జనవరి 15:—

శ్రీయుతులు ఇనీకాల సూర్యనారాయణ, (ప్లీడరు,) బ్రహ్మోడం నరసింహం (భూస్వామి), చెరుకూరు వెంకటసుబ్బయ్య (భూస్వామి), గార్ల యిండ్లు సోదాచేయబడినవి. వారంటులో నిదహరించబడిన కాగితములు దొరకలేదు.

శిక్షలు

శ్రీయుత శరణు రామస్వామిచౌదరి, తల్లావఝుల శివశంకరశాస్త్రి, తూనులూరు వెంకటేశ్వరశాస్త్రిగార్లు రె 108 సు క్రింద అరెస్టుకాబడిరి. కేసులు విచారణ చేయబడినవి. ముగ్గురికి చెరి ఒక సం॥రం విడిపైదు విధింపబడెను. (స్వ వి)

రామదాసు కో ఆపరేటీవు ట్రయినింగు స్కూలు రాజమండ్రి

గ్రామపునర్నిర్మాణపు శాఖ

12 వ తేదీని కమిటీసభ్యులు సమావేశమైరి. తరిక్షీదుపొందిన 80 మంది విద్యార్థులకు పరీక్షలో వచ్చే మార్కులనుబట్టి, 1,2,3 తరగతులతో అందరికి సర్టిఫికెట్సు యిచ్చుటకున్ను సర్టిఫికట్టురుసుమునకు ఒకరూపాయివసూలుచేయుటకును తీర్మానించడమైనది. పోస్టులో అందరికి వి. పి. గా పంపుటకు ఏర్పాట్లుచేయడమైనది. స్కూలుకు వచ్చి తీసికొనేవారు ప్రిన్సిపలుగారివద్దనుండిగాని శిక్షకుటరీగారివద్దనుండిగాని రుసుముచెల్లించి పిబ్రవరి 1 వ తేదీనుండి తీసికోవచ్చును.

సుబ్బారావు,
శిక్షకుడు.

వడ్లమూడి

సూర్యదేవర వెంకటకృష్ణయ్యగారి అరెస్టు

గోళ్లమూడి పిచ్చయ్యగారికి శిక్ష

ది 9-1-1932 తేదీన గోళ్లమూడి పిచ్చయ్యగారి మీద గ్రామ మున్సబు వ్రాసిన రిపోర్టు ననుసరించి పొన్నూరు సబ్ డివిజనల్ మేజిస్ట్రేటుగారు 143 సెక్షను క్రింద 6 మాసములు కఠిన శిక్షు, రు 50-0-0 లు జరిమానాయు, చెల్లించనచో మరి 1 మాసము కఠిన శిక్షయు, 188 సెక్షను క్రింద 1 మాసము విడిచైదు, రు 50 0-0 లు జరిమానా చెల్లించనిచో మరి 1 వారము విడిచైదు విధించిరి సూర్యదేవర వెంకటకృష్ణయ్యగారిని ది 10 1-32 తేదీన తెనాలి రైల్వే స్టేషనులో టవున్ సబ్ యిన్‌స్పెక్టరుగారు అరెస్టుచేసి పొన్నూరు సబ్ జైలుకు పంపించిరి.

వాళిరెడ్డి వీరభద్రయ్య,
వడ్లమూడి. ది 15-1-1932

తా॥ వీరభద్రయ్య అయ్యవార్లుగారికి శిక్ష

గుడివాడ, జనవరి 13:—

గుడివాడ సబు డివిజనల్ మేజిస్ట్రేటుగారు నిన్నటి దినము శ్రీయుతులు తాడిగొండ వీరభద్రయ్య అయ్యవార్లుగారి కేసును విచారించి ఒక సంవత్సరము శిక్ష విధించిరి. వీరభద్రయ్యగారు స్టేటుమెంటును మాత్రము నొసంగియుండిరి.

ఆశ్రమముపై దాడి

కొమరవోలు గ్రామ సమీపమున శ్రీయుత ఎర్నేని సుబ్రహ్మణ్యముగారిచే స్థాపింపబడిన ఆశ్రమముపై ఇరికాడు నిన్నటి దినము దాడి చేసి గాంధి సిద్ధాంతము, రాట్నములు వంట గొనివచ్చిరి. (స్వ. వి)

గోవిందసుందరి ఆయుర్వేదకళాశాల పట్టప్రదాన మహోత్సవము

కలకత్తా, జనవరి 14:—

మంగళవారము నాడు జరిగిన గోవిందసుందరి ఆయుర్వేద కళాశాల పట్టప్రదాన మహోత్సవ సందర్భమున స్థానికస్వపరిపాలనా మంత్రి యగు ఆనరబుల్ బిజేప్రసాద్‌సింగ్ రేగారు - అధ్యక్షులుగ నుండిరి. ఆరోగ్యమే జాతికి ముఖ్యమనియు, అట్టి ఆరోగ్యమును ఆయుర్వేద వైద్యరూపేణ పొందవచ్చునియు జనులకు ఆయుర్వేదమున నమ్మకము పోయినదనియు, ఆయుర్వేదనిలయములన్నియు అభివృద్ధికొరకు పాటుపడిన ఆయుర్వేద మభివృద్ధి గాంచగలదనియు ప్రజలకు నమ్మకము హెచ్చ యేర్పడగలదనియు అధ్యక్షులు ఉపన్యసించిరి. మరియు ఆయుర్వేద ఆస్పత్రులు స్థాపింపబడకుండుటయు, ఆయుర్వేదమునకు పరిపూర్ణమైన పోషణ యివ్వబడకుండుటయు గొప్పలోపములని అధ్యక్షులు నుడివిరి. పాశ్చాత్య, ఆయుర్వేద వైద్యశాస్త్రములలో ప్రశంసనీయమైన విషయములన్నియు క్రోడీకరించి విద్యార్థులకు శిక్షణనిచ్చుటకై ఒక విద్యానిలయము స్థాపింపవలయుననియు, అట్టి విషయమై ప్రజలుకూడ తమ సానుభూతినిజూపగలరనియు, తమనిరాశములకూడనిచ్చి అట్టిపుణ్యమును నెరవేర్చ పూనుకొనెదరనియు ప్రోత్సహించుచు అధ్యక్షులు ఉపన్యసించిరి. మరియు ప్రభుత్వమువారికికూడ ఆయుర్వేద విద్యాలయములపై అభిమానము కలదని యు, ప్రస్తుతపు ఆర్థిక దుస్థితిదీ తమసహాయ మొనర్పలేకున్నారనియు అధ్యక్షులు చెప్పిరి. మరియు గోవిందసుందరి ఆయుర్వేద విద్యాలయమున శిక్షణను బొంది కృతార్థులైన పట్టభద్రులను అధ్యక్షులు ప్రశంసించుచు, వారిని తమతమ గ్రామములకు బోయి బీదవారికి తమ సాయమొనర్పుమని సలహాలు నిచ్చిరి. అధ్యక్షుని ఉపన్యాసమైన పిమ్మట సభ జయప్రదముగ ముగిసెను. (అ. ప్రె.)

కాశ్మీర పండితులు గ్లాన్సీ కమిషన్‌వారిని బహిష్కరించుట

శ్రీనగర్, జనవరి 15:—

కాశ్మీర పండితులు గ్లాన్సీ కమిషన్‌వారిని బహిష్కరింప నిశ్చయించిరి. గ్లాన్సీ కమిషన్ వారు గత శుక్ర, శనివారములలో గ్లాన్సీ కమిషన్‌వారు సమావేశమై బౌద్ధమతస్థులను, క్రైస్తవులను పిలిపించి విచారించిరి. కమిషన్‌వారు తిరిగి విచారించుటకై జమ్మునకు పోయిరి.

ఎక్కువగా మంచుకురిసినట్లు తెలియవచ్చెను. విద్యుచ్ఛక్తి, టెలిఫోన్, తంతిమార్గములు నరుకబడెను. రెండు దినములనుంచి రహదారి ఆపబడెను. అనేకులకు నష్టములు కలుగుటయే గాక కొన్నిలారీ బండ్లు డీకొని ప్రాణహానికూడ కొందరికి కలిగినట్లు తెలియుచున్నది. (అ. ప్రె.)

రేపల్లె : అరెస్టు

రేపల్లె, జనవరి 15:—

తూములూరి వెంకటేశ్వరశాస్త్రిగారిని 13 వ తేదీ సాయంత్రం 6 గంటలకు 1/2 వ సెక్షను క్రింద అరెస్టుచేసి 14 తేదీ ఉదయము 7 గంటల రైలులో తెనాలి తీసికొని వెళ్లినారు. ఈ రోజున విచారణ జరుగగలదు. (ఒ. వి.)

మోటారు ప్రమాదము

శ్రీనగర్, జనవరి 10:—

చకపతీకి సమీపమున జీలంలోయ రోడ్డుమీద మోటారుబండిలో ప్రయాణము చేయుచుండగా విశేషముగా మంచుకురియుటచే బండిలారి క్రింద పడుటచే ఒకడు మరణించినట్లును, మరియొకనికి తీవ్రమైన గాయములు తగిలినట్లును తెలియుచున్నది. (అ. ప్రె.)

రంగూన్‌నుంచి అమెరికన్ విమానములు హోవుట

రంగూన్, జనవరి 15:—

హాలిబర్టన్, స్టీఫెన్స్ అను రెండు అమెరికన్ విమానములు రంగూన్‌నుంచి బంగ్‌కాల్‌నకు మధ్యాహ్నం ప్రయాణమై ఎగిరెను. (అ. ప్రె.)

ఏ. బి. మెహతాగారు మరణించుట

రంగూన్, జనవరి 15:—

గొప్ప వ్యాపారస్థుడును, రైసు మిల్లు మేనేజరును, యిదివరలో బర్మా ఇండియన్ ఛేంబర్ ఆఫ్ కామర్సునకు అధ్యక్షుడును అగు ఏ. బి. మెహతాగారు యీనాడుదయమున మరణించిరి. (అ. ప్రె.)

పత్రికను సంపాదించుట

జయంతి లక్ష్మీనారాయణగారు రాజమండ్రి ఆర్ట్సుకాలేజీలో బి. ఏ ఫిజిక్సు బ్రాంచిలో ఆంధ్ర యూనివర్సిటీలో ఫస్టుక్లాసులో పాసైనందున యూనివర్సిటీవారు అనునకు ఒకబంగారుపతకమును యిచ్చినారు. వారు ఇప్పుడు మద్రాస్ క్రిస్టియన్ కాలేజీలో యం. ఏ. చదువుచున్నారు. (ఒకవిలేఖిరి)

వైస్రాయిగారు ఢిల్లీకి తిరిగివచ్చుట

న్యూఢిల్లీ, జనవరి 15:—

గౌరవనీయులగు వైస్రాయిగారు, వారు అనుచరులు సింధులోనున్న సహకారునకు బోయి యీనాడు న్యూఢిల్లీకి చేరిరి. రైటానరబుల్ సర్ ఫిలిప్ శాస్సూన్‌గారు యీనాడు వైస్రాయిగారి భవనమునకు జేరిరి. (అ. ప్రె.)

అంతర్జాతీయ కార్మిక సంఘము

జినీవా సమావేశమందు భారతదేశముయొక్క స్థానము

డా॥ లంక సుందరంగారి యుపన్యాసము

మద్రాసు, జనవరి 14:—

నిన్న సాయంకాలమున లయోలా కాలేజి విద్యార్థుల సభలో డా॥ లంక సుందరంగారు జినీవా కార్మికసభ గూర్చి యుపన్యసించుచు యీక్రింది విధముగ నుడివిరి.

అంతర్జాతీయ కార్మికసంఘము 1919 సం॥ ప్యారిసు శాంతి సమావేశము జరిగిన తరువాత యేర్పడినది. నానారాష్ట్ర సమితి యేర్పడక పూర్వమే, యీసంఘము యేర్పడి, అంతర్జాతీయ కార్మికసమావేశములను జరుపప్రారంభించినది. అంతర్జాతీయ కార్మికసంఘము నానారాష్ట్రసమితికి చేర్చబడిన యొక స్వతంత్రసంస్థగా పనిచేయుచున్నది. భారతదేశము రాజకీయసంబంధమున కారణములనుబట్టి యీ సంఘములో మొట్టమొదట చేర్చుకోబడలేదు కాని మొదటిసమావేశమునకు హాజరైన భారతీయ ప్రతినిధులు యిట్టివైఖరిని తీవ్రముగా నిరసించుచు సభనుండి వెడలిపోయిరి. ఈ విషయము నభారతదేశపు హక్కులను నిర్ణయించుటకుగాను 1919, 1923 సంవత్సరముల మధ్యకాలములో అనేకకమిషనులు నియమింపబడెను. 1923 లో అంతర్జాతీయ కార్మికసంఘముయొక్క పరిపాలకవర్గమునందు భారతదేశమునకు శాశ్వతస్థానము గుర్తింపబడెను. మొట్టమొదటి కార్మికసమావేశమునుండి బయటికి వెడలియుండిన ముఖ్య భారతీయ ప్రతినిధియగు సర్ అతులఛటర్జీ గారు 1927 సం॥ సమావేశమునకు అధ్యక్షునిగా యెన్నుకో బడుటయేగాక, గత సంవత్సరము పరిపాలన వర్గమునుయొక్క ఉపాధ్యక్షునిగా యెన్నుకోబడు గౌరవమును కూడ పొందిరి. దీనినిబట్టి అంతర్జాతీయ కార్మిక పనుల పరిష్కారమునకు భారతీయులు కూడ తోడ్పడ గలరని గుర్తింపబడినట్లు స్పష్టపడుచున్నవి.

ప్రపంచమండలి కార్మికుల యొక్క స్థితిగతులను బాగుపరుచు ముఖ్యోద్దేశముతోనే అంతర్జాతీయ కార్మికసంఘము యేర్పడినది. నానారాష్ట్రసమితియందు చేరియున్న 56 దేశములును అంతర్జాతీయ కార్మిక సంఘమునందుకూడ చేరియున్నవి. ఆయాదేశములకు సంబంధించిన కార్మికసమస్యలు అంతర్జాతీయ కార్మికసమావేశములో రెండుసార్లు చర్చింపబడినపిదప, ఒకచిత్తుకాగితమై నుతయారుచేయబడి ఆయాదేశముల యొక్క ప్రభుత్వముల ఆమోదమునకొరకు పంపబడును. ఇట్టికన్వెన్షనులను ఆమోదించుటకు ఆయాదేశముల ప్రభుత్వము బద్ధులు కాకపోయినను, యింతవరకు యీ సమావేశములందు 25 కన్వెన్షనులు, 50 సిఫార్సులును ఫలించినవి.

ముఖ్య కార్మిక సమస్యలందు భారతదేశము తన స్వంత యభిప్రాయము నొసగుటకు అంతర్జాతీయ కార్మిక సంఘము అవకాశ మిచ్చుచున్నది. ఇట్టి యవకాశ మొసగబడుటవల్లనే భారతదేశములో కార్మికోద్యమము అభివృద్ధి యగుచున్నది. మన కార్మిక ప్రతినిధులు జినీవాకు వెడలుచుండుట వలన, విదేశములయొక్క కార్మిక ప్రతినిధులయొక్క పరిచయ లాభమును పొందుటకును, విదేశములందలి కార్మికులయొక్క స్థితిగతులను తెలిసికొనుటకును, అచ్చటి యనుభవములను మనదేశములో కార్మికుల స్థితిగతులను బాగుపరచుటయందు దుపయోగించుటకును, అవకాశము లభించుచున్నది.

కాని, జినీవా అంతర్జాతీయ కార్మికసంఘము, యూరోపు దేశముల యొక్క కార్మిక సమస్యలనైనే భారతదేశముయొక్కయు యితర ఆసియా దేశములయొక్కయు కార్మిక సమస్యలను కూడ శ్రద్ధతో విచారింపజాలదు కాబట్టి ఆసియాదేశముల కన్నిటికి నొక ప్రత్యేక కార్మిక సంఘము యేర్పడవలసియున్నది. ఈసంఘము జినీవాసంఘమునకు పోటీగా కాకుండ జానియొక్క శాఖగానే యేర్పడవలెను. జినీవా సమావేశమందు చీనా, జపాను దేశముల ప్రతినిధులను, భారతీయ ప్రతినిధులను, కూడ యీ సూచన నంగీకరించియున్నారు. కాబట్టి ఈ విషయమున భారతదేశములో ప్రజాభిప్రాయబల మేర్పడుటకు ప్రయత్నింపబడవలెను.

యం. బి. నియోగిగారి వైస్‌ఛాన్సిలర్ పదవి ఖాయపరచబడుట

నాగపూర్, జనవరి 15:—

డివిజనల్ జాడిషల్ కమిషనరుగానున్న యం. బి. నియోగిగారి నాగపూర్ విశ్వవిద్యాలయపు వైస్ ఛాన్సెలర్ పదవి గౌరవనీయులగు ఛాన్సెలరుగార్లు ఖాయపరచిరి. (అ. ప్రె.)

పల్లాకిమిడి అరెస్టులు

జనవరి 12:—

నిన్నటిరాత్రి శంగరంపరవాస్తవ్యులగు శ్రీ భుమిపాటి కృష్ణమూర్తి, నాసులుకొండ వెంకటచలంగారలు ఎరెస్టు గావింపబడి పల్లాకిమిడి గొనిరాబడిరి. (స్వ. వి.)

మద్రాసు మార్కెట్టు రిపోర్టు

(15-1-1932)

స్వదేశీ మిల్లుసూలుల ధరలు

నవరి	సిలాకు సూలు (రకమునకట్ట)		
	మధుర మిల్సు	ఉ	8-13-0
	టి. స్టీన్సు మిల్సు		
	లాయల్ మిల్సు		
నవరి	సిలాకు సూలు (రకమునకట్ట)		
	మధుర మిల్సు	ఉ	8-8-0
	లాయల్ మిల్సు		8-1-6
	సిరిపర్వా మిల్సు		
నవరి	సిలాకు సూలు (10 రకమునకట్ట)		
	మధుర మిల్సు	ఉ	5-0-0
	టి. స్టీన్సు మిల్సు		4-13-0
	లాయల్ మిల్సు		4-12-0
	గోకాల్ మిల్సు		5-4-0

ఇత్తడి రాగి రేకుల ధరలు

ఇత్తడిరేకులు (బారుకు 1-కి)		
,, వి. సి. సి.	రు	180-0-
,, "డిటోమాక్"		183-0-0
,, "క్రూసార్"		
రాగిరేకులు (బారుకు 1-కి)		215-0-0

సిమెంటు ధరలు

సిమెంటు (ఎ "చెయ్యి" బ్రాండు)		
పీపా 1-కి	రు	10-6-0
,, అస్తా 1-కి		8-4-0
జటాలియన్ (పెపలోజాటపరీ) (బ్రాండు)		
,, పీపా 1-కి		
,, అస్తా 1-కి		2-7-0
పోర్టు (జి. డి." (బ్రాండు) పీపా 1-కి		
		9-13-0

పదునుచేసిన తోళ్ల ధరలు

పదునుచేసిన (కి-కిష్టు) అక్కజట్రేక			
		రు 0-8-9	టు 0-9-0
,, (తలిక)	,,	రు 0-10-3	టు 0-10-6
,, (కి-కిష్టు)	తలకుకూడు		
		రు 0-9-8	టు 0-9-6
,, (7-7½)	,,	రు 0-10-3	టు 0-10-6
,, (తలిక)	,,	రు 0-10-9	టు 0-11-0
,, (7-7½)	బెజవాడ		
		రు 0-9-6	టు 0-9-9
,, (7-7½)	విజయనగరం		
		రు 0-9-7	టు 0-9-11
(5-6½)	,,	రు	
,, (7-7½)	పీలేరు	రు 0-9-7	టు 0-9-11
,, (5-5½)	,,	రు	
శిశోలు		రు 0-6-9	టు 0-7-0
గేదెమూడితోలు		రు 0-12-0	టు 0-18-0
జనుమూడితోలు		రు 1-2-6	టు 1-4-0
పదునుచేసిన మేక తోళ్లు మంచి రకం			
		రు 1-4-0	నుంచి 1-6-0 వరకు
పదునుచేసిన మేక తోళ్లు మధ్యరకం			
		రు 1-2-0	నుంచి 1-3-0 వరకు
పదునుచేసిన గొర్రె తోళ్లు మంచి రకం			
		రు 1-8-0	నుంచి 1-10-0 వరకు
పదునుచేసిన గొర్రె తోళ్లు మధ్య రకం			
		రు 1-5-0	నుంచి 1-7-0 వరకు
పదునుచేసిన మధ్య రకం నాటి గొర్రెతోళ్లు			
		రు 1-1-0	నుంచి 1-4-0 వరకు

శ్రీ భగవద్గీత

(సంస్కృతము, తెలుగులిపి)

శ్రీ చెల్లంకొండ రామారావుగారి భాష్యార్థప్రకాశవ్యాఖ్యానముతో, నాలుగుసంపుటాలు, దాదాపు 1420 పుటలు, రాయలుసైజు, చక్కని కాగితములు, ముచ్చటలుకూర్చు అచ్చు, అందమైన అట్టబైండు. వెల సంపుటము 1-కి రూ. 1-8-0.

ఉపనిషత్తుల సారము భగవద్గీతలు. వీనికి పలువురు వ్యాఖ్యానముల గావించియున్నారు. అందు శంకరావతారులు శంకరాచార్యుల వ్యాఖ్యాన మాత్తమైనది. శంకరభాష్యమునకు ఖండనరూపమైనది రామానుజభాష్యము. ఆరామానుజభాష్యమునుపయుక్తముగ విమర్శించుచో శంకరభాష్యమసమాన మసుననితలచి గుంటూరు మండలములోని పమిడిపాడు గ్రామవాసులు శ్రీయుతులు కీ. శే. చెల్లంకొండ రామరావుగా రీభాష్యార్థప్రకాశమను వాఖ్యానము వ్రాసియున్నారు. ఈభాష్యార్థ ప్రకాశము శంకరభాష్యమునకు మెరుగు పెట్టునదై యున్నది. వీరు, శంకరాచార్యులు వ్యాఖ్యానము చేయకవదలివేసిన భాగమునకు వ్యాఖ్యానమును, వారు వ్యాఖ్యానముచేసిన భాగమునకు ప్రదాన్యయమును గావించిరి. సంస్కృతమునకొంచెము ప్రవేశముగలవారు గూడ సులభముగ నర్థము చేసికొనదగినంత సులభశైలిలో నీవ్యాఖ్యానము వ్రాయబడియున్నది. అందరును ఈగ్రంథమును జదివి గీతల పరమార్థమును దెలిసికొని యానందింపుడుగాక !

పుస్తకముల కీ క్రింది విలాసమునకు వ్రాయబలయును—మేనేజరు,

ఆంధ్రపత్రిక, తపాలు పెట్టె212, మద్రాసు

అమృతాంజనము

[illegible]

బొంబాయిరాష్ట్రము

బొంబాయి, జనవరి 14:—

మేజిస్ట్రేటు చేసిన ఉత్తరువును ఉల్లంఘింప ప్రయత్నించినప్పుడు పరేలు మిల్లు పరిసరముల లో నేడు సాయంత్రము 10 మంది అరెస్టుచేయ బడిరి. వీరిలో 2 స్త్రీలు కలరు. సభ జరుగుచున్న ప్రదేశము నకు చాలమంది పోలీసులు హాజరై బ్రిటిష్ వారికి వ్యతిరేకముగా కేకలువేయుచున్న ప్రజా సమూహములను వెంబడించి పారద్రోలిరి. ఎస్ప్ నేడు మైదానమునుండి చౌపతికి ఊరేగింపు చేయ ప్రయత్నములు జరిగెను. చాలమంది ప్రజలిందు నిమిత్తమై సమావేశమైరి. కాని పోలీసులు వారి నివారించి ప్రజా సమూహములను వెడలగొట్టి 20 మందిని అరెస్టుచేసిరి. ఇందులో 5 సత్యాగ్రహ సంఘసభ్యులు, అందరు మహమ్మదీయులు, అరెస్టు చేయబడిరి. ఇంతలో కాంగ్రెస్ పతాకలను చేబూని బాల చిన్న ఊరేగింపులు చౌపతివైపు వచ్చెను. ఇవన్నియు చేరి ఒక పెద్ద సభగా చేరెను. ఈ సంగతి పోలీసులకు తెలియగానే వారు అచ్చటికి వచ్చి పతాకలను లాగుకొని లాఠీప్రయోగముచే ప్రజాసమూహములను పారద్రోలిరి. ప్రజలు వెడలిపోక తిరిగి సమావేశమై పోలీసులను పరిహాసముచేసి, గల్లంతుచేసిరి. పోలీసులను లారీలను మాటిమాటికి ప్రయోగించిరి. తరువాత ఆయుధపాణులను పోలీసుల నచ్చటికి కప్పించిరి. 6-30 వరకు ఆపోలీసులు అచ్చటనుండిరి కాని విపరీతమేమియు జరుగలేదు. లాఠీచార్జి వలన 20 మందికి దెబ్బలు జరిగెను.

పోలీసులు వెళ్లిపోవుటకుముందు చాలమంది పోలీసులను పరిహాసముచేయుచు, బహిష్కార సంబంధములగు కేకలువేయుచు, జాతీయ జండాలను పట్టుకొని పోలీసులవద్దకు వచ్చిరి. జాతీయ జండాలను వారు యివ్వవలదని అరెస్టుచేయబడిరి.

చౌపతిలో మొత్తము 25 మంది అరెస్టయిరి. పోలీసులు వెళ్లిపోయినతరువాత ప్రజాసమూహము పోలీసులవెంటబడిరి. పోలీసులపై కొన్నిరాళ్లుగూడ వారువేసిరని చెప్పబడుచున్నది. ఇంతలో ప్రజాసమూహములో కొంతమంది చౌపతి సైకతములో ప్రదర్శనము చేసి అక్కడనుండి భూలేశ్వరుకు వెళ్లిరి. కాని మార్బ్ వాడీ పోలీసు స్టేషనువద్ద వారు వెడలగొట్ట బడిరి. అక్కడ 8 మంది అరెస్టుచేయబడిరి.

పోలీసులు వచ్చినప్పుడు ఊరేగింపులో చేరిన ప్రజలు ఆటునిటు పారిపోయినను, కొంతమంది దుండగీండ్లు పోలీసు స్టేషనువద్ద కేకలు, గల్లంతు చేయ మొదలుపెట్టిరి. ఇందువలన పోలీసులు మాటిమాటికి ప్రజలవెంటబడి తరుమవలసిన వారైరి. రాత్రి 9 గంటలకు జనసమూహము వెడలి పోయెను. శాంతము నెలకొల్పబడెను.

అవసర సత్యాగ్రహ సంఘాధ్యక్షునకు సభ్యులకు శిక్షలు

బొంబాయి, జనవరి 13:—

4-వ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటుచే ఉదయమున విధింపబడిన శిక్షలుగాక, అవసర సత్యాగ్రహ సంఘాధ్యక్షుడగు గులాబాయి బ్రోకరుగారి మీదను యిద్దరు సభ్యులమీదను, వారవేసినా నాయకుడగు బటూక్ దేశాయిగారి మీదను యింకా 4 గు నెలలు కఠిన శిక్ష విధించిరి. ఈ శిక్షలు 143, ఐ. పి, సి. క్రింద విధింపబడెను. వారితోకూడ నిన్న సాయంత్రము అరెస్టయిన ఇంకా 10 మందికి మూడు నెలలు కఠిన శిక్ష విధింపబడెను.

అరెస్టయిన 20 మంది స్త్రీలలో మనోరమా సింధీ పతి 8 నెలలు కఠిన శిక్ష విధింపబడెను. ఇంకా 19 మంది 50 రూపాయలు శిక్షగాని, 8 వారముల కఠినశిక్షగాని అనుభవింపవలెనని ఆజ్ఞాపింపబడిరి. ముగ్గురు బాలికలు 25 రూపాయల జరిమానా విధింపబడిరి. (అ. ప్రెస్.)

దుకాణములవద్ద తిరుగవద్దను ఉత్తరువును ఉల్లంఘించినందులకు శిక్షలు

బొంబాయి, జనవరి 13:—

పిక్కెటు చేయబడుచున్న దుకాణములవద్ద అటునిటు తిరుగవద్దని పోలీసు కమిషనరు గావించిన ఉత్తరువును ఉల్లంఘించినందులకు చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు యిద్దరికి 1 సంవత్సరము కఠినశిక్ష విధించెను.

ఎమర్జెన్సీపవర్సు ఆర్డినెన్సుక్రింద శిక్షలు

బొంబాయి, జనవరి 13:—

గత సాయంత్రము చౌపతి సైకతములలో అరెస్టయిన ఎమర్జెన్సీవార్ కైదీలు అధ్యక్షుడును యింకా ముగ్గురును ఎమర్జెన్సీపవర్సు ఆర్డినెన్సు క్రింద 1సంవత్సరము కఠినశిక్ష విధింపబడిరి.

పీపిల్సు బెటాలియను వారియిద్దరు శాంతిసైనికులు నేడు టంకశాల కార్యాలయమును పిక్కెటు చేసిరి.

సూరతు జిల్లా శాంతిసైనికుడైన నిన్న సిటీ పోలీసువారిచే క్రిమినల్ లా అమెండుమెంటు ఆర్డినెన్సుక్రింద అరెస్టుచేయబడి విచారణకు సూరతుకు పంపబడిరి. (అ. ప్రె.)

WANTED permanant Branch Manager on fixed pay & T. A. to open sale depots for our Assam & selling Tea-packets & loose. for particulars with postage to Pekoe Agency (1930) Ltd., Lane, Calcutta.

నాయకులవిడుదల

బొంబాయి, జనవరి 13:—

జనవరి 6 తారీఖునను తరువాతను అరెస్టుచేయ బడిన 50 మంది నాయకులలో నేడు సిటీపోలీసులు 5 మందిని విడుదలచేసిరి. విడుదలచేయ బడిన 5 గురి పేర్లు దిల్ మద్ సయ్యద్ కన్య, శాంతిలాయి, పంగేకర్ పతి, మోతిచంద్ కపేడియా, యమ్. కే. మెహతా, కేశవ్ బోర్కర్.

వీరిని విడుదలచేయుచు శాసనోల్లంఘనమును ప్రోత్సహించుట కేమియుచేయమని 1932 సం॥పు రెండవ ఆర్డినెన్సుక్రింద పోలీసు కమిషనరు ఉత్తరవుల జారీచేయించిరని తెలియుచున్నది. సభలలోను, ఊరేగింపులలోను వారు పాల్గొనరాదనియు, వారివారి పేటలలో పోలీసుకమిషనరుకు ప్రతి ఆదివారము పోయి తన్ను తెలుపుకొనవలెననియు ఉత్తరువులోకలదు. ఉత్తరువును ఉల్లంఘించుచో 2 సం॥ కఠినశిక్ష విధింపబడును. ఇంకా యితరనాయకులు గూడ నిట్టి మరతుల మీదనే కొన్నిజట్లుగా విడుదలచేయబడుదురని తెలియుచున్నది. (అ. ప్రె.)

బొంబాయిలో విదేశవస్త్ర పికెటింగు

బొంబాయి, జనవరి 14:—

ఇటీవల కొద్దిరోజులనుండి విదేశవస్త్రదుకాణముల పిక్కెటింగు జరుగుచున్నది. ఇంతవరకు పోలీసులు జోక్యము కలిగించుకొనుటలేదు. ఐనను నేడు మధ్యాహ్నము దుకాణదార్లు తమ దుకాణములను మూసివేయవారి 15 మంది పిక్కెటర్లు అరెస్టు చేయబడిరి. 8 మందితప్ప నింతవరకు అరెస్టయిన స్త్రీశాంతిసైనికులందరు విడుదలచేయ బడిరి. వీరివిచారణ రేపు జరుగును. (ఫ్రీ ప్రెస్)

నేడు పిక్కెటింగు విస్తరింపబడెను. 30మంది దేశసేవికులు మాల్టానీమార్కెటును పిక్కెటు చేసిరి. ఈబజారులో జపానుదేశపు గుడ్డలును, యితర విదేశీగుడ్డలును అమ్మబడుచున్నవి. ఉదయము, సాయంత్రము దాదాపు 15 మంది శాంతిసైనికులు (పురుషులు) ఆపరిసరములలోనే పిక్కెటు చేసిరి. దీనికి ఫలితముగా చాల దుకాణముల మూసివేయబడెను. దాదాపు 30 మంది శాంతిసైనికులు చక్లాపీథిలో విదేశీ గుడ్డల దుకాణమును పిక్కెటు చేసిరి.

బొంబాయిరాష్ట్రములో అన్‌లాఫుల్ ఆర్డినెన్సు ప్రయోగము

బొంబాయి, జనవరి 14:—

సింధు తప్ప తక్కిన బొంబాయి రాజధానియంతటను అన్‌లాఫుల్ ఇన్‌స్టిగేషను ఆర్డినెన్సు చేయబడుచున్నటు నేడు ప్రకటింపబడిన ప్రత్యేక ప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నది. (ఫ్రీ ప్రె.)

వాగ్దానముపై మహాత్ముని విడుదల చేతురా?

వదంతియందు సత్యముకాదు

పూనా, జనవరి 13:—

తప్పించుకొని పోవనియు, కొన్ని నియమముల ననుసరింతువనియు వాగ్దానము చేసినచో గాంధి మహాత్ముని విడుదల చేతురని యిటీవల పుట్టిన వదంతి యొంతమాత్రమును సత్యముకాదని యిచ్చటి అధికారులును, ప్రముఖులను భారతీయులును చెప్పుచున్నారు. (అ. ప్రె.)

పోలీసులయెదుట హాజరుకానందుకు పూనావారికి శిక్షలు

పూనా, జనవరి 13:—

పూనాలో ముగ్గురు, యస్. యస్. సత్‌పూలు, టి. యస్. వడేకరు, బి. డి. కన్‌షియర్ గారలు పూనా డివిజనల్ మేజిస్ట్రేటు యెదుట హాజరు పెట్టబడిరి. మంగళవారమునాడు ప్రజలకు ఉద్రేకము కలిగించు ఉపన్యాసముల గావించినందులకు వీరిని పోలీసులు జున్నార్‌లో (పూనాకు 55 మైళ్లమారుమన) అరెస్టుచేసిరి. ఆరోజునే వీరు జిల్లామేజిస్ట్రేటు యెదుటి హాజరుపెట్టబడిరి. మేజిస్ట్రేటును పోలీసుల ఉత్తరువు లేకుండా వారు నగరమును విడచివెళ్లరాదని నోటీసు జారీచేయించెను. పోలీసుల యెదుట హాజరుకానందుకు నేడు వారు అరెస్టుచేయబడి తిరిగి మేజిస్ట్రేటువద్ద హాజరుపెట్టబడిరి. 18 వ తారీఖువరకువారు రిమాండు చేయబడిరి. (అ. ప్రె.)

అహమ్మదాబాదు ఊరేగింపు చెదరగొట్టబడుట

అహమ్మదాబాదు, జన 13:—

నేటి సాయంత్రము పోలీసులు ఊరేగింపును చెదరగొట్టిరి. ఈఊరేగింపులో ఆరడజన్ స్త్రీలును, దాదాపు 20 మంది పురుషులును ఉండిరి. వారు జాతీయపతాకలను బట్టుకొని కాంగ్రెసు కేకలను వేయుచు తిరిగిరి. దాని ని చూచుటకు చాలమంది ప్రజలు సమావేశమైరి. పోలీసులు స్త్రీలను అరెస్టుచేసి ఊరేగింపులో చేరినవారిని వెడలగొట్టిరి.

మొదటి ఊరేగింపు వెడలగొట్టబడిన తరువాత కొంతమంది పురుషులును స్త్రీలును కలసిన ఒక ఊరేగింపు కాంగ్రెసు పతాకలను పట్టుకొనుచు సబర్మతీ నదీసైకతములకు త్వరత్వరగా పోయిరి. అచ్చట అహమ్మదాబాదు నియంతయగు శ్రీమతి నమబెన్ జవేరిపతి ప్రసంగమును త్వరత్వరగా ముగించి సభను పోలీసులు రాకముందే సమాప్తము చేసెను.

నదీసైకతములలో సభ జరుగుచుండగా కేవలము పురుషులతో మాత్రము కూడిన మూడవ ఊరేగింపు బయలుదేరెను. కాని దీనిని పోలీసులు చెదలగొట్టిరి. ఊరేగింపులలో పాల్గొనినందులకు నేడు మొత్తము 19 మంది అరెస్టు చేయబడిరి. నదీసైకతములలో ప్రజలను వెళ్లగొట్టిన పోలీసు ఇనస్పెక్టరు యింటి చుట్టు చాలమంది ప్రజలు సమావేశమైరి. వీరు గందరగోళము చేసిరి. (అ. ప్రె.)

నవజీవను పత్రికా సంపాదకుని అరెస్టు

అహమ్మదాబాదు, జనవరి 14:—

గాంధిగారి నవజీవను పత్రికా సంపాదకుడును, ముద్రాపకుడును, ప్రచురణకర్తయునగు మోహన్‌లాల్ భట్టుగారు ఎమర్జెన్సీపవర్సు ఆర్డినెన్సు 5, 2 సెక్షనులప్రకారము నేడు సాయంత్రము అరెస్టు చేయబడెను. శాసనోల్లంఘనోద్యమమును ప్రోత్సహించు విషయములను అయన వ్రాసినందులకు అరెస్టు చేయబడెను.

13 గురు స్త్రీలు పోలీసు నిర్బంధములో నుంచబడుట

నిన్నను, నేడును అరెస్టుచేయబడిన స్త్రీలలో 13 గురు ఎమర్జెన్సీ పవర్సు ఆర్డినెన్సుక్రింద పోలీసు నిర్బంధములో నుంచబడిరి. 20 మంది విడుదల చేయబడిరి.

వాలంటీరుల అరెస్టు

ఊరేగింపులో పాల్గొనినందులకు 6 గురు పురుషులు అరెస్టుచేయబడిరి. (అ. ప్రె.)

బంగాళరాష్ట్రము

బెంగాలు ఆర్డినెన్సు అరెస్టు

రణఘాటి, జనవరి 14:—

బెంగాలు అవసరాధికారముల ఆర్డినెన్సు కింద నోటీసుచేయబడియున్న కేశవమిత్రగారు, కాంగ్రెసు సంఘస్థాపకులు బెంగాలు ఆర్డినెన్సు క్రింద యీదినం ఉదయం పురము పోలీసుదాటేనందులకు అరెస్టుచేయబడిరి. (ఫ్రీ ప్రె.)

కృష్ణనగరు అరెస్టులు

కృష్ణనగరు, జనవరి14:—

నిర్మలనళినిఘోషు, బివరాణిదాసు, అపర్ణ అధికారి, సుప్రీతి మజూందారుగార్లు కస్తూరిబాయి గాంధి అరెస్టుసందర్భమున ఊరేగింపు జరిపినందులకు అరెస్టుచేయబడిరి.

కృష్ణనగరు జిల్లాకాంగ్రెసునియంత ప్రొ॥ వీరేశ్వరబోసుగారు సభలో ఉపన్యసింపుచుండగా అరెస్టుచేయబడిరి. నవద్వీపం వలంటీర్లు నల్లగికి పెరి 8 నెలలు కఠినఖైదు విధింపబడెను. వీరి నేరము పికెటింగు.

ఖర్గపూరులో స్త్రీల పురుషుల అరెస్టు

మిడ్నపూరు, జనవరి 14:—

జిల్లాలో పేరుగల స్త్రీ చారు శీలాదేవిగారును ఆదిత్య కుమారబాండర పులీన విహారిమైతి, కుమారకృష్ణమైతిగార్లు అవసరాధికారముల ఆర్డినెన్సుక్రింద అరెస్టుచేయబడిరి.

తంగేలులో నోటీసులు

తంగేలు, జనవరి 13:—

అవసరాధికారముల ఆర్డినెన్సుక్రింద కాంగ్రెసు ప్రముఖులు అబూ మహమ్మదు అథసర్ హుసేన్ జోగేంద్రచంద్ర మజూందారు (తండేలుపుర పాలక సంఘాధ్యక్షుడు) చారు చంద్రరాయి, డా॥ సుకుమారబోసు, నళినీనాథ మైత్రిగార్లకు పై నోటీసులు జారీచేయబడెను. (ఫ్రీ ప్రె.)

తమ్లూక్, జనవరి 13:—

ఇచట 10 మంది కాంగ్రెసు ప్రముఖులమీద అవసరాధికారముల ఆర్డినెన్సుక్రింద నోటీసులు జారీచేయబడెను. మరి 30 నోటీసులు మండలంలో యితర పురములందు జారీచేయబడుచున్నవి. సుమారనారాయణ జనగారు అవసరపు ఆర్డినెన్సు క్రింద అరెస్టుచేయబడిరి.

పాబ్నా "నియంత" అరెస్టు

పాబ్నా, జన 13:—

జిల్లా కాంగ్రెసు నియంత పరేశచంద్రరాయగారు అరెస్టు చేయబడిరి. జ్ఞానరంజన సర్కారుగారిమీద నిన్న నోటీసు జారీ చేయబడెను.

జమీందారులకు శిక్ష

144 వ సెక్షన్ ఉల్లంఘన కని అరెస్టు చేయబడిన 18 మందిలో 16 మందికి 6 నెలలు కఠినఖైదువిధింపబడెను. వీరిలో 60 ఏండ్లవృద్ధుడు రాయి నళినీలిఖితగారున్ను, జవారీ జమీందారు, దువత నాగ జమీందారును కలరు. మిగిలినయిర్వురికి చెరో 100 జరిమానా చెల్లింపనిచో 8 నెలలు కఠిన ఖైదు విధింపబడెను. అ. ప్రె.

నవఖాలీలో అరెస్టు

నవఖాలీ, జనవరి 13—

144 వ సెక్షన్ ఉల్లంఘనవలన, 4 గురు కాంగ్రెసువారులు అరెస్టుచేయబడిరి. అనేకులపై అవసరం నోటీసులు జారీచేయబడినవి. (ఫ్రీ ప్రె.)

కొమిల్లా అరెస్టులు

కొమిల్లా, జనవరి 13:—

మవాల్వి అబ్దుల్ ఖలేక్, కృష్ణగోమికగార్లు అవసరం ఆర్డినెన్సుక్రింద అరెస్టుచేయబడిరి. అబ్దుల్ వహాదు, నిబరన్ ఘోషుగార్లు రాజాకు రెండు మూరలు తమ్ము తెలుపుకోవలసినదిగానూ, ఊరు వదలిపోరాదనియు అవసరంనోటీసులు స్వీకరించినారు. (ఫ్రీ ప్రె.)

వంగరాష్ట్రములో 272 సంఘములు నిషేధింపబడుట

కలకత్తా, జనవరి 14:—

కాంగ్రెసు సంఘములును, దానికి సంబంధించిన యితరసంఘములును 272 వంగరాష్ట్రములో నిషేధింపబడినవి. వీనిలో 100 గతసంవత్సరము ఉద్యమమును తీవ్రముగా కొనసాగించిన మిడ్నపూరుజిల్లాలో కలవు.

పోలీసుకమిషనరు ఉత్తరువును ఉల్లంఘించినందుకు యువకులకు శిక్ష

కలకత్తా, జనవరి 13:—

పోలీసుకమిషనరు ఉత్తరువు నుల్లంఘించుచు కాలేజిస్క్వేరులో సభగావించినందులకు 8 మంది యువకులు 6 నెలల కఠినశిక్ష విధింపబడిరి. ఎట్లు కరపత్రములను గలిగియున్నందుకు ఒక ఉత్తర దేశస్థుడు 4 నెలలు కఠినశిక్ష విధింపబడెను. ఇంకొకనికి 3 నెలలు కఠినఖైదు, 50 రూపాయలు జరిమానా, అక్రమసంఘములోనికి ప్రవేశించినందుకు విధింపబడెను. (అ. ప్రె.)

విదేశీదుకాణములను పికెటు చేసినందుకు శిక్షలు

కలకత్తా, జనవరి 12:—

హౌరాలో విదేశీగుడ్డల దుకాణములను పికెటుచేసినందులకు 8 గురు పురుషులను, 2 స్త్రీలును 4 నెలలు కఠిన శిక్ష విధింపబడిరి. ఇంకా ముగ్గురు 6 నెలలు కఠినశిక్ష విధింపబడిరి.

పోలీసుఉత్తరువు నుల్లంఘించి కాంగ్రెస్ పతాకతో ఊరేగినందుకు యిద్దరికి 3 నెలలు, 3 గురికి 1 నెల కఠిన ఖైదు విధింపబడెను. (అ. ప్రె)

చిత్తరంజనుని సోదరిపై నోటీసు

కలకత్తా, జనవరి 14:—

సభలలోను, ఊరేగింపులలోను, ప్రదర్శనములలోను పాల్గొనరాదనియు, శాసనోల్లంఘనమునకు ఏ విధమైన సాయమునుగూడ చేయరాదనియు కీ॥శే॥ చిత్తరంజనదాసుగారి సోదరియగు ఊర్మిళా దేవిగారికి ఉత్తరవులు జారీ చేయబడెను.

రాధా బజారులో కల్లంగడుల పికెటింగు

రాధా బజారులో కల్లంగడుల పికెటింగు చేసినందుకు 5 శాంతి సైనికులు 6 నెలలు కఠినశిక్ష విధింపబడిరి.

పోలీసు కమిషనరు ఉత్తరువుల నల్లంఘించి బుత్తాబజారులో పికెటు చేసినందుకు యిద్దరు అరెస్టు చేయబడిరి.

'సత్యాగ్రహ సంవాద్' అను కరపత్రమును పంచిపెట్టినందులకు ఒకశాంతి సైనికుడు 6 నెలలు కఠినశిక్ష విధింపబడెను. ఇది బెంగాల్ కాంగ్రెస్ నాయకునిచే ప్రచురింపబడినది.

కలకత్తాపేటలలో ఈవారము 19 అరెస్టులు

ఆర్డినెన్సుల నుల్లంఘించినందులకు ఈ వారము 19 మంది పురుషులు కలకత్తా పేటలలో అరెస్టు చేయబడిరి.

అక్రమ సంఘ సభ్యులైనందుకును, పికెటింగు చేసినందులకును, నిషేధింపబడిన కరపత్రములను పంచిపెట్టినందులకును బుర్రాబజారు కాంగ్రెస్ నాయకుడగు విశ్వనాథకపూరుగారును, యింకా 7 గురును అరెస్టు చేయబడిరి. అ. ప్రె.

ఎమర్జెన్సీ ఆర్డినెన్సు డార్జిలింగు జిల్లాకు వర్తింపబడుట

కలకత్తా జనవరి 14—

తారీఖునుండి ఎమర్జెన్సీ పవర్సు ఆర్డినెన్సునందలి మరతులు డార్జిలింగుకు వర్తింప జేయబడునని కలకత్తా గజెట్టు ప్రకటించుచున్నది. (అ. ప్రెస్)

హౌరాలో 144 సెక్షను ప్రకటింపబడుట

కలకత్తా జనవరి 13:—

డబ్బు మూలకముగా నేడు హౌరాలో 144 సెక్షను ప్రకటింపబడినది దీనిద్వారా, సభలు, ప్రదర్శనములు నిషేధింపబడినవి. (అ. ప్రెస్)

అక్రమ కరపత్రములను పంచి పెట్టుటకు శిక్ష

కలకత్తా, జనవరి 14:—

సత్యాగ్రహోద్యమాభివృద్ధినిగూర్చి అక్రమ కరపత్రములను పంచిపెట్టినందులకు కమలాఆచార్య 6 నెలలు కఠినశిక్ష విధింపబడిరి. (ఫ్రీ ప్రెస్)

బెంగాలీ యువకులు సొమ్ము నపహరించుట

కలకత్తా, జనవరి 13:—

6 గురు బెంగాలీ యువకులు బెల్గాచియా రోడ్డు వద్ద భూపతినాథ ఘోషు అను నొక వర్తకుని యింటికి నేడి తెల్లవారు ఝామున వచ్చి పిస్తోళ్లను, కత్తులను చూపించి బెదరించి పది రూపాయలను కొన్ని శాలువలను అపహరించి మోటారుకారులో నెక్కి పారిపోయిరి. ఇంతవరకును ఎవరును అరెస్టుచేయబడలేదు. (ఫ్రీ ప్రె.)

బెంగాలు ఆర్డినెన్సు

కలకత్తా, జనవరి 14:—

చిటగాంగు దోపిడికేసు సందర్భములో అనుమానింపబడి అరెస్టు చేయబడిన సుహాసినీదేవి అటుపిమ్మట వదలిపెట్టబడెను. ఈమె కార్పొరేషను బాలికాపాఠశాలకు ప్రధానోపాధ్యాయిని. బెంగాలు ఆర్డినెన్సు ననుసరించి తిరిగి అరెస్టు చేయబడెను.

కలకత్తా నగరమున ఉత్తరభాగమందు పట్టుకొనబడిన ఆయుధముల కేసు సందర్భములో నేడు సోదాలు చేయబడెను. 4 గురు యువకులు అరెస్టు చేయబడిరి. (అ. ప్రె.)

సాయుధులై 13 వేల రూపాయలు అపహరించుట

నేత్రకోణ, జనవరి 13:—

సుమారు 12 మంది బందిపోటుదొంగలు రివాల్వరులతో ఆయుధములతో సూర్యకుమారపాఅనునతని యింటికివచ్చి ఇనుపపెట్టెలోని సొమ్మును పైకితీసి 13 వేల రూపాయల రొక్కమును, నగలను ఎత్తుకొనిపోయిరి. ఇంటియజమానిని కుడి పిక్రయోద తుపాకీతో కాల్చిరి. (ఫ్రీ ప్రె.)

వైద్యుని అభిప్రాయము "ఒక పునరుద్ధరణము!"

ఈ దిసవ చిత్రింపబడిన పటములు ఇంగ్లాండునందు, గిల్డుఫోర్డులో బెల్‌ఫీల్డున్ రోడ్డున నున్న హుక్ అను శిశువు. ఆ శిశువు వ్యాధిగ్రస్తుడై, ఇక బ్రతుకడని ఆశ వదలుకొనిరి. అప్పుడు కా & గేటు పాలాహారము నీయగా ఆతడు పునరుద్ధరింపబడుట యీ పటములు చూపించుచున్నవి.



"కా & గేటు"కు పూర్వము
వయస్సు 4 నెలలు.

"కా & గేటు"కు పిమ్మట
వయస్సు 10 నెలలు.

జన్మించిన కొద్దికాలమునకు ఈ శిశువునకు కక్కువాయి దగ్గు సంభవించెను. క్రమేణ క్షీణింపసాగెను. రొమ్ము పడిపోవుట, ఊపిరితిత్తులవాచుట, మున్నగువ్యాధులు కూడ నాదగ్గు ననుసరించినవి కాని మిగుల కష్టముమీద నవి యాపుగల కాబడినవి. అప్పుడాశిశువు మిగుల దుర్బలుడై యుండి ఏ యాహారము నిచ్చినను అనుకూలముగా లేకుండెను. వైద్యుడు 30-6-1930 తేదీన యిట్లు వ్రాసెను.

"ఎన్నిపదార్థము లుపయోగించినను ఏమియు ప్రయోజనము లేక పోయెను. కా & గేటుయొక్క ఫలితములు నిజముగా అద్భుతమైనవి. వాస్తవమున, ఈసందర్భమొక పునరుద్ధరణమే యననును."

(సం).....యం. బి. సి.హెచ్. బి.

హుక్ అను ఆశిశు విషయ శీఘ్రప్రచార్యనములందు 2 బహుమతుల బడసెను.

COUPON — COUPON

ఈ కూపనుమీద పేరును విలాసమును వ్రాసి, నమూనానిమిత్తము 2 అణాలతో ఏజెంట్లకు పంపుడు.

పోస్టుఖర్చులు భరించి పంపుదురు.



పేరు .....
విలాసము .....
.....
.....

క్రిములు లేవు. చేతితో తాకబడలేదు.

భారతదేశమునకు సోల్ ఏజెంట్లు:— 5

కార్ అండు కో, లిమిటెడ్.,
బాలార్డు ఎస్టేటు, బొంబాయి. మరియు, కలకత్తా, కరాచీ, మద్రాసు.

"కా & గేటు ప్రత్యేకపు ప్రొత్తటిన్నులలో యొప్పటి కప్పును వేయబడి మూయబడుచుండును. ప్రతిటిన్నుయందును పరిపూర్ణస్థితిలోనున్నట్లు గ్యారంటీ పత్రముండును.

ఎందులకు వారు నిస్సహాయులై యున్నారు?

రైతులును, పారిశ్రామికులును ప్రాచీనకాలపు రక్షించినవాగ్నే.



ది మద్రాసు పెన్సిల్ ఫ్యాక్టరీ,
తపాలాపెట్టె 86, మద్రాసు. నెం. 2

ఇదివరకు తెనుగులో యిటువంటి గ్రంథము లేదు. అన్ని వ్యవహారములకు అందరికీ ఉపయోగము

వెల పోస్టేజిసహా] **వ్యవహారచంద్రిక** [రూ. 6-0-0

800 పుటలు గలిగి దళసరిబైండు చేయబడివున్నది. ఇందులో సివిల్, మునసబుకోర్టు, జిల్లా కోర్టు దావాలు, అప్పీళ్లు, వ్యవహారములు, గ్రామపంచాయితికోర్టులు వాటిచట్టము, దావాల వివరము క్రిమినల్, మేజిస్ట్రేటు, డిప్టికలెక్టరు, పోలీసు, కోర్టువ్యవహారములు, చార్జీలు, పిటీషన్లు, ఇండియన్ పినల్ కోడ్డు, సివిల్ ప్రొసీజరుకోడ్డు, సబురిజిస్ట్రారు, జిల్లారిజిస్ట్రారు, ఆఫీసుల దస్తావేజుల వ్యవహారములు, లోకల్ బోర్డు, మునిసిపాలిటి, యూనియన్, తాలూకాజిల్లాబోర్డుల ఆక్టులు, కోర్టు ఫీజు, జనరల్ స్టాంపు, ఇనపాల్వెన్సీ, ఇన్‌కంటాక్సు, క్యాటిలు ట్రెస్‌పాస్ ఆక్టులు రివిన్యూ లాహా శీలుదారు, డిప్టికలెక్టరు, గ్రామమున్సబు, వగైరా వ్యవహారములు, వడ్డీలెక్కలు ఎంత మొత్తము కైనను, ఎంత వడ్డీకైనను, భూమి, శిస్తు, తరం, యెకరాలు, శెంట్లు ప్రకారం, పైసా, మొదలు యెంత మొత్తముకైనను తెల్పు లెఖన్నూ, ఇజేమాదిరి జీతములు, వగైరాచూచు టేబిల్సున్నూ వర్తక సంబంధములన్నూ ఇంకను అనేక వ్యవహారములు గలవు. ఈగ్రంథము అధికారులు అనధికారప్రముఖులయొక్క మంచిమంచి అభిప్రాయములను పొందియున్నది. 1932 సంవత్సరమున అనుభవము పుచు యోగించు క్రొత్తచట్టములే ఇందు గలవు.

ఆర్డర్ ఇబ్ లిషింగు హౌసు, కాటన్ పేటు, బెంగుళూరు సిటి అని వ్రాయుడు

అద్భుతము! ఆశ్చర్యము!! విచిత్రము!!!

మీ పాత గ్రామోఫోన్ రికార్డులను పారవేయకుడు.
వాటిని తిరిగి బాగుచేయవచ్చును.

"జెడ్"

చెడిపోయిన రికార్డులకు తిరిగి కీరను పోయరును.

వెల సీసా 1 కి రు 2. (దాదాపు 25 రికార్డులకు సరిపోవును) వి. పి. పి.

ఏజెంట్లు కావలెను:—

బెక్ కో అండు కో, తపాలాపెట్టె 1003

తపాలా దోపిడీ కేసు

రాజసాహీ, జనవరి 13:—

పుట్టియాలో తపాలా దోపిడీ జరిగియుండెను. సదరు దోపిడీ సందర్భములో బిజన్ కుమార సేను గుప్త (విద్యార్థి) అమలేందు బాగ్చీ (న్యాయవాది పరీక్షా విద్యార్థి) అరెస్టుచేయబడియుండిరి. వారి వద్ద ఆయుధములును, ఇన్నూరు కవర్లును దొరికిన మని ప్రాసిక్యూషను తరఫున వాదింపబడెను. ముద్దాయిలు తాము నిర్దోషులమని వాదించిరి—

సర్ చార్లెస్ టాగార్టుగారి హత్యా ప్రయత్న నేరము

మున్షీగంజ్, జనవరి 13:—

బినాయిభూషణ దత్తా గుప్తా అను వతడు సర్ చార్లెస్ టాగార్టుగారి యెడ గావింపబడిన హత్యా నేరములో నోక ముద్దాయిగా అనుమానింపబడియుండెను. కాని తప్పించుకొనియుండెను. ఇతడిప్పుడు అరెస్టు చేయబడెను.

తెలిర్యాగు దోపిడీ కేసులో తప్పించుకొని తిరుగుచున్న స్వదేశభూషణ ఘోషుగారుకూడ పట్టుకొనబడిరి. హరేంద్రచంద్రదాసు అను విద్యార్థికూడ శ్రీరాదుచంద్రరాయిగారి యింట అరెస్టుచేయబడెను. మూడురివాల్వరులను కొన్ని తోటాలును, కత్తులును అచట పోలీసువారికి దొరికెను. రాయిగారుకూడ అరెస్టుచేయబడిరిగాని విడిచిపెట్టబడిరి. (అ. ప్రె.)

ఇటీవల ఆయుధములతో సహా జరిపియుండిన దోపిడీకేసు సందర్భములో కుంజమోహంకరుగారును జోగీంద్రబరారీగారును అరెస్టు చేయబడిరి. (అ. ప్రె.)

డక్కా, జనవరి 14:—

బరీంద్రాను అను వతడు హిజ్లీవద్ద నిర్బంధితుల క్యాంపులో నిర్బంధితుడైయున్నాడు. అతని తండ్రి రాజేంద్రరాయి అతనిని కలుసుకొని మాట్లాడి తిరిగి రాగానే అరెస్టు చేయబడెను.

ఆయుధముల చట్టము ననుసరించి శిక్షలు

లాహోరు, జనవరి 13:—

అబ్దుల్ మాలిక్ అనువతడును, హరిప్రకాశ్ గారును అక్టోబరు 27 తేదీని కొన్ని రివాల్వరులను తోటాలను తమవశమం దుంచుకొన్నందులకై అరెస్టుచేయబడిరి. నేడు వారికి ఆయుధశాసనములోని 20 సెక్షను ప్రకారము 1 సం॥రము 2 సం॥రములు వరుసగా శిక్షవిధింపబడెను. (ఫ్రీ ప్రె.)

విప్లవకారులకు శిక్ష

లాహోరు, జనవరి 13:—

చునిలాలు అను నతడు విప్లవోద్యమము కొరకై భూస్వాములందరను పైకమును చెల్లించవలయునని బెదరించుచు కొన్ని ఉత్తరములను వ్రాసియుండెను. భగత్ సింగును ఉరిదీసినందుకై గవర్నమెంటువారి యెడల పగసాధించుట కుద్యోగించితిమని ఆఉత్తరములో వ్రాయబడెను. భూస్వాములు పైకము యివ్వనియెడల వారియిండ్లు తగులబెట్ట బడునని ఆఉత్తరములో వ్రాయబడెను. ఈఉత్తరములను వ్రాసినందుకై 1 సం॥రము కఠినశిక్ష విధింపబడెను. (అ. ప్రె.)

డక్కా అరెస్టులు

భార్యాభర్తలు కలసి జైలుకు

డక్కా, జనవరి 13:—

శ్రీమతి పరమసుప్త శ్రీమతి సునీతిబాను, సునీతిభర్త కచీంద్రబానుగారు, మరి మువ్వురు కన్యలు, దేవేంద్రనాథ సేన్, ప్రబోధచంద్ర రాయిగార్లు అసహకరణ ఆర్డినెన్సు క్రింద నవాబ్ గంజ్‌లో అరెస్టు చేయబడిరి. మలీకండలో జ్ఞానేంద్రనాథదాసు మధుసూదన విద్యావినోదిగార్లు అరెస్టయిరి. నవాబుగంజ్‌లో అరెస్టయినవారిలో మరికొందరి పేర్లు:—శ్రీమతి సుఖలతదాసుగుప్త, శ్యామల తమూత్రధార్, అమియబాలాగార్లు అమియాతోకూడ 1½ యేడు యీ సుగల శిక్షవుడు తయారైపోయినది. (ఫ్రీ ప్రె.)

జెస్సూరు అరెస్టులు

జెస్సూరు, జన 13:—

స్థానిక కాంగ్రెసుసంఘ కార్యదర్శిగానుండిన వాడు హరిదాసభట్టాచార్యుడును, మరి మువ్వురు కాంగ్రెసు ప్రముఖులును అవసరం ఆర్డినెన్సుక్రింద అరెస్టుచేయబడిరి.

విజయచంద్రరాయి మున్నగా గల యిరువురకు బందబిలాలో ఊరు కదలకూడదనే నోటీసులు ముట్టినవి. (ఫ్రీ ప్రె.)

రాజబారి, జనవరి 13:—

144-వ సెక్షన్ ప్రయోగమైనది. ఒకానొక కలకత్తా ఇంజినీరింగు ఫరములో అకౌంటెంటు సరోజ కుమార సేన్‌గారు నిన్నటిదినం బెంగాలు క్రిమినలు లా సవరణచట్టముక్రింద అరెస్టుచేయబడిరి.

సభను ప్రకటించుచున్న దక్షిణ రంజన దత్త నిధుభూషణ దత్తగార్లు అరెస్టుచేయబడిరి.

అవసర కాంగ్రెసుసంఘ నియంత తాడాపాద లాహిరి. వలంటీరు దళాధిపతిరాయిగారు మరి పలువురు కాంగ్రెసువారులు 144 ఉల్లంఘించిసభ చేసినందులకు అరెస్టుచేయబడిరి.

మున్షిగంజ్, జనవరి 14:—విశ్వేశ్వరచౌదరి గారు పికెటింగు ఆర్డినెన్సుక్రింద 6 నెలలు కఠిన ఖైదు విధింపబడిరి. సుకుమార పాల్ గారికి ఇదేశిక్ష విధింపబడెను.

నెట్రోకోన, జనవరి 13:—

పోలీసులు కాంగ్రెసు కార్యాలయం, కాంగ్రెసు యువజన సనాతనసంఘ లక్ష్య [illegible] స్వాధీనపరచుకొన్నారు. అవసరం [illegible] కి నోటీసులు ముట్టినవి. (ఫ్రీ ప్రె.)

ఖద్దరు ధరించిన యూరపియనుపై లాఠీ ప్రయోగము

లాఠీ ప్రయోగమును దక్షిణ ఇండియా వర్తక సంఘమువారు ఖండించుట

తిరుపత్తూరు ఆశ్రమమునకు చేరిన డాక్టరు యస్. పాటను అను ఆంగ్లేయుడు ఖద్దరు వస్త్రములు ధరించి చైనాబజారు రోడులో పోవుచుండగ పోలీసువారు వచ్చి అతని పేరు అడ్రెసు అడిగిరనియు, అతడు వివరములు తెలుపక తాను బీదలకై పనిచేయువాడనిమాత్రముచెప్పెననియు తెలియుచున్నది. అందుపై ఇరువురు సార్జంటులు డాక్టరు పాటనుగారిని లాఠీలతో కొట్టిరనియు వారికి దెబ్బలు తగిలినవనియు తెలియుచున్నది. పిమ్మట వారిపై నీటి గొట్టముద్వారా నీరు కొట్టబడెను. ప్రక్కనున్న వారు పాటనుగారికి వైద్యసహాయ మొసగ యత్నించిరిగాని వారు సరాసరి వై. యం. సి. ఎ. భవనమునకువెళ్లి గాయములకు కట్లుకట్టుకొని ఉడుపులు మార్చుకొని క్రైస్తవకళాశాల ప్రిన్సిపాలు రెవరెండుహాసుగారివద్దకు వెళ్లిరి. జరిగినవిషయములను హాసుగారికి వీరు వివరించిరనియు ఎట్టిచర్య తీసికొన వలయునను విషయమై వీరు ఇరువురు ఆలోచించుచున్నారనియు తెలియుచున్నది. నిన్నటిదినమే వారుతిరుపత్తూరుకు పోవనుద్దేశించి యుండిరి. కాని లాఠీప్రయోగము అనంతరము ఒకదినము అధికముగ ఇచ్చటయుండ తీర్మానించుకొనిరి. మిత్రులనేకులువారినిచూచి పరామర్శగావించిరి. సాయంకాలము వీరు పీపిల్స్ వైద్యశాలకువెళ్లి అచ్చట గాయములుచెందియున్న వాలంటీరులనుచూడ ప్రయత్నించిరి. గాని వైద్యశాల యెదుట కాపలా కాయుచున్న పోలీసువారు డాక్టరు పాటనుగారిని లోపలికి పోనివ్వలేదు.

నిన్నటిదినముకూడ వాలంటీరులు పికెటింగు జరిపిరనియు పోలీసువారు వారిని లాఠీలతో తరుమ గొట్టిరనియు తెలియుచున్నది.

డిక్టేరు పాటనుగారు స్కాట్లాండు దేశపు మనవరియనియు, తిరుపత్తూరులో ఒక ఆశ్రమమును వైద్యశాలను జరుపుచున్నారనియు క్రైస్తవ కళాశాల ప్రిన్సిపాలు హాగ్‌గారి ఆతిథిగ వీరు మద్రాసునందున్నారనియు తెలియుచున్నది.

దక్షిణ ఇండియా వర్తకసంఘము

లాఠీఛార్జీలను ఖండించుట

మద్రాసు, జనవరి 15:—

దక్షిణ ఇండియా వర్తకసంఘపు కార్యవర్గము వారు ఈవారము ప్రారంభమున సమావేశమై ఈ క్రింది తీర్మానము గావించిరి:—"శాంతి శాసనములను సంరక్షించుటకై మద్రాసు ప్రభుత్వము వారు తీసికొను చర్యలను దక్షిణ ఇండియా వర్తక సంఘమువారు ఆమోదించుచు వాలంటరీలు పికెటింగు చేయరాదని దాక్షిణ్యము లేక పోలీసువారు కొట్టుటను ఈ సంఘమువారు తీవ్రముగ ఆక్షేపించుచున్నారు"

బెల్లిచేరి అరెస్టు: శిక్ష.

బెల్లిచేరి, జనవరి 12:—

కల్లుదుకాణము ఎదుట పికెటింగు చేసినందులకు ఇరువురు కాంగ్రెసు వాలంటీరులు అరెస్టు చేయబడిరి. లాఠీచార్జి కూడ జరిగినది. వీరికి 6 నెలలు కఠినశిక్ష 10 రూపాయలు జరిమానా జరిమానా చెల్లించనిచో 6 వారములు శిక్ష విధింపబడెను.

వృద్ధనగరు శిక్ష

వృద్ధనగరు, జన 14:—

కాంగ్రెసు ఉద్యమమునందు సంబంధమున్న దను సందేహముపై అరెస్టు చేయబడిన మాటియప్ప దేవరుగారికి 18 నెలలు కఠినశిక్ష విధింపబడెను. మేసలూరు గ్రామమున 144-వ సెక్షను క్రింద ఉత్తరువులు ప్రకటింపబడినవి.

తిరుచంగోడు అరెస్టు

తిరుచంగోడు, జనవరి 11:—

కరూరు తాలూకా డిక్టేటరు తంగవేలు శెట్టిగారు నేటిదినము అరెస్టు చేయబడిరి. వీరిస్థానమున నాన్నసాహేబుగారు డిక్టేటరుగ నియమింపబడిరి. (ఫ్రీ ప్రె.)

భారత శాసనసభలో రంగయ్యరుగారి తీర్మానము

సభను నిలిపివేయవలెనని అడ్జర్నమెంటు మోషనును ఉపపాదింప గోరెదనని రంగయ్యరుగారు నోటీసు పంపుట

లాహోరు, జనవరి 15:—

ఈసారి లెజిస్లేటివు అసెంబ్లీ ఢిల్లీలో సమావేశమైన మొదటి దినమున "గాంధిగారిని అరెస్టు చేసి యింటరుగు చేసినందులకు సభను అడ్జర్నుచేయవలెను" అను తీర్మానమును నేడు ఉపపాదింప గోరెదను అని డెయిలీ హెరల్డు పత్రికా సంపాదకుడగు సి. ఎస్. రంగయ్యగారు. ఎం. ఎల్. ఎ. గారు నోటీసు పంపిరి. (ఫ్రీ ప్రె)

మహాభారత చిత్రమాల

ఎమ్. ఎస్. శర్మా అండుసన్సు

2/96 బిగస్ట్రీటు, ట్రిప్లికేను మదరాసు.

1. ధర్మజరాజనూయ యాగమునందుఅర్ఘ్యము నొసగుటకు శ్రీ కృష్ణుడే అర్హుడని భీష్ముడు ధర్మజున కెరిగించుట.
2. శ్రీ కృష్ణుడు శిశుపాలుని వధించుట.
3. ధర్మజుడు జూదమునందోడెనని ప్రాతిగామి ద్రౌపది కెరిగించుట.
4. నిండు సభలో దుశ్శాసనుడు ద్రౌపది తల వెండ్రుకలను పట్టి లాగుట.
5. పాండవులు ద్రౌపదితోగూడ అరణ్యమున కేగుచుండుట.
6. మార్కండేయ రుషి ధర్మజునకు సావిత్రీ ఉపాఖ్యానమును తెలుపుట.
7. ఉత్తర గోగ్రహణ వార్తను గోపాలురు ఉత్తరున కెరిగించుట.
8. బృహన్నలగానున్న అర్జునుడు కౌరవుల నోడించి గోగణమును మరలించుట.
9. శ్రీ కృష్ణరాయబారము.
10. రణరంగమున శ్రీ కృష్ణుడు అర్జునునకు భగవద్గీతల నుపదేశించుట.

శ్రీహరినాథ తాకూరుగారి దేశామృతము

కూచి నరసింహంగారి ప్రశంస

మహారాజశ్రీ ఆర్. దాస్‌గారంపిన శ్రీ హరనాథ తాకూరుగారి "ఉపదేశామృతము" యొక్క ప్రథమ భాగము చదివి చాల నానందించితిని.

ఇందు శ్రీ గౌరాంగస్వామి యావేశావతారమని విశ్వసింపబడుచున్న శ్రీ హరినాథ బాబాగారి జీవిత పంక్రమమును, ప్రకృతి రహస్యము సంసార రహస్యము, భాగ్యతత్త్వము, మున్నగు పదునొకండు శీర్షకములతో ఆతడు చేసిన పదుపదేశములును ఉన్నవి. ఆ మహానుభావునియొక్కయు వారి ధర్మపత్నియొక్కయు చిత్రపటద్వయముకూడ నున్నది.

అనువాదకులు మ-రా-శ్రీ చింతా దీక్షితులు బి. ఏ. ఎల్. టి. గారు మొదటి యధ్యాయములో బ్రహ్మశ్రీ తల్లావఝుల శివశంకరశాస్త్రిగారి యాంధ్రీకరణముకూడనున్నది. గ్రంథము వ్యావహారికాంధ్రములో వెలిగింపబడినది. ధార యవర్గకముగానున్నది. పుస్తకము వెల యెనిమిదణాలు "పి. ఆర్. దాస్‌గారు శ్రీ హరనాథతత్త్వ ప్రచారిణీ సభ సూర్యారావుపేట, కాకినాడ" అని వ్రాసిన బ్రతులు దొరకగలవు.

సంసారములోనుండి తరింప జూచు భక్తుల కమూల్యమైన యుపదేశము లిందు లభ్యములగుచున్నవి. "ప్రకృతి రహస్య" మందలి భావములని గూఢముగానున్నవి. శ్రీ గౌరము ప్రధాన ధర్మముగా బోధింపబడినది. ఈ మహాపురుషుడు గలిపిన పథ్యాదనము లవలంబించి యాచరణములో బెట్టువారికి సంసార యాత్ర సునాయాసముగా సుఖకరముగా సాగునని నేను నమ్ముచున్నాను.

భీమవరం

అరెస్టు

జనవరి 14:—

రిజర్వుపోలీసులు భీమవరం గ్రామములో తిరుగుచున్నారు. 12 వ తేదీని యీ గ్రామంలో జాతీయపతాకములు అన్నియు రిజర్వు పోలీసులు తీసుకపోయినారు.

మట్టి లక్ష్మీనారాయణగారికిన్ని మరి కొందరి మీదమన్ను యీక్రింది నోటీసును అమలు జరిపినారు.

పశ్చిమగోదావరిజిల్లా కాంగ్రెసు కమిటీ నిమిత్తములు లా ఎమెండుమెంటు ఆక్టు ప్రకారము అక్రమసంఘ మని స్థిరపర్చబడినందున, ఆ సంఘమును పురస్కరించుకుని ఏమి చెప్పినను, జర్గిందినను, మీరు అరెస్టు చేయబడి శిక్షింపబడుదు రని తెలుసుకొనవలెను.

ఆర్. సుబ్బయ్య,
10 జనవరి 1932. జిల్లా మేజస్ట్రేటు.

ఈ నోటీసు అమలు జరిపినపుడు ముట్టి లక్ష్మీనారాయణగారు పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు కమిటీ 4 వ జనవరి తేదిని రద్దుచేయబడిన దని అటువంటి సంఘము యిప్పుడు లేదనియు, నోటీసు రెండవపుటను వ్రాసినారు.

శ్రీ యుతులు 1 ముట్టి లక్ష్మీనారాయణ, 2 దంతులూరి నారాయణరాజుగారు, 3 పాలకోడేటి వీర్రాజుగారు, 4 బుద్ధిరాజు నాగభూషణరావుగారు, 5 భూపతిరాజు రామమూర్తి రాజుగారు భీమవరంలో నిర్బంధించబడినారు. విచారణ యింకా జరగలేదు. వీరందరు ఏమి నేరము చేసినది తెలియలేదు

శ్రీ భగవన్నారాయ.

తిరుపతిబాంకిలో దొంగతనము

ఏమియును పోలేదు

తిరుపతి, జనవరి 16:—

తిరుపతి టపును "బాంకిలో కన్నపుదొంగతనమును గూర్చి విలేఖరి వ్రాసిన విషయములు సరిగా లేవు. దొంగలు బాంకిలో ప్రవేశించిన సూచన లేవియును కనబడలేదు. ఏమియును పోలేదు. ఇనుపపెట్టెల సీళ్ళు సరిగా నున్నవి. ఇనుపపెట్టెల గది భద్రపరుపబడెను." అని కార్యదర్శి తంతి వార్తనంపెను.

ఇరవాడ

హీరమండలం (గంజాం)

144 సెక్షను 5-1-32

సబ్‌డివిజనలు మేజస్ట్రేటుగారు, (శ్రీకాకుళం) 144 సెక్షనుప్రకారం, హీరమండలం గ్రామములోను చుట్టుపట్ల ఆరుమైళ్ల ప్రదేశములోను, కాంగ్రెసుసభలు జరుపరాదనియు, కల్లు, సారా విదేశబట్టలకొట్లనద్ద పికెటింగు చేయరాదనియు, సభలకు ప్రజలు హాజరుకాకూడదనియు, యుపన్యసింపరాదనియు, వినరాకూడదనియు, ఇందుపన్యతిరిక్తముగా జరుపరాదనియు, టపటమామూలముగా ప్రకటనచేయించినారు.

ఈదినమునే "ఇరవాడ" లో పైవిధముగా టపటమా వేయించినారు. రెండుమాసములవరకు హీరమండలం గ్రామంలోను, చుట్టు ఆరుమైళ్ల ప్రదేశములోను, పర్లాకిమిడి మునిసిపల్ పరిహద్దులలోను, ఉపన్యసింపరాదనియు వగైరా సంగతులతో యీదిగువవారికి 144 సెక్షనుప్రకారం నోటీసులు అమలుజరిపినారు.

1. శ్రీ గేదెల చంద్రయ్యనాయుడు గారు
2. పార్వతీపురం ఈశ్వరప్పగారు.
3. అంపోలు రంగాచారిగారు.
4. ఆం. గోపాలాచారిగారు. (ఒకవిలేఖరి)

శ్రీకాకుళం వార్తలు

(ఒక విలేఖరి)

శ్రీయుత రామకృష్ణారావుగారికి ఒక సంవత్సరము కఠినశిక్ష

గంజాంజిల్లా, జనవరి 13:—

11-1-32 తేదీని మధ్యాహ్నము రెండుగంటలకు స్థానిక సబ్ డివిజనల్ మేజిస్ట్రేటుగారు శ్రీ రాకూరు రామకృష్ణారావుగారికి ఒక సంవత్సరం కఠినశిక్ష రూ 200 యిలు జరిమానా ఇవ్వనిచో మరి మూడుమాసములు అదనపుశిక్షయు విధించిరి. కోర్టుయొక్క విచారణయందు రామకృష్ణరావుగారు పాల్గొన నిరాకరించిరి. ఆనాటి రాత్రియే బరంపురం జయిలునకు పంపిస్తు తెలియుచున్నది. గాయములు యింకను పూర్తిగా మానలేదు. గ్రామమునందు అంతయును రిజర్వుసిబ్బంది త్రిప్పబడుచూ యున్నది. రెండు నెలలవరకును 144 సెక్షను గ్రామమందంతటను అమలునం దుంచబడును. ప్రత్యేకముగా కొందరకు 144 సెక్షను జారీచేయబడెను. గంజాం హిందూస్థానీ సేవాదళము అక్రమ సంఘముగా పరిగణించి 13-1-32 తేదీని మల్లాది వెంకట శర్మ ప్రభృతులకు పైనోటీసు జారీ కాబడినది.

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, జనవరి 15:—

వారమరల వాటాల ధరలు నిలకడగ నున్నవి. వ్యాపారము మాత్రము మికముగ జరిగెను. మొదట బొగ్గుగనుల వాటాల తలంపే లేదు. కాని పోను పోను మామూలు ధరలలో కొద్ది వ్యాపారము జరిగెను. మిశ్రమములలో విశేషము లేమియులేవు. గవర్నమెంటు సెక్యూరిటీలు బెట్టుసరిగ నున్నవి.

గవర్నమెంటు సెక్యూరిటీలు

3½% గవర్నమెంటు పేపరు	
ఎస్. జి. ఎల్.	53-6-0
5% ఋణము 1939/44 ఎస్. ఎల్.	79-8-0
1945/55 ఎస్. ఎల్.	90-12-0
6% బాండ్లు ఎస్. ఎల్.	99-4-0
6% యు. పి. బాండ్లు 1921/41 ఎస్. ఎల్.	100-4-0
6½% ట్రెజరీ బాండ్లు 1935	101-4-0
రైల్వేల వాటాలు	
అహమద్‌పూర్ కాట్వా	47-8-0
సి. టి. పలిషుట్ ఫాల్వా	48-0 0
బొగ్గుగనుల వాటాలు	
బెంగాలు ఎస్. ఎల్.	122-0-0
నార్దుమదా	2-12-0
రాణీగంజ్	81-12-0
నారమరల వాటాలు	
బార్నాగూర్ ఎస్. ఎల్.	122-0-0
హుకారా ,,	38-9-0
కమర్ హత్తి ఆర్డినరి ,,	387-8-0
నేషనల్ ,,	20-7-0
నడ్డియా ,,	15-8-0
మిశ్రమములు	
ఇండియన్ గాల్వనైజింగ్	7-0-0
ఇండియను ఇనుము, ఉక్కు	4-1 0
బీహారు బిస్కుటు	2-8-0
బెంగాల్ పేపరు ప్రిఫర్డు	50-0 0
దా చెలించినది	50-0-0
ప్రచారవార వాటాలు	
కాన్పూరు	21-8-0
కారూ అండు కో	11-0-0
న్యూ సేవాన్	12-2-0
సమస్టిపూర్	11-10-0
డిబెంచర్లు	
8% 1922/43 హుకుమ్ చంద్ నారమిల్లులు	103-8-0



ఇది సాపింపబడిన 1898 వ సంవత్సరమును జ్ఞప్తికితెచ్చికొనుడు.

వైద్యరత్న పండిత. డి. గోపాలాచార్యులవారి

కొన్ని ముఖ్యౌషధములు

జీవామృతము

సాధారణపు నరముల దుర్బలత్వము, తలనొప్పి, గుండెదడగుట, కండరముల బలహీనత, మనోశక్తి, పుష్టి నశించుట, తలదిమ్ము, మున్నగువాటిచే, బాధనొందు రోగుల కిదియొక్కటియే జీవము నొసగు భారతదేశాత్మకమైన టానిక్. జీవామృతము శరీరమును సంపూర్ణారోగ్యముతో కాపాడి, ఆరోగ్యమైన కళాకాంతులను, యెర్రని మంచి నెత్తురును, చక్కని మాంసకండరములను, కలుగజేయును.

పెద్ద సీసా రు 3-4-0 చిన్న సీసా రు 1-12-0

అమృతామలకతైలము

శిరస్సును, మెదడును, చల్లపఱచుటలో, ఇది మిక్కిలి యుత్కృష్టమైనది. దీనితో తలంటి స్నానముచేసిన ఉల్లాసమును కలుగచేయును. సీసా 1 కి రు 1-0-0

మాతులుంగ రసాయనము

గర్భిణీస్త్రీల కిది మంచి టానిక్. వాంతియగునట్లుండుట, ఉదయమందు గలుగు పైత్యవికారము, గర్భిణీస్త్రీలకు ప్రసవమునకు ముందును పిమ్మటను గలుగు వ్యాధులను కుదుర్చును. సుఖప్రసూతియగుటకు సహాయపడును. సీసా 1 కి 1-12-0

శశివిలాస్

అన్నివిధములైన జ్వరములను, ముఖ్యముగా మన్యపుజ్వరమును కడుపులో బల్ల యున్నను లేకపోయినను కూడ, సుఖముగాను, నమ్మకముగాను కుదుర్చును. సీసా 1 కి రు 1-0-0

చ్యవనప్రాసన

దగ్గు, శైత్యము, ఇన్‌ఫ్లూయెంజా, రొమ్ముపడిసెము, క్షయ, ఉబ్బసము, గుండెదడుట మున్నగువ్యాధుల కమోఘముగా పనిచేయును. మరియు, దుర్బలులకు టానిక్‌గా కూడ వినియోగపడును. 1 పౌను రు 2-8-0 ½ పౌను రు 1-5-0 ¼ పౌను రు 0-13-0

ద్రాక్షారిష్టము

మెదటికిని, శరీరమునకును, అలసటదీర్చుట కసమానమైనది. దగ్గు, నిద్రలేమి, అజీర్తి వ్యాధుల కుపయోగించును. 1 పౌను రు 1-8-0 ½ పౌను రు 0-14-0

అశోకారిష్టము

మట్టుకట్టు, కసుము, మొదలగు అన్నిరకముల స్త్రీవ్యాధులకు పరమౌషధము. గర్భాశయమునకు శక్తిని బలమును చేకూర్చు టానిక్ 1 పౌను రు 1-8-0 ½ పౌను రు 0-14-0

సంపూర్తి కేటలాగు ఉచితము. ప్రతిచోటను దొరకును. మా ఏజెంట్లవద్ద దొరకును

ఆయుర్వేదాశ్రమము

నెం 151, గోవిందప్పనాయక్ వీధి., తపాలాపెట్టె నెం 287, మద్రాసు

గొప్ప విడుదలవిక్రయము

మూడుగడియారములు, ఆరుబుడ్లు ఒట్టో రు 2-15 0 కే, మరియు 92 బహుమతులు



పైన చూపబడిన ప్రఖ్యాతిగాంచిన మా పరిమళ "ఒట్టోమోటియా"ను ఆరుబుడ్లను రు 2-15 0 కు మాత్రమే కొనువారికి ఈ దిగువ తెలుపబడిన మూడు గడియారములును బహుమతులతోసహా పంపబడును. ఒక రైల్వే టైం డమ్మీ పాకెట్‌వాచ్, ఒక టైంపీస్, గట్టియంత్ర నిర్మాణము గలది (5 సంవత్సరముల గ్యారంటీ), ఒక గోల్డు-గిల్టు డమ్మీ రిస్టువాచీ, ఒక ఫౌంటెన్‌కలము 14 క్యారట్టు రోల్డుగోల్డు గిల్టు పాళీ. ఒక ఉంగరము, ఇంకను అనేక పటములు వగైరా బహుమతులు.

వెల రు 2-15-0 మాత్రమే. ప్యాకింగు, పోస్టేజి 10 అణాలు

AMERICAN COMMERCIAL STORE, Post Box No. 12210, Calcutta.

ఆంధ్ర విశ్వవిద్యాలయ

ఉపాధ్యక్షమహాశయులు

కేసరిగారి దంతధావన నవనీతము నేను కొన్నిరోజులుగ వాడుచున్నాను. బహుతృప్తికరముగ నున్నది. దేశమంతయు స్వదేశీత్రో ముఖరితమగుచున్న ఈశుభదినములలో ఈదంతధావన నవనీతము విదేశీ వెలపోవు ననుట నిస్సందేహము.

—సర్ ఎస్. రాధాకృష్ణన్, వాల్తేరు.

కేసరికుటీరం

ఆయుర్వేద ఔషధశాల, ఎస్ప్లానేడు, మద్రాసు.

అన్ని మందులషాపులలో దొరకును.

హైకోర్టుల తీర్పులు

జాస్తి సాంబశివరావు చౌదరిగారు
బి. ఏ., బి. యల్. అడ్వకేటు-మద్రాసు

(1) తణఖామీదజాబితా: రిసీవరును నియమించుట:—వాదిప్రతివాదిమీద తన పేరమన్న తణఖా పత్రమునుబట్టి దావా దెచ్చెను. ఆ దావాలోని ఆస్తిని దావా పరిష్కారమయ్యేవరకును కట్టుబడికిచ్చి అందువల్ల వచ్చినసొమ్మును కోర్టులో దావా బాకీక్రింద నిల్వచేయుటకుగాను ఒకరిసీవరును నియమించవలయునని కోర్టువారిని కోరుచు వాది సి. ప్రొ. కో. 40 ఆ. 1 రూలుక్రింద అప్లికేషను పెట్టెను. కోర్టువారు రిసీవరును నియమించుటకుమారుగ, దావాధూములను ప్రతిపంచత్సరమున్ను కవులునకు నేలంపాటబాడి వచ్చినడబ్బును వాయిదాలుగా కోర్టులో నిలవచేయవలసినదిగా ఆర్డరుయిచ్చిరి. అప్పుడు కోర్టురిసీవరును నియమించకుండా నట్టిఆర్డరుయిచ్చుట చెల్లుతుందాయను ప్రశ్నవచ్చెను. సి. ప్రొ. కో. 40 ఆ. అ రూలుప్రకారముగాని లేక 39 ఆ రూలుప్రకారముగాని లేక 16 సెక్షనుప్రకారముగాని కోర్టుకు అట్టి యధికారములేదనియు, గనుక కోర్టుయొక్క ఆర్డరు తప్పనియు తీర్పుయివ్వబడినది. సి. యం. ఎ. 218/1931, సి. ఆర్. పి. 945/1931 లోని న్యా॥ వాలేసుగారి తీర్పుచూచేది.

2. ప్రె. ట. ఇన్‌సాల్‌వెన్సీ ఆక్టు: ఇన్‌సాల్‌వెంటుయొక్క బాకీదారులు—ఒకరు 22-10-1928 తేదీని ఇన్‌సాల్‌వెంటుగా నిర్ధారణ చేయబడి ఆతని ఆస్తియంతయు ఆఫీషియల్ ఎసైనీగారి స్వాధీనము చేయబడెను. ఆఇన్‌సాల్‌వెంటుకు కొంతమంది బాకీదారులు డబ్బు యివ్వవలసియుండిరి. ఆబాకీదారులు ఆడబ్బును యిత్తురు లక్షిచ్చివేసి పరారు చేయకుండ ఆఎసైనీవారికి నోటీసులు యిచ్చియుండెను. అందుమీద బాకీదారులు కోర్టులో సరిగా రజావు లాబడిన ఇన్‌సాల్‌వెంటుయొక్క ఋణములను దీర్చెదమని ఒప్పుకొనిరి. ఇన్‌సాల్‌వెంటువల్ల నొకనిపేర నొక ప్రామిసరీ నోటు వ్రాయబడియుండెను. ఆతడు ఆనోటును వాయిదా ఆఖరు రోజగు 22-10-1928 తేదీని ఆఎసైపీ దగ్గర దాఖలుజేసి ఆనోటు బాదరసొమ్ము పొందవలె రావలసియుండునని నిర్ధారణ చేసెను. ఆ డబ్బును యివ్వవలసియుండునా లేదా యను ప్రశ్న వచ్చెను. ఆబాకీకి లిమిటేషను దోషముపట్ట లేదనియు గనుక నాబాకీని చెల్లించవలయుననియు తీర్పు యివ్వబడినది. ఒ. యస్. అ. 37/1931 లోని న్యా॥ బీస్లి రామేశం కార్నిషుగార్ల ఫుల్ బెంచి తీర్పు చూచేది.

జిల్లా మునిసిపాలిటీ చట్టము: కంపెనీమీద వృత్తిపన్ను నోటీసు: ఒక మునిసిపాలిటీయొక్క భరిహద్దులలో నొకబ్యాంకు వ్యాపారముచేయుచుండెను. మునిసిపాలిటీవారు ఆబ్యాంకుమీద వృత్తిపన్నునోటీసు జారీచేసి, ఆబ్యాంకులోని భాగస్తులయొక్క పేరున్ను, ఏభాగస్తుని కెంతెంతకు వున్నదిన్ని మొదలుగాగల వివరములను తెలియజేయవలయునని బ్యాంకు శెక్రటరీని కోరియుండిరి. ఆబ్యాంకులోని భాగస్తులమీద వృత్తిపన్ను వేయుటకుగాను ఇట్టివివరములనుగోరుచు నోటీసు బ్యాంకుమీద నివ్వబడియెను. అప్పుడు బ్యాంకుయొక్క భాగస్తులమీద వృత్తిపన్ను వేయుటకు బ్యాంకువారిని వివరములు దప్పయిచేయుమని కోరుటకు మునిసిపాలిటీవారికి అధికారముగలదా యను ప్రశ్నవచ్చెను. జిల్లా మునిసిపాలిటీల చట్టము 97, 324, 325 సెక్షనులప్రకారము మునిసిపాలటీకి అట్టి అధికారముగలదని కూడ, కనుక బ్యాంకువారు ఆనోటీసుప్రకారము వివరములను సప్లయి చేయవలయుననియు తీర్పుయివ్వబడినది. ఎస్. ఏ. 388/1931 లోని న్యాయాధీశులగారి తీర్పుచూచేది.

(4) ఇన్‌కంటాక్సుకేసు ఇన్‌కంటాక్సు అధికారులు అపరాధము వేయవచ్చునా:—ఇన్‌కంటాక్సు అధికారులు ఒక వ్యాపారస్తునిమీద లెక్కలను చూపించవలయునని కోరుచూ నోటీసు నిచ్చిరి. ఆ వ్యాపారస్తుడు మొదట నొకతప్పుడు లెక్కలపట్టీని తయారుచేసి అధికారులకు పంపించెను, ఆలెక్కపట్టీ సరియైనది గాదనియు నందుచే మరియొకపట్టీని యివ్వవలయుననియు అధికారులు కోరగా రెండవసారి సరియగు లెక్కలపట్టీని పంపించెను. అంతట ఇన్‌కంటాక్సు అధికారులు రెండవ పట్టీనిబట్టి ఇన్‌కంటాక్సును వేయుచూ నతనిమీద మొదట తప్పుడులెక్కలు తయారుచేసి పంపినందులకు అపరాధమునుగూడా విధించిరి. అప్పుడు అట్లు అపరాధమును విధించుటకు ఇన్‌కంటాక్సు ఆఫీసరుకు అధికారము గలదాయను ప్రశ్నవచ్చెను. ఇన్‌కంటాక్సు ఆక్టు ప్రకారము అట్టి అధికారముగలదని తీర్పు యివ్వబడినది. ఒ. పి. 54/1931 లోని న్యాయమూర్తులు బీస్లి రామేశ, కార్నిషుగార్ల ఫుల్ బెంచి తీర్పుచూచేది.

(5) ఇంకంటాక్సు కేసు: 'రాయల్టీ' మీద ఇన్‌కంటాక్సు వేయవచ్చునా:—ఒకడు ఒకమందును గనిపెట్టి ఆమందును అమ్ముటకు స్వాహక్కున్ను ఒకవర్తకునికి విక్రయించివేసెను. ఆ వర్తకుడు మందు కనిపెట్టినవానికి కొంత 'రాయల్టీని' (అనగా లాభములో కొంతభాగమును) యిచ్చునట్లుగా ఒడంబడిక చేసుకొనియుండెను. ఆ ఒడంబడికప్రకారము ఒకసంవత్సరము ఆవర్తకుడు మందు కనిపెట్టినవానికి రు 13000 లను అట్టి రాయల్టీక్రింద నిచ్చియుండెను. ఇన్‌కంటాక్సు అధికారులు ఆవర్తకునిమీద ఇన్‌కంటాక్సువేయునపుడు ఆరు 13000 లమీదగూడ పన్ను విధించిరి. ఆ 13000 రూపాయిలున్ను తనకువచ్చిన లాభములోనుంచి తీసివేయవలసిన ఖర్చు అనియును, అందుచే నామొత్తముమీద తాను పన్నునివ్వవలసము లేదనియు నతడు వాదించెను. అట్లు ఆ మొత్తమును తీసివేయుటకు వీలు లేదనియును, దానిమీదగూడ ఇన్‌కంటాక్సు యివ్వవలసియుండుననియు తీర్పు యివ్వబడెను. జూ. పి. 141/31 లోని న్యా॥ బీస్లి, రామేశం, కార్నిషుగార్ల తీర్పు చూచేది.

(6) ఇన్‌కంటాక్సుకేసు: జమీందారుకు రైతులక్రింద వ్రాసియిచ్చిన ప్రామిసరీనోట్లమీద పన్ను వేయవచ్చునా:—ఒక జమీందారు తనకు రైతులవద్దనుండి రావలసినసిస్తునకుగాను వారిచేత ప్రామిసరీ నోట్లను వ్రాయించుకొనెను. ఆప్రామిసరీనోట్లమీద వచ్చేడబ్బుమీద ఇన్‌కంటాక్సు ఆఫీసర్లు ఇన్‌కంటాక్సును విధించిరి. అప్పుడు జమీందారు ఆప్రామిసరీనోట్ల బాపతు డబ్బు వ్యవసాయపు బాకీగనుక దానిమీదనుండికూడా వ్యవసాయపు బాకీయేననియు అందుచేత నావడ్డీమీద టాక్సు వేయగూడదనియు వాదించెను. జమీందారుకు రావలసినపన్నుమీద వడ్డీప్రామిసరీనోట్లు వ్రాయకుండ నున్నయెడల వ్యవసాయపురాబడిగా భావింపవచ్చునుగాని ప్రామిసరీనోట్లు వ్రాసినందువల్ల అవడ్డి వ్యవసాయపురాబడిక్రింద లెక్కగాదనియు సాధారణ యితరరాబడివలెనే దానిమీదగూడ ఇన్‌కంటాక్సు వేయవలయుననియు తీర్పు యివ్వబడినది. ఒ. పి. 112/1930 లోని న్యా॥ బీస్లి, రామేశం, కార్నిషుగార్ల తీర్పు చూచేది.

7. ఇన్‌కంటాక్సు కేసు రిటైరు అయిన గవర్నమెంటు ఉద్యోగి మీద పన్ను వేయుట:—ఒక గవర్నమెంటు ఉద్యోగి రిటైరు అయ్యేకాలము రాకముందే గవర్నమెంటుచేత బలవంతముగా రిటైరు అగునట్లు చేయబడెను. అందుకుగాను అతనికి గవర్నమెంటు కాంపెన్‌సేషన్ క్రింద 8 వేల రూపాయలకుపైగా నిచ్చియుండిరి. ఇన్‌కంటాక్సు ఆఫీసరులు ఆ మొత్తముమీద ఇన్‌కంటాక్సును విధించిరి. అట్లు ఆ మొత్తముమీద తాను ఇన్‌కంటాక్సు ఇవ్వనవసరము లేదని ఆ యుద్యోగి వాదించెను. అప్పుడు కాంపెన్‌సేషన్‌గా నివ్వబడిన ఆ మొత్తముమీద పన్ను విధింపవచ్చునా లేదా యను ప్రశ్న వచ్చెను. ఆ మొత్తము సొమ్ము ఆ యుద్యోగికి ఒకేవారిగా నిచ్చిన జీతముగా భావించబడుననియు, అందుచే దానిమీద ఇన్‌కంటాక్సు వేయవచ్చుననియు, ఇన్‌కంటాక్సు ఆక్టు 4 (3)(5)గాని లేక 4(3)(7)గాని సెక్షనుల ప్రకారము పన్ను వేయబడని మొత్తముక్రింద రాబడినదనియు తీర్పు యివ్వబడినది. ఒ. పి. 250/1930 లోని న్యాయమూర్తులు బీస్లి, రామేశం, కార్నిషుగార్ల ఫుల్ బెంచి తీర్పు చూచేది.

(8) ఇండియన్ పీనల్‌కోడ్డు: పోలీసులవల్ల అక్రమముగ సోదా:—ఒకరియింటిని పోలీసులు సోదా చేయవలయున్నయెడల క్రి. ప్రో. కోడ్డు 165 సెక్షనుప్రకారము సక్రమముగా లాప్రకారము సోదాజరుపవలయును. అట్లు లాప్రకారము సోదా జరపనియెడల పోలీసుయొక్క చర్యలకు వ్యతిరేకముగా భావించబడును. అందుచేత అట్టి అక్రమముగ సోదా చేయుసపుడు ఇంటియజమాని పోలీసులను అటకాయించి ఆటంకపరుపవచ్చును. అటు ఆటంకపరుచునపుడు పోలీసులను ఇంటియజమాని దౌర్జన్యముగా నెట్టినను అది 352 సెక్షనుక్రింద నేరముగా పరిగణింపబడదు. అందులకు యజ[illegible] వీలులేదు. అట్టి సందర్భములో నాయింటి యజమానుని తనయొ[illegible]కును గాపాడుకొనుటకున్ను సందర్శ[illegible]కొరకున్ను నడచుకొన్నట్లు భావింపబడును. 10 పాట్నా 821 లోని యిద్దరు జడ్జీలు గల తీర్పు చూచేది.

నూతన సంవత్సరపు ఆకర్షణ

రు. 2. 4-0 ఇదివరకున్న ధరకే

ఒక లీవర్ పాకెట్ వాచ్. నట్టియంత్రనిర్మాణము. అందమైన ఆకారము. కచ్చితముగా కాలము చూపును 1 5 సంవత్సరముల గ్యారంటీ గలదు. పైపై గుణమువల్లను, చౌకధరవల్లను, ఇది మిక్కిలి పలుకుబడి గలిగియున్నది. వెల ఒక్కొక్కటికి రు 2-4-0; 3 గడియారములు రు 6-4-0; 6 గడియారములకు ఒకగడియారము ఉచితము. రోల్డుగోల్డు గొలుసు ధర 8 అణాలు. పోస్టేజి ప్రత్యేకము.

Apply to:—The New Bharat Trading Company, 207/1, Harrison Road, (Sec. B.) Calcutta.

మూలవ్యాధి

రక్తము స్రవించుట, దీర్ఘవ్యాధి యైనను, నవీనమైనను, ఎట్టి స్థితిలో నున్నను లేక భగందరమైనను, ఏరకమైనను, మా ఔషధము నొక్కతూరి వాడినంతనే కుదురగలదు. శస్త్రచికిత్సతో నవసరము లేకయే, యెడతెగక రక్తము స్రవించుట, మంట, పోటు మున్నగునవి వెంటనే ఆగిపోవును. 3 రోజులలో గుణమునకు పూచీ గలదు. కుదురనియెడల సొమ్ము వాపసు చేయబడును. వెల రు. 2.

చెవుడు

